అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 27-10-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 298 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) | వెల : 8.00

ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడి

- సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యాలుగా.. వరుస దాడులతో బీభత్సం
- ఇద్దరు సైనికులు మృతి
- ఖండించిన ప్రపంచ దేశాలు

వివరాలు 13లో



పేదల్లో అతి పేదలకు
ఇందిరమ్మ ఇండ్లు
దీపావళి కానుకగా నిర్మాణాలకు శ్రీకారం



- ఉద్యోగులకు ఒక డీఏ
- వచ్చే నెల 30లోపు కులగణన

పీపీపీ విధానంలో రోడ్ల నిర్మాణం

ధాన్యం సేకరణకు ఆరు వేలకు పైగా కేంద్రాల ఏర్పాటు

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలు వివరాలు 2లో

వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

దీపావళి టపాసుల కంటే ముందే రాజకీయ బాంబులు : పొంగులేటి

ఆచితూచి అడుగులేయాలి

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత సంక్లిష్టంగా ఉన్న తరుణంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు... కిందిస్థాయిలో ఆచితూచి అడుగులేయాలనే అభిప్రాయం మంత్రివర్గ సమావేశంలో వ్యక్తమైందని సమాచారం. అలాగాకుండా 'కొత్త రోడ్లేస్తాం, కొత్త పాఠశాలలు, కళాశాలలు కట్టిస్తాం' అంటూ ఇబ్బడి ముబ్బడిగా హామీలిస్తే ఆ తర్వాత వాటిని అమలు చేయలేక ఇబ్బంది పడాల్సి వస్తుందంటూ మంత్రులు అభిప్రాయపడ్డట్టు వినికిడి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలనే అమలు చేయలేక ఇప్పటికే సతమతమవుతున్న తరుణంలో ప్రజలు, పార్టీ క్యాడర్ మెప్పు కోసం లేనిపోని వాగ్దానాలు చేస్తే ముందు వారికి సమాధానం చెప్పుకోలేని పరిస్థితి వస్తుందనే అభిప్రాయం మంత్రివర్గ సహచరుల్లో వ్యక్తమైనట్టు తెలిసింది.

స్కిల్స్ వర్సిటీకి మేఘా సంస్థ
రూ.200 కోట్ల విరాళం
సీఎస్ఆర్ కింద కేటాయింపు

వివరాలు 5లో

- భవనాల నిర్మాణాలపై ప్రభుత్వంతో ఎంవోయూ
- నవంబర్ 8 నుంచి పనులు షురూ



హెచ్‌సీయూ ఎన్నికల్లో మరోసారి వామపక్ష, సామాజిక శక్తుల కూటమి

ఘన విజయం

మతోన్మాద ఏబీవీపీని ఓడించిన విద్యార్థి లోకానికి జేజేలు : ఎస్ఎఫ్ఐ

వివరాలు 2లో

జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి

కేంద్రాన్ని కోరిన ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా



న్యూఢిల్లీ : దేశంలో జర్నలిస్టుల భద్రత, రక్షణ కోసం ఒక చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కోరింది. దేశంలో మీడియా సిబ్బంది అరెస్టులు, తప్పుడు నిర్బంధాలు, బెదిరింపులపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు గుర్బీర్‌సింగ్ రూపొందించిన నివేదికను పీసీఐ ...13లో



ప్రపంచం చూపు
ఎర్రజెండా వైపు
కమ్యూనిస్టులు లేకుండా ఈ దేశానికి భవిష్యత్ లేదు

- మతోన్మాద కుతంత్రమే బీజేపీ విధానం
- కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది
- రాబోయేది ప్రజాపోరాటాల కాలం
- మహాసభ సందర్భంగా ఎర్రజెండాను ఊరూరా తీసుకెళ్తాం.. : రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎస్.వీరయ్య
- జనవరిలో సంగారెడ్డిలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"అమెరికా డాలర్ ఆధిపత్యం కొనసాగడం.. గాజాలో నరమేధం, లెబనాన్, ఉక్రెయిన్ యుద్ధం వంటి పరిణామాలు అమెరికా కనుసైగల్లో జరుగుతుండటంతో సామ్రాజ్యవాద శక్తులకు అనుకూల, కమ్యూనిస్టులకు ప్రతికూల వాతావరణముందనే చర్చ ఉండేది. కానీ, ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తుల ఆధిపత్యం తగ్గుముఖం పడుతోంది. డాలర్ ఆధిపత్యానికి కళ్లెం వేస్తూ రష్యాలోని కజానాలో జరిగిన 'బ్రిక్స్‌ప్లస్' శిఖరాగ్ర సమావేశం పలు కీలక ప్రకటనలు చేసింది. అమెరికా ఆంక్షలకు జంకేదిలేదంటూ తేల్చి చెప్పింది. ఇప్పటి వరకు అంతర్జాతీయ కరెన్సీగా చెలామణిలో ఉన్న డాలర్‌ను ఇక నుంచి గౌరవించబోమంటూ నిర్ణయించింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో రష్యా ఒంటరి కాదంటూ బ్రిక్స్‌ప్లస్ ప్రకటించింది. మరోపక్క ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ...3లో

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ

ఆహ్వాన సంఘం ఏర్పాటు

- చైర్మెన్‌గా చుక్క రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లికార్జున్
- 95 మందితో కమిటీ ఎన్నిక

వివరాలు 3లో



అక్రమ వలసలపై వేటు
భారతీయులను వెనక్కి పంపిన అమెరికా

వాషింగ్టన్ : తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను తరలించడానికి అమెరికా ఒక చార్టర్డ్ విమానం కిరాయికి తీసుకుని వారిని భారత్‌కు పంపివేసిందని అమెరికా హోంల్యాండ్ భద్రతా విభాగం తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఇది జరిగిందని తెలిపింది. ఈనెల 22నే ఈ విమానం ఢిల్లీ చేరుకుందని వెల్లడించింది. ఎలాంటి చట్టబద్ధత లేకుండా అమెరికాలో కొనసాగే భారత జాతీయులను తక్షణమే పంపివేస్తామని హోం ల్యాండ్ భద్రతా డిప్యూటీ కార్యదర్శి (డిహెచ్ఎస్) బాధ్యతలు చూస్తున్న సీనియర్ అధికారి క్రిస్టీ కేన్‌గాలో ...13లో

వికలాంగులకు సామాజిక భద్రతేది?
చట్టాల అమల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- విద్యా ఉపాధి కోసం దేశ వ్యాప్త ఉద్యమం : ఎన్‌పీఆర్‌డీ మహాసభలో అఖిల భారత కార్యనిర్వాహక అధ్యక్షుడు నంబూరాజన్
- రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తాం: ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో వికలాంగులకు సామాజిక భద్రత లేకుండా పోయిందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) అఖిల భారత కార్యనిర్వాహక అధ్యక్షుడు నంబూరాజన్ అన్నారు. విద్యా ఉపాధి కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల్లో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రతినిధుల సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 15శాతం మంది వికలాంగులున్నారని, వీరిలో గ్రామీణ ప్రాంతంలో 69.4శాతం మంది, పట్టణ ప్రాంతాల్లో 30.6శాతం మంది నివసిస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వీరిలో 49.5శాతం మందికే అందుతున్నాయన్నారు. వికలాంగులకు సామాజిక భద్రత కల్పించటంలో పాలకులు విఫలమయ్యారని చెప్పారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం , 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి చట్టాలను అమలు చేయటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. 2018 నాటికి ప్రభుత్వ కార్యాలయాలను అవరోధ రహితంగా మారుస్తామని చెప్పిన కేంద్రం, 2024నాటికి కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేస్తూ పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో ...13లో



ఉద్యోగులకు అండగా ఉంటాం

- సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : ఉద్యోగ జేఏసీ నేతలతో ఉప ముఖ్యమంత్రి భట్టి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉద్యోగ జేఏసీ నాయకులు భట్టిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి భరోసా ఇచ్చారు. డీఏలు, ఇతర అంశాలు ఒక్కొక్కటిగా దశలవారీగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యలు వినడానికి, చర్చించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ...13లో



మా స్వేచ్ఛను హరించే జీవోను రద్దు చేయాలి
బెటాలియన్ కానిస్టేబుళ్ల నిరసన

- ఇబ్రహీంపట్నంలో కుటుంబ సభ్యులతో కలిసి రాస్తారోకో
- పోలీసులు వారిని పంపించే యత్నం చేయగా తోపులాట
- పలువురి అరెస్టు, స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయప్రతినిధి/ వరంగల్

రాష్ట్ర వ్యాప్తంగా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు ఆందోళనలు చేస్తుండగా.. శనివారం కానిస్టేబుళ్లు కూడా నిరసన ...13లో

దూది రైతు దుఃఖం
అధిక వర్షాలతో గణనీయంగా పడిపోయిన దిగుబడి

- 12 క్వింటాళ్లు రావాల్సింది మూడు, నాలుగుకే పరిమితం
- అరకొర పంట పల్లెల్లోనే విక్రయం
- సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెలవెల
- జిన్నింగ్ మిల్లుల్లో అమ్మేకొద్ది సరుకూ వ్యాపారులదే..!

నవతెలంగాణ-
ఖమ్మం, ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధులు

అధిక వర్షాలతో పత్తి దిగుబడులు గణనీయంగా పడిపోయాయి. ఎకరానికి 12 క్వింటాళ్లకు పైగా రావాల్సింది మూడు, నాలుగు క్వింటాళ్లు మాత్రమే వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 45 లక్షల ఎకరాల్లో సాగయ్యే పత్తి పంటకు ఈ ఏడాది అననుకూల పరిస్థితులే ఎదురవుతున్నాయి. 25 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 280కి పైగా భారత పత్తి సంస్థ (సీసీఐ) కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు చేసింది. ఇప్పటికే చాలా చోట్ల కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అయితే, తేమ పేరిట ప్రభుత్వరంగ సంస్థ సీసీఐ పేచీలు పెట్టడం.. 12శాతం దాటితే కొనుగోలు చేసేందుకు నిరాకరించడం.. ఇటు ప్రయివేటు వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువగా నిర్ణయించడం వంటి కారణాలతో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. పండిన కొద్ది పాటి పంటను జిన్నింగ్ మిల్లులు, సీసీఐ కేంద్రాలకు తరలించి విక్రయించే కంటే స్థానికంగా అమ్ముకుంటే రవాణా ఖర్చులైనా మిగులుతాయనే ఉద్దేశంతో రైతులు కొంత ధర తక్కువైనా లోకల్‌గానే విక్రయిస్తున్నారు. ఆధార్ నెంబరే ప్రామాణికంగా సీసీఐ కొనుగోళ్లు చేస్తుంది. కాబట్టి రైతులు బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో లింక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుకు సంబంధించిన ఐరిస్ లేదా బయోమెట్రిక్ విధానం ద్వారా సీసీఐ కొనుగోళ్లు చేస్తున్నా గతేడాది అనేక అవకతవకలు వెలుగు చూశాయి. పత్తి కొనుగోళ్లకు కొన్నిచోట్ల సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం, నెలకొల్పిన చోట రకరకాల దగా చర్యల వల్ల రైతులు, రైతుసంఘాలు ఆందోళనలు చేస్తున్నాయి.

వర్షాలతో దెబ్బతిన్న పంట..

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ ఏడాది పత్తి కొనుగోళ్లు ఇప్పటి వరకూ ఊపందుకోలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు చాలా వరకు పంట దెబ్బతింది. పత్తి తీతలకు వర్షం ప్రధాన అవరోధంగా మారింది. వర్షాలకు ముందు తీసిన పత్తిని పెట్టుబడుల నిమిత్తం రైతులు ముందుగానే ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకున్నారు. వర్షాభావం ఉన్న జిల్లాల్లో రైతులు పత్తి తీతలు ప్రారంభించారు.

ధర లేక దిగాలు..

ఓ వైపు దిగుబడులు నిరాశాజనకంగా ఉంటే.. మరోవైపు పత్తి ధర ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ పరిధిలో తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్‌తో పాటు పొరుగున మహబూబాబాద్ జిల్లా మరిపెడ, డోర్నకల్, కొరవి, సూర్యాపేట జిల్లా మోతే.. ఇటు ఖమ్మం, ఏన్కూరు, వైరా వ్యవసాయ మార్కెట్ పరిధిలోని తల్లాడ, సుజాతనగర్, జూలూరుపాడులో ప్రయివేటు వ్యాపారులు పత్తిని కొంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మార్కెట్ పరిధిలోనూ విక్రయాలు సాగుతున్నాయి. పినపాక, భద్రాచలం, కొత్తగూడెం నియోజక వర్గాల సరుకును ఇక్కడ విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ఈ ఏడాది పత్తికి కనీస మద్దతు ధర క్వింటాకు రూ.7,521 చొప్పున ప్రకటించింది. కానీ నాణ్యత లేదనే సాకుతో రైతుల వద్ద క్వింటాకు రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే ధర పెడుతున్నారు. ఇదే పత్తిని వ్యాపారులు సీసీఐ కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందుతూ లాభాలు గడిస్తున్నారు.

అధిక తేమ శాతంతో సీసీఐకి పత్తి శూన్యం

దిగుబడులు లేకపోవడం, అరకొర పంటను కూడా స్థానికంగా అమ్ముకోవడం, అన్నింటికీ మించి తేమ శాతం ఎక్కువగా ఉండటంతో సీసీఐ కేంద్రాలకు పత్తి రావడం లేదు. ఖమ్మం జిల్లాలో 9, భద్రాద్రి కొత్తగూడెంలో నాలుగు సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఖమ్మం ...13లో



పేదల్లో అతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పేదల్లో అతి పేదలకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీపావళి కానుకగా ఈ మేరకు ప్రకటించింది. అయితే పండుగ రోజు అమావాస్య కాబట్టి, ఆ తర్వాత (ఒకట్రెండు రోజులకు) వాటి నిర్మాణాలకు శ్రీకారం చుడతామని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో ఒక దాన్ని దీపావళి కానుకగా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి సుమారు ఐదు గంటలపాటు కొనసాగిన ఈ భేటీ వివరాలను బీసీ సంక్షేమం, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పొంగులేటి మీడియాకు వెల్లడించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో ఒక్కదాన్ని మాత్రమే ఇస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వారు ఈ విషయాన్ని అర్థం చేసుకుని, ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 317 జీవో, 46 జీవోలకు సంబంధించి ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం తన నివేదికను సమర్పించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో స్పౌజ్, హెల్త్, మ్యూచువల్ ప్యాటర్న్‌లలో బదిలీలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ధాన్యం సేకరణకు గాను మొత్తం ఆరువేల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రూ.20 వేల కోట్ల విలువైన ధాన్యం రైస్ మిల్లుల వద్ద ఉండిపోయిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వానికి పలు సూచనలు చేసిందని తెలిపారు. వాటి ప్రకారం ధాన్యం సేకరణ నుంచి డిఫాల్టర్లను పూర్తిగా తప్పించేందుకు మంత్రివర్గం నిర్ణయించిందని వివరించారు. ప్రముఖ నటుడు బాలకృష్ణకు చెందిన సినిమా స్టుడియోకు ప్రభుత్వం భూములు కేటాయించిందా? అని పాత్రికేయులు అడగ్గా... అలాంటిదేమీ లేదని పొంగులేటి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో రాజకీయ బాంబులు పేలతాయని మీరు తాజాగా చెప్పారు కదా? అవి ఎప్పుడు పేలబోతున్నాయి అని అడగ్గా... 'దీపావళి టపాసుల కంటే ముందే అవే పేలతాయి...' అని ఆయన జవాబిచ్చారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 17న జీవో 18ని విడుదల చేసిందని గుర్తు చేశారు. దాని ప్రకారం అసెంబ్లీలో చేసిన తీర్మానం మేరకు సామాజిక, ఆర్థిక, కుల సర్వే (గణన)కి సంబంధించిన విధి విధానాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. నవంబరు 30లోపు ఆ సర్వేను పూర్తి చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఇందుకు సంబంధించి సోమవారం జిల్లా కలెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తామనీ, మండలాధికారులకు శిక్షణా కార్యక్రమాలు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సర్వేకు సంబంధించి 150 ఇండ్లను ఒక గ్రూపుగా పరిగణిస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాల్లో అధికారులు 50 ఇండ్ల చొప్పున సర్వే నిర్వహించారని వివరించారు. తద్వారా ఒక్కో ఇంటి సర్వేకు ఎంత సమయం పడుతుందనే విషయాన్ని వారు అంచనా వేశారని తెలిపారు. ఆ ప్రకారంగా 20 రోజుల్లోపు సర్వేను పూర్తి చేయొచ్చనే నిర్ధారణకు వారు వచ్చారని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. గత బీఆర్ఎస్ సర్కారు ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వే అంటూ హడావుడి చేసినా, దాని వివరాలను మాత్రం వెల్లడించలేదని విమర్శించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో కాంగ్రెస్... కులగణనకు కట్టుబడి ముందుకెళుతోందని చెప్పారు. మన రాష్ట్రంలో చేపట్టబోయే సర్వేను పూర్తిగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రజలందరూ సరైన సమాచారాన్ని సర్వే అధికారులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చాలా కాలంగా కుల గణనకు డిమాండ్ చేస్తున్న సంఘాలు సైతం ప్రభుత్వం చేపట్టబోయే ఈ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఆర్థిక పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగులకు ఒక్క డీఏ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించిందని తెలిపారు. ఫలితంగా రాష్ట్ర ఖజానాపై ఏడాదికి రూ.3 వేల కోట్లు, నెలకు సగటున రూ.230 కోట్ల భారం పడుతుందని పొన్నం ఈ సందర్భంగా విశ్లేషించారు.

అయినా 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో ఒకదాన్ని తక్షణమే ఇచ్చేందుకు మంత్రివర్గం నిర్ణయించిందని తెలిపారు. ఈ విషయాన్ని ఉద్యోగులందరూ సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరారు. ప్రతిపక్షాలు దీనిపై రాజకీయాలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

మంత్రివర్గ నిర్ణయాలు...

- రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే గిరిజన యూనివర్సిటీ (సమ్మక్క సారలమ్మ వర్సిటీ)కి 211 ఎకరాల భూమిని అప్పగిస్తూ తీర్మానం
- హైదరాబాద్ మెట్రో రైల్ మార్గాల విస్తరణకు గ్రీన్ సిగ్నల్. నాగోల్ - ఎల్బీనగర్, ఎల్బీనగర్ - హయత్‌నగర్, ఎల్బీనగర్ - శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణ
- నవంబర్ 30లోపు కులగణన పూర్తి చేయాలి
- ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యంతో పంచాయతీరాజ్, రోడ్లు, భవనాల శాఖల పరిధిలోని రోడ్ల నిర్మాణం
- ఉస్మానియా ఆస్పత్రికి గోషామహల్‌లో స్థలం కేటాయింపు
- రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే స్పోర్ట్స్ వర్సిటీకి గచ్చిబౌలి స్టేడియాన్ని వాడేందుకు నిర్ణయం
- వివిధ జిల్లాల్లోని ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొత్త కోర్టులకు సిబ్బంది కేటాయింపు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

క్ర.సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు		
1	1) మెస్సర్స్ నాగభైరవ అండ్ అసోసియేట్స్, దాని ప్రొప్రైటర్ మురళీ కృష్ణ నాగభైరవ ప్రాతినిధ్యం వహిస్తున్నారు, డి/ఓ: ఫ్లాట్ నెం. 40, సంజన నిలయం, జి2, విట్టల్ రావ్ నగర్, మాదాపూర్, హైదరాబాద్-500081. 2) మురళీ కృష్ణ నాగభైరవ, తండ్రి: నాగభైరవ సూరి బాబు, వయస్సు 55 సంవత్సరాలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, చిరునామా 1: నివాసం: ఇం.నెం. 15-31-ఐఎఫ్ఎఫ్-ఎంఎ-61204, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్ గార్డెనియా, బాలానగర్, హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. చిరునామా 2: నివాసం: ఫ్లాట్ నెం. 202, హిమగిరి టవర్స్, ఫేజ్-03, కళ్యాణ్ నగర్, హైదరాబాద్-500018, డి/ఓ: "నాగభైరవ & అసోసియేట్స్" యొక్క యజమాని, ఫ్లాట్ నెం. 40, సంజన నిలయం, జి2, విట్టల్ రావ్ నగర్, మాదాపూర్, హైదరాబాద్. 3) ఝాన్సీ లక్ష్మి నాగభైరవ @అలియాస్ ఝాన్సీ లక్ష్మి నాగభైరవ, తండ్రి: హనుమంత రావు యల్లవర్తి, భర్త: నాగభైరవ మురళీకృష్ణ, వయస్సు 48 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, చిరునామా 1: నివాసం: ఇం.నెం. 15-31-ఐఎఫ్ఎఫ్-ఎంఎ-61204, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్ గార్డెనియా, బాలానగర్, హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. చిరునామా 2: నివాసం: ఫ్లాట్ నెం. 202, హిమగిరి టవర్స్, ఫేజ్-03, కళ్యాణ్ నగర్, హైదరాబాద్-500018, 4) శ్రీ వెంకట సుబ్రహ్మణ్యం @అలియాస్ యడ్లపల్లి శ్రీ వెంకట సుబ్రహ్మణ్యం, తండ్రి: యడ్లపల్లి వెంకటరావు @అలియాస్ యడ్లపల్లి వెంకటరావు, వయస్సు 46 సంవత్సరాలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఫ్లాట్ నెం. 97 (లేదా) 2-97, చెమ్ములూరు, వడ్డిచెరుకూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522017. డి/ఓ: "నాగభైరవ అసోసియేట్స్" యొక్క సీనియర్ కన్సల్టెంట్ పార్ట్‌నర్, ఎ ఫ్లాట్ నెం. 40, సంజన నిలయం, జి2, విట్టల్ రావ్ నగర్, మాదాపూర్, హైదరాబాద్. 5) రమణ బట్టిపాటి, తండ్రి: బి గౌరవయ్య @అలియాస్ గురవయ్య బట్టిపాటి, వయస్సు 58 సంవత్సరాలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఫ్లాట్ నెం. 105, ఎఫ్73, ఇఎస్ అపార్ట్‌మెంట్, పోరా టవర్స్ రోడ్, కెకె టవర్స్ ఎదుటి సందు, మధురా నగర్, సంజీవ రెడ్డి నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038. డి/ఓ: "హరి భక్తి & కంపెనీ లిమిటెడ్ యొక్క యజమాని, ఫ్లాట్ నం. 37, 1వ అంతస్తు, ఇండియన్ బ్యాంక్ పైన, 1వ అంతస్తు, ఇమేజ్ హాస్పిటల్, మాదాపూర్, హైదరాబాద్. (రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసులు)	ఎన్‌పిఎ తేది 08.06.2021; రుణము మొత్తం రూ. 20,00,000/-	డిమాండ్ నోటీసు తేది 20.09.2024; రావలసిన బకాయి మొత్తం రూ. 31,10,844/-
	స్థిరాస్తి షెడ్యూల్: HMYTNTF2001240001 - స్థిరాస్తి వివరణ: షెడ్యూల్-ఎ: కళ్యాణ్‌నగర్, ఫేజ్-3, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలోని 800 చ॥గ॥లు లేదా 668.8 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగి 128/ విస్తీర్ణము సర్వే నెం. 128/1లోని ప్లాట్ నెంబ. 114 & 115 ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు వైపు: 100 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం వైపు: ప్లాట్ నెం. 113, ఉత్తరం వైపు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం వైపు: ప్లాట్ నెంబ. 116 & 117. HMYTNTF2001240001 - స్థిరాస్తి వివరణ: షెడ్యూల్-బి: కళ్యాణ్‌నగర్, ఫేజ్-3, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో గల సర్వే నెం. 128/1లోని ప్లాట్ నెంబ. 114 & 115లో 28 చ॥గ॥లు లేదా 23.40 చ॥మీ॥ల విస్తీర్ణము గల అవిభాజ్యవాటా భూమితో కలిపి స్టిల్ట్ ఫ్లోర్‌లో కామన్ ఏరియా, పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో సహా 1098 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన "హిమగిరి టవర్స్", 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. 202 యావత్తు. సరిహద్దులు: తూర్పు వైపు: ఫ్లాట్ నెం. 201, పశ్చిమం వైపు: ఖాళీ, ఉత్తరం వైపు: కారిడార్ మరియు మెట్లు, దక్షిణం వైపు: ఖాళీ.		

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద మరియు దాని క్రింద వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 26.10.2024, ప్రదేశం: హైదరాబాద్ మరియు ఎపి. సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెచ్‌సీయూ ఎన్నికల్లో

మరోసారి వామపక్ష, సామాజిక శక్తుల కూటమి ఘన విజయం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థి సంఘం ఎన్నికల్లో భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలోని వామపక్ష, సామాజిక శక్తుల కూటమి మరోసారి ఘన విజయం సాధించింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థులు కీలక పోస్టులను కైవసం చేసుకున్నారు. అధ్యక్షుడిగా ఉమేష్ అంబేద్కర్, తన పత్యర్థి ఆకాశ్ బాటిపై 26 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి పోస్టుకు పోటీచేసిన నిహాద్ సులేమని తన పత్యర్థి యశస్విపై 207 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్ష పోస్టుకు పోటీచేసిన ఆకాశ్ కుమార్ తన ప్రత్యర్థి పవనపై 213 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. సహాయ కార్యదర్శి పోస్టుకు పోటీ చేసిన త్రివేణి తన పత్యర్థి ముషాద్ అహ్మద్‌పై 451 ఓట్ల మెజారిటీతో గెలిపొందారు. సాంస్కృతిక కార్యదర్శిగా పోటీ చేసిన కెవి కృష్ణమూర్తి తన ప్రత్యర్థి సోనియా దాస్‌పై 179 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. జీఎస్ క్యాస్ (ఇంటిగ్రేటెడ్) కృషి ప్రేరణ, తన ప్రత్యర్థి బొడా అనుప్రియపై 97 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జీఎస్ క్యాస్ (పి.జి.)లో పోటీచేసిన శృతికీర్తి తన ప్రత్యర్థి సుధా గాతనిపై 168ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జీఎస్ క్యాష్ (పరిశోధన)కు పోటీచేసిన భవిత శ్రీ తన ప్రత్యర్థి అశ్వతిపై 199 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో కూడా మతోన్మాద ఏబీవీపీని ఓడించి, మరోసారి వామపక్ష, సామాజిక శక్తులను గెలిపించిన హెచ్‌సీయూ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విప్లవ జేజేలు పలికింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చేందుకు, ఫెలోషిప్స్‌ను తగ్గించేందుకు, ఉన్నత విద్యా సంస్థల్లో దాడులు చేయించటం, నిధులు తగ్గించటం తదితర చర్యలకు కేంద్రంలోని బీజేపీ పూనుకుంటోందని వారు ఈ సందర్భంగా విమర్శించారు. వీటిని నిరసిస్తూ విద్యార్థులు ఏబీవీపీని ఓడించారని వారు తెలిపారు. తద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించిన విద్యార్థుల పోరాటం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన, అందించిన యూనివర్శిటీ విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు.

GHMC తెలంగాణ ప్రభుత్వం

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం, సర్కిల్ నెం.17, కె.జెడ్, జిహెచ్ఎంసి, ఖైరతాబాద్, హైదరాబాద్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నిట్ నెం.18/ఇఇ/ సర్కిల్ నెం.17/కెజెడ్/ జిహెచ్ఎంసి/2024-25 తేది: 26.10.2024

పనుల పేరు: సివిల్ పనులు (04 నెం.లు), అంచనా మొత్తం/ ఈఎవి: రూ.52.80 లక్షలు, డౌన్‌లోడ్ ప్రారంభ తేది & ముగింపు తేది & సమయం: క్ర.సం.01 నుండి 4 పనులకు 27.10.24 మ.2.00గం.ల నుండి 30.10.24 మ.12.00 గం.ల వరకు. అధికారి పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-17, జిహెచ్ఎంసి. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https//www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును, ఇమెయిల్ అడ్రస్: eec17.ghmc@gmail.com , మొబైల్ నెం.7337557246.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-17, కె.జెడ్, జిహెచ్ఎంసి

DIPR R.O.No.5924-PP/CL/ADVT/1/2024-25, Dt:26.10.2024

---

hmda Growing Global

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం, డివిజన్-3, బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు బిల్డింగ్, 6-1-2/1, ట్యాంక్‌బండ్ రోడ్, హైదరాబాద్-500063

టెండరు ప్రకటన

నిట్ నెం: 11-12/హెచ్ఎండిఏ/డివిజన్/ఇఇ/డివిజన్-3/2024-25 తేది: 23.10.2024

డివిజన్ నెం.3, హెచ్ఎండిఏలో దిగువ పనుల కొరకు టెండర్లు ఆహ్వానించబడ్డాయి

పని వివరణ: 1) 2 సంవత్సరాల వారెంటీ మరియు 2 సంవత్సరాల అదనపు ఏఎంసితో బిపిపి ఆఫీస్ బిల్డింగ్‌లో న్యూ హైడ్రాలిక్ టైప్ ఎలివేటర్ (జి+3 అంతస్తుల) యొక్క సప్లయ్, ఇన్‌స్టాలేషన్ మరియు కమీషనింగ్. 2) యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, సంజీవయ్య పార్క్ ఆవరణలో కనీస మౌలిక వసతులను కల్పించుట (బోర్‌వెల్, సంప్, సెప్టిక్ ట్యాంక్, ప్రస్తుతమున్న టాయిలెట్లకు మరమ్మత్తులు మరియు ఇతర మైనర్ పనులు). బిడ్లను సమర్పించుటకు చివరి తేది: 11.11.2024న మ.2.00 గం.ల వరకు. తదుపరి వివరాలను www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-3, హెచ్ఎండిఏ

DIPR R.O.No.5920-PP/CL/ADVT/1/2024-25, Dt: 26-10-2024

IFFCO NANO VENTIONS

ఇఫ్కో నానో వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్

కోయంబత్తూర్, తమిళనాడు

నోటీసు

ప్రత్యేక ద్రవ ఎరువులు (Liquid Fertilizers) మరియు బయోస్టిమ్యులెంట్ల (Biostimulants) యొక్క ప్రముఖ తయారీదారు మరియు విక్రయదారు అయిన మేము, ఇఫ్కో నానోవెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్., (IFFCO Nanoventions Private Limited) ఒక ముఖ్యమైన నవీకరణ సమాచారాన్ని భారత రైతంగానికి తెలియజేయాలని అనుకుంటున్నాము. మా ప్రస్తుత ఉత్పత్తి శ్రేణి అయిన న్యూట్రాక్స్ (సూక్ష్మ పోషక మిశ్రమం), మిరాక్ మరియు సర్వాఫోర్ (బయోస్టిమ్యులెంట్స్) లకు అదనంగా, మేము క్రింద తెలుపబడిన 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులను (100% water soluble fertilizers), వ్యవసాయ మంత్రిత్వశాఖ (Ministry of Agriculture), తేదీ 24.10.2015, ఆర్డరు ప్రకారము అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేసి అందచేస్తున్నామని ప్రకటించడానికి గర్విస్తున్నాము.

వ.నెం	ఎరువు పేరు	ఎరువుల రకం
1	NPK 19.19.19	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువు
2	NPK 20.20.20	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువు
3	NPK 20.10.10	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువు
4	NPK 15.15.30	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువు
5	NPK 13.40.13	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువు

విశిష్ట లక్షణాలు: 1) 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులు 2) పంట నాణ్యత మరియు దిగుబడిని పెంపొందించును. 3) ఈ ఎరువులు డ్రిప్ ద్వారా మరియు పిచికారి ఎరువుగాను వాడవచ్చును. ప్యాకింగులు : 1Kg, 2Kg, 5Kg, 10Kg, 25Kgs లు

ఇఫ్కో నానో వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డోర్ నెం:48-19-5/1, 1st ఫ్లోర్, కెనరా బ్యాంకు ఎదురుగా, శ్రీరామ చంద్రానగర్, విజయవాడ-520008 ఆ.ప్ర., ఇండియా.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది, తర్వాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మా నుండి వారు ఆర్థిక సహాయం పొందారని మేము ప్రకటిస్తున్నాం, రుణగ్రహీతలు/హామీదారులు సదరు వాయిదా తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో పలుమార్లు డిఫాల్ట్ గావింపబడినారు. అందుకుగాను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి కోరికపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన మార్గదర్శకాలు/ఆదేశాలను అనుసరించి సదరు ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసులు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా చెల్లింపు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులను కోరబడినది. వారు గతంలో తెలిసిన చిరునామాలపై నోటీసులు జారీచేయబడినవి. కానీ, అవి వారికి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి మరియు దానికి సంబంధించి బహిరంగ ప్రకటన రూపంలో ఇందు మూలంగా తెలియజేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధ వహించాలని ఆహ్వానిస్తున్నాం.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు		
1	1) ధర్మారెడ్డి చందుపట్ల అలియాస్ చెందుపట్ల ధర్మారెడ్డి, తండ్రి: చందుపట్ల జనార్దన్‌రెడ్డి అలియాస్ చెందుపట్ల జనార్దన్‌రెడ్డి వయసు : 48 ఏళ్లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం : ఇ. నెం. 4-42, దర్గా సమీపంలో, ఏదులాబాద్ గ్రామం, ఘట్‌కేసర్, రంగారెడ్డి-501301, డి/ఓ: "ధర్మారెడ్డి ట్రేడర్స్" యొక్క ప్రొప్రైటర్ మరియు "ఆర్కిడ్ ఇన్‌ఫ్రా టెక్" సివిల్ కాంట్రాక్టర్ మరియు సరఫరాదారు, నివాస చిరునామా వద్దనే., 2) చందుపట్ల జయలక్ష్మి, భర్త : చందుపట్ల ధర్మారెడ్డి, వయసు : 38 ఏళ్లు, వృత్తి: గృహిణి, నివాసం : ఇ. నెం. 4-42, దర్గా సమీపంలో, ఏదులాబాద్ గ్రామం, ఘట్‌కేసర్, రంగారెడ్డి-501301., 3)సుధాకర్ రెడ్డి ఎంపాల, తండ్రి : ప్రతాప్ రెడ్డి ఎంపాల, వయసు : 42 ఏళ్లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం : ఇ. నెం. 11-216/3, బొక్కోనిగూడ (గ్రా.),ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి-501301, డి/ఓ: "ఇఎస్ఆర్ ఎంటర్‌ప్రైజెస్" యొక్క ప్రొప్రైటర్, నివాస చిరునామా వద్దే. (రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధ వారసులు)	ఎన్‌పిఎ తేది 02.05.2024; రుణం మొత్తం Rs. 25,00,000/-	డిమాండ్ నోటీస్ తేది 24.09.2024; బకాయిపడ్డ మొత్తం Rs.29,50,750/-
	స్థిరాస్తి యొక్క షెడ్యూల్- CHKDPTF2107270002- స్థిరాస్తి యొక్క వివరణ:- షెడ్యూల్ "ఎ" : ప్లాట్ నెం. 136/1 మొత్తం, విస్తీర్ణం : 716 చదరపు గజాలు లేదా 598.57 చదరపు మీటర్లు, సర్వే నెం. 221లో, చందుపట్లగూడ గ్రామం వద్ద ఉన్నది, ఎస్ఎఫ్‌సి నగర్ గ్రామపంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మరియు సరిహద్దులు ఈ విధంగా :- తూర్పు వైపు: పొరుగువారి ప్లాట్, పడమర వైపు: 30' అడుగుల రోడ్, ఉత్తరం వైపు: 30' అడుగుల రోడ్, దక్షిణం వైపు: పొరుగువారి ప్లాట్.		

పైన చెప్పిన ఇట్టి పరిస్థితుల్లో, ఇందుమూలంగా పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైతే వర్తించునో)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ& వర్తించబడు చార్జీలతోపాటు పైన పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. విఫలం చెందినచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు దాని క్రింద వర్తించబడు రూల్స్ క్రింద రుణగ్రహీతలు మరియు తాకట్టుదారుల యొక్క సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనం చేసుకొనుటతోపాటు సెక్యూర్డ్ అసెట్స్‌పై ఈ ప్రకటన తేది నుండి 60 రోజులు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

చెప్పబడిన చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసు పై పేర్కొన్న అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల్లో రుణగ్రహీత బదిలీ చేయలేరని దయచేసి గుర్తించగలరు.

తేది: 25.10.2024, ప్రదేశం: ఘట్‌కేసర్. సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

IN THE HON'BLE COURT OF XVIII ADDL. CITY CIVIL & SESSIONS AT BENGALURU

OS No. 1708/2024

CCH: 10 HG: 11.11.2024

BETWEEN:

ALTRAN VENTURES PRIVATE LIMITED ...PLAINTIFF

A company incorporated under the provisions of the Companies Act, 2013 Having its registered office at: No. 119, 3rd Floor, 12th B Cross, 19th Main 2nd Phase, J P Nagar Bengaluru – 560 078, Karnataka Represented herein by its Managing Director **Ms. Divya Sridhar**

AND

1.RAMESHWARAM KITCHENS ...DEFENDANT No. 1

Narsingi – Puppalaguda Main Road Anupama Homes, Manikonda Jagir Hyderabad – 560 089, Telangana

2. MR. SARAT CHANDRA ...DEFENDANT No. 2

Narsingi – Puppalaguda Main Road Anupama Homes, Manikonda Jagir Hyderabad – 560 089, Telangana

3. MR. RAVANAMMA CHAVAN ...DEFENDANT No. 3

Narsingi – Puppalaguda Main Road Anupama Homes, Manikonda Jagir Hyderabad – 560 089, Telangana

PUBLIC NOTICE

Whereas the above named Plaintiff has filed the instant suit seeking for injunctive and other reliefs restraining the Defendants from infringing/passing off the registered trademarks of the Plaintiff including "THE RAMESHWARAM CAFE" before the XVIII Additional City Civil and Sessions Judge, Bengaluru (CH-10) on 05.03.2024. The Hon'ble Court *vide* Order dated 07.03.2024 granted an order of temporary injunction restraining the Defendants, agents or anyone claiming on their behalf from infringing, adopting, passing off the registered trademarks of the Plaintiff, including on social media platforms including Facebook, Twitter, Instagram etc.

Interested parties are hereby called upon to appear before this court in person or by pleader duly instructed on 11.11.2024 at 11 a.m. informed to show case against the plaintiff, failing wherein the appearance will be heard and declared as Ex-parte.

Given under my hand and the seal of the Court, this 25th day of October 2024.

By Order of the Court

Senior Sheristedar
City Civil Court
Bengaluru

Advocate for Plaintiff
Arjun K. Perikal
Shardul Amarchand Mangaldas & Co.
Prestige Sterling Square
Madras Bank Road
Off Lavelle Road
Bengaluru – 560 001
Mobile : +91-93412 10037
Email: arjun.perikal@amsshardul.com

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళాక్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరువిక ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు, ఇండియా. బ్రాంచ్ చిరునామా: నెం.3-8-418/1, 2వ అంతస్తు, ప్లాట్ నెం.59, 60, 61 &62, మన్సూరాబాద్, ఎల్‌బి నగర్, హైదరాబాద్ - 500068

బ్రాంచ్ చిరునామా: 1వ అంతస్తు, డి.నెం.9-58, ప్లాట్ నెం.4, నాగారం కీసర, హైదరాబాద్, తెలంగాణ-501301.

బ్రాంచ్ చిరునామా: సర్వే నెం.2, ప్లాట్ నెం.5, శ్రీ రాజరాజేశ్వరి క్యాసిల్, తిరుమల ఎన్‌క్లేవ్, పోతిరెడ్డిపల్లి, సంగారెడ్డి- 502285.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తాకట్టుదారులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్ ద్వారా చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద దీనిహక్కును వినియోగించుట ద్వారా మీ పైన కంపెనీ చర్యలను ప్రారంభించును. కంపెనీకి అందుబాటులో ఉన్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం.

క్ర సం.	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తాలు	బాకీపడిన మొత్తాలు
1	రుణ ఖాతా నెం.లు .HE01AUT00000027987 డిమాండ్ నోటీసు తేది. 17.10.2024 1) సాయికుమార్ గుజవెల్లి అంజయ్య గుజవెల్లి (దరఖాస్తుదారు). 2) శ్రావణి గుజవెల్లి (సహ-దరఖాస్తుదారు) 3) ఎవర్ యంగ్ మెన్స్ బ్యూటీ సెలూన్ (సహ-దరఖాస్తుదారు): అందరు కూడా: ప్లాట్ నెం.148, సర్వే నెం.848 నుండి 851, వెంకట సాయినగర్, కొర్రెముల చౌదరిగూడ, ఘట్‌కేసర్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-500088	Rs. 40,00,000/-	17.10.2024 నాటికి రూ. 42,63,880/- దానిపై తదుపరి వడ్డీతోసహా
	ఆస్తి షెడ్యూల్: వెంకట సాయినగర్, కొర్రెముల రెవెన్యూ గ్రామం, చౌదరిగూడ మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ, నారపల్లి పరిధిలోని 882 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న మరియు 150చ.గ.లు లేదా 125.4చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నెం.ల 848/A, 849/Aa, 849/E, 849/Ee, 851, 851/A, 851/E, 851/Ee, 851/U, 851/Uu, 851/I మరియు 851/Ruలోని ప్లాట్ నెం.148లో అసంపూర్తి ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.149, దక్షిణం: ప్లాట్ నెం.147, తూర్పు: 25 వైడ్ రోడ్, పడమర: ప్లాట్ నెం.165.		
2	రుణ ఖాతా నెం.లు.HE01HYR0000034204 & HE01ILE00000072162 డిమాండ్ నోటీసు తేది. 07.10.2024 1) నందికంటి గణేష్ (దరఖాస్తుదారు) 2) గౌలికర్ శీతల్ (సహ-దరఖాస్తుదారు): ఇరువురి నివాసం: ఇ.నెం.19-1-12, టీచర్స్ కాలనీ, బడంగ్‌పేట్, తిరుమల గార్డెన్ దగ్గర, బడంగ్‌పేట్ హైదరాబాద్, తెలంగాణ-500058. 3) గణేష్ వైర్స్ (సహ-దరఖాస్తుదారు), షాప్ నెం.15-5-500, అశోక్ బజార్, అఫ్జల్‌గంజ్, హైదరాబాద్, తెలంగాణ-500012	Rs. 48,00,000/- 13,00,000/-	07.10.2024 నాటికి రూ. 62,63,183/- దానిపై తదుపరి వడ్డీతోసహా
	ఆస్తి షెడ్యూల్: బడంగ్‌పేట్ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, రిజిస్ట్రేషన్ పరిధి, సబ్-రిజిస్ట్రార్ ఎల్‌బి నగర్ పరిధిలోని సర్వే నెం.లు 165& 166 లోని ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 1176చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న138 చ.గ.లు లేదా 115.38 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో ప్లాట్ నెం.12పై మున్సిపల్ నెం.19-1-12/1 (పిటిఐఎన్ నెం.1177032422) కలిగిన ఇంటి ఆవరణ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.13, దక్షిణం: ప్లాట్ నెం.11, తూర్పు: ప్లాట్ నెం.1 & 2, పడమర: 25 వెడల్పు రోడ్డు		
3	రుణ ఖాతా నెం.లు .HE01MYA00000020146 & HE01MYA00000038618 డిమాండ్ నోటీసు తేది.07.10.2024 1) శ్రీనాథ్ భువనగిరి (దరఖాస్తుదారుడు) 2) భువనగిరి భారతి (సహ-దరఖాస్తుదారుడు), 3) సత్యనారాయణ భువనగిరి (సహ-దరఖాస్తుదారు): అందరి నివాసం: ఇ.నెం. 18-495, శేఖర్ కిరాణం దగ్గర, శాంతినగర్, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ-508207. 4) రుద్ర ఫుడ్ ప్రొడక్ట్స్ (సహ-దరఖాస్తుదారు) ఇ.నెం.14-12, షెడ్ నెం.2బి/16, 1 ఫ్లోర్, శ్రీరామ్ ఇండస్ట్రియల్ ఏరియా, పటాన్‌చెరు, సంగారెడ్డి మెదక్, తెలంగాణ 502319	Rs. 50,00,000/- 36,50,000/-	07.10.2024 నాటికి రూ. 87,06,/- దానిపై తదుపరి వడ్డీతోసహా
	ఆస్తి షెడ్యూల్: శాంతినగర్ నివాస ప్రాంతం, మిర్యాలగూడ పట్టణం, మున్సిపాలిటీ మరియు నల్గొండ జిల్లా పరిధిలోని సర్వే నెం.874లోని బ్లాక్ నెం.18 లోగల 215.69 చ.మీ.లకు సమానమైన 258 చ.గ.ల విస్తీర్ణపు ఇంటి నెం.18-495 కలిగిన స్థలం మరియు బిల్డింగ్ మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: సీతారామరావు ఇల్లు, దక్షిణం: గుండా సోమనర్సయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: రామలింగరాజు ఇల్లు		
4	రుణ ఖాతా నెం.లు .HE02SRE00000002915 & X0HESRE00003217020 డిమాండ్ నోటీసు తేది.07.10.2024 1) రమణయ్య కొమ్మి (దరఖాస్తుదారుడు) 2) కొమ్మి జయమ్మ (సహ-దరఖాస్తుదారు) 3) కృష్ణారావు కొమ్మి (సహ-దరఖాస్తుదారు): అందరి నివాసం: ఇ.నెం. 15-12/27, సాయి నగర్ కాలనీ, సాయిబాబా ఆలయం దగ్గర, పోతిరెడ్డిపల్లె, మెదక్, సంగారెడ్డి, తెలంగాణ 502285. 3) కెవిఎస్ఆర్ బ్రిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ (సహ-దరఖాస్తుదారు), సర్వే నెం.541/బి, తునికిల తండా మామిడిపల్లి, తెలంగాణ-502285	Rs. 8,40,000/- 43,00,000/-	07.10.2024 నాటికి రూ. 40,68,989,/- దానిపై తదుపరి వడ్డీతోసహా
	ఆస్తి షెడ్యూల్: పోతిరెడ్డిపల్లి గ్రామం, సంగారెడ్డి మునిసిపాలిటీ, మండలం మరియు మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం లోని 139.34 చ.మీ.లకు సమానమైన 166.66 చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.13/Aa, లోని ప్లాట్ నెం.10 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 30 వైడ్ రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.9, తూర్పు: 30 వైడ్ రోడ్, పడమర: ప్లాట్ నెం.11.		

తేది: 27-10-2024, ప్రదేశం: హైదరాబాద్/ సంగారెడ్డి సం/- అధీకృత అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థాణే- బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నేవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండు నోటీసు

ఏదైతే, ఇక్కడ దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో అమాల్గమేషన్‌చేసి మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ అనునది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్)గా మార్పుచెందినది నుండి ఇందు దిగువ పేర్కొన్న ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము చెప్పేది ఏమనగా, పొందిన ఆర్థిక సహాయం డిస్బర్స్ అయినది, రుణగ్రహీతలు/హామీదారులు చెల్లించు వాయిదా తేదీల ప్రకారం అసలు మొత్తాలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో వివిధ విధాలుగా డిఫాల్టయ్యారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తోచదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసినప్పటికీ వారు చెల్లించనందున శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అభిప్రాయం మేరకు, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన ఆదేశాలు/ మార్గదర్శకాలతో అనుసరించి సదరు ఖాతా నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది, సార్ఫాసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసులు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకుగల ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాల పై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులను కోరబడుచున్నది. వారు గతంలో తెలిసిన చిరునామాల పై వారికి జారీచేయబడిన నోటీసులు బట్వాడా కాకుండానే తిరిగి వాపసు పంపబడినవి మరియు ఇట్టి పరిస్థితుల్లో దానికి సంబంధించి బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు		
1	1. పుట్ట రాధాకృష్ణ శ్రీనివాస్ అలియాస్, శ్రీనివాస్ రాధాకృష్ణ పుట్ట, తండ్రి పుట్ట రాధాకృష్ణ, వయసు: 49 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయీ, చిరునామా-1: నివాసం: ఇ.నం.16-1-7, 7/1, 7/2, ఫ్లాట్ నం.107, 1వ అంతస్తు, క్వాలిటీ లైఫ్ స్టైల్ అపార్ట్‌మెంట్, సంతోష్ నగర్ మెయిన్ రోడ్, పాత పల్లవి థియేటర్ ఆవరణలు, సైదాబాద్, హైదరాబాద్-500059, బ్రాంచి ఆఫీసు: "మెసర్స్ శ్రీ నాగార్జున గూడ్స్& క్యారియర్స్" యొక్క యజమాని, 5-2-200/ఎ/112 & 113, యూనిట్ నం.34, న్యూ ఉస్మాన్‌గంజ్, నాంపల్లి, హైదరాబాద్-500012. 2) పుట్ట శ్రీనివాస్ శాంతి అలియాస్, పుట్ట శ్రీనివాస్ శాంతి, భర్త పుట్ట రాధాకృష్ణ శ్రీనివాస్, వయసు: 48 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నం.16-1-7, 7/1, 7/2, ఫ్లాట్ నం.107, 1వ అంతస్తు, క్వాలిటీ లైఫ్ స్టైల్ అపార్ట్‌మెంట్, సంతోష్ నగర్ మెయిన్ రోడ్, పాత పల్లవి థియేటర్ ఆవరణలు, సైదాబాద్, హైదరాబాద్-500059. 3) శ్రీ దేవి పెట్లుగాని, భర్త పెట్లుగాని మురలీ కృష్ణ, వయసు: 57 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయీ, నివాసం: ఇ.నం.16-11-740/1/1/ఎఫ్, గడ్డిఅన్నారం, సిగ్మా హాస్పిటల్ దగ్గర, హైదరాబాద్, రంగారెడ్డి-500060. (రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధ వారసులు).	ఎన్‌పిఎ తేది 09.05.2024; రుణ మొత్తాలు Rs. 20,00,000/-	డిమాండ్ నోటీసు తేది 28.09.2024; బకాయి మొత్తాలు రూ.లలో Rs.28,52,308/-
	స్థిరాస్తి యొక్క షెడ్యూలు- హెచ్ఎంవైటిహెచ్‌టిఎఫ్2301300001- స్థిరాస్తి వివరణ-షెడ్యూలు-ఎ: సైదాబాద్, హైదరాబాద్ వద్దగల "జగత్ టాకీస్"గా గతంలో పేరుగల "పల్లవి టాకీస్"గా పేరుగల, ఆస్తి నం.16-1-7, 16-1-7/1, 16-1-7/2 లో మొత్తం 5,575చ.గ.లకుగాను 58చ.గ.లు లేదా 48.49చ.మీ.లు, విస్తీర్ణపు సరాసరి విడదీయలేని భాగంతోపాటు 2 కార్ పార్కింగ్ స్పేసెస్‌తోపాటు ఉమ్మడి ఏరియాతో కలిపి 1395చ.అ.ల విస్తీర్ణపు నిర్మాణ ఏరియాతో "క్వాలిటీ లైఫ్ స్టైల్"గా పేరుగల నివాస సముదాయం యొక్క మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.107 మొత్తం భాగం మరియు సరిహద్దులు: (పిటిఐ సం. 1041644133). 1395చ.అ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నం.107 కొరకు సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై. 5,575చ.గ.ల విస్తీర్ణపు పూర్తి ల్యాండ్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖుర్షీద్ బేగం థియేటర్ ఇల్లు మరియు సత్తెమ్మ ఇంటికి ప్రవేశ రోడ్డు, దక్షిణం: శంకరయ్య ఒపెన్ ల్యాండ్ & సత్యనారాయణ రెడ్డి ఇల్లు., తూర్పు: లేన్, ఇబ్రహీం& ఇతరుల ఇల్లు, పడమర: థియేటర్‌కు ప్రవేశ రోడ్డు, తిరుపతి రెడ్డి, సుబ్బమ్మ & పెంటయ్య ల్యాండ్.		

పై చెప్పిన ఇట్టి పరిస్థితుల్లో, పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు(వర్తించునట్లుగా) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ మరియు వర్తించు చార్జీలతోసహా పై పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు దాని క్రింది వర్తించబడు రూల్స్‌తో రుణగ్రహీతలు మరియు తాకట్టుదారుల యొక్క సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకొనుటతో సహా సెక్యూర్డ్ అసెట్స్‌పై చర్యలు తీసుకోబడుతాయి.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద దయచేసి గమనించండి: సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా, ఈ నోటీసులో పేర్కొనబడిన ఇతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా బదిలీచేయలేరు.

తేది: 25.10.2024, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పత్తాలేని 'రోడ్‌మ్యాప్'

విజన్‌లేని వికసిత్ భారత్-2047

లక్షలాది మంది ప్రజలు, పలు యూనివర్సిటీలు, ఎన్జీవోలతో సంప్రదింపులు జరిపినట్టు చెప్పిన మోడీ

విజన్ డాక్యుమెంట్ కోసం అధికారులకు పని కేటాయించినట్టూ తెలిపిన ప్రధాని

పలు సందర్భాల్లో పరస్పర విరుద్ధ ప్రకటనలు

వాటికి సంబంధించి సింగిల్ కాపీ లేదంటున్న పీఎంఓ

సమాచార హక్కు చట్టం కింద వెల్లడి

"నేను ఒక రోడ్‌మ్యాప్‌పై పని చేస్తున్నాను. పలు మార్గాల ద్వారా 15 లక్షల కంటే ఎక్కువ మంది ప్రజల నుంచి సలహా తీసుకున్నాను. దీనిపై నేనెప్పుడూ ఒక ప్రెస్ నోట్‌నూ విడుదల చేయలేదు. ఇప్పుడు తొలిసారిగా ఆ విషయాన్ని వెల్లడిస్తున్నాను"

- ఫిబ్రవరి 9

"నేను 2024(లోక్‌సభ ఎన్నికల ముందు) "గత రెండేండ్లుగా నేను 2047ను దృష్టిలో పెట్టుకొని పని చేస్తున్నాను. ఇందుకోసం, దేశవ్యాప్తంగా ప్రజల అభిప్రాయాలు, సలహాలు కోరాను. రాబోయే 25 ఏండ్లలో భారత్‌ను ఎలా చూడాలనుకుంటున్నారన్న దానిపై 15 లక్షల మంది కంటే ఎక్కువ మంది నుంచి సూచనలు తీసుకున్నాను" అంటూ ఏప్రిల్‌లో మోడీ తెలిపారు.

- ఏప్రిల్ 15, 2024



"2047పై గత ఐదేండ్లుగా నేను పని చేస్తున్నాను. 20 లక్షల కంటే ఎక్కువ మంది నుంచి నేను ఇన్‌పుట్స్ తీసుకున్నాను. దీని ఆధారంగా, నేను 2047 విజన్ కోసం పని చేస్తున్నాను"

- 16 మే, 2024

"కోట్లాది మందిని సంప్రదించి వారి సలహాలు తీసుకున్నాను. మేము ప్రజల సూచనలను ఆహ్వానించాం. వికసిత్ భారత్, 2047 కోసం కోట్లాది మంది ప్రజలు అనేక సంఖ్యలో సూచనలను పంపినందుకు మేం సంతోషిస్తున్నాం"

- ఆగస్టు 15, 2024

న్యూఢిల్లీ : 2047 నాటికి భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించి వందేండ్లు గడుస్తుంది. అయితే, అప్పటి వరకు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేస్తామని 'వికసిత్ భారత్'పై మోడీ సర్కారు పలు సందర్భాల్లో చెప్తూ వస్తున్నది. 2047 రోడ్ మ్యాప్‌పై పని చేస్తున్నట్టు కూడా చెప్పింది. దీనిపై లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో, పలు ప్రభుత్వ కార్యాక్రమాల్లో ప్రచారం చేసుకుంటూ వస్తున్నది. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో, ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రధాని మోడీ తన మూడో టర్మ్ పాలనలో 'పెద్ద' నిర్ణయాలుంటాయని వెల్లడించాడు కూడా. అయితే, వికసిత్ భారత్ విషయంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలతో చర్చించామని మోడీ పలు సందర్భాల్లో అన్నారు. ఇందులో పలు ఎన్జీవోలు, యూనివర్సిటీలనూ సంప్రదించామనీ, కృత్రిమ మేథ (ఏఐ)ను కూడా వినియోగించినట్టు తెలిపారు. 2047 టార్గెట్ కోసం అధికారులకు పనులనూ కేటాయించినట్టు వివరించారు.

అయితే, ప్రధాని సంప్రదింపులు, సమావేశాల గురించి ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ)ను సమాచార హక్కు చట్టం కింద సంప్రదించగా.. తమ వద్ద అలాంటి రికార్డులేవీ లేవని పరోక్షంగా వెల్లడించటం గమనార్హం. 'వికసిత్ భారత్, 2047' విషయంలో ప్రధాని మోడీ పలు సందర్భాల్లో చేసిన విరుద్ధ ప్రకటనలు ఈ కింది విధంగా ఉన్నాయి.

మోడీ చెప్పిన సంప్రదింపుల విషయంపై స్పష్టత కోసం ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ)ను సంప్రదించగా.. దాటవేసే ప్రయత్నం చేసింది.

సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద అడిగిన ప్రశ్నకు పీఎంఓ సరైన వివరణ ఇవ్వలేదు. పైగా సమాచార నిర్వచనాన్ని ప్రశ్న కవర్ చేయదని ప్రధాన మంత్రి కార్యాలయం చెప్పింది. అంతేకాదు, అందుబాటులో, ప్రస్తుతమున్న సమాచారాన్ని అందించగలమని వివరించింది.

అయితే, తమ వద్ద ఎలాంటి రికార్డులూ లేవన్న సమాధానాన్ని పీఎంఓ పరోక్షంగా చెప్తున్నదని ఆర్టీఐ కార్యకర్తలు, నిపుణులు అంటున్నారు. ప్రధాని ఒకవేళ సంప్రదింపులు జరిపి ఉంటే.. దానికి సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులో ఉండేదని మాజీ ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) శైలేశ్ గాంధీ చెప్పారు.


ప్రధాని సమావేశాలు, సంప్రదింపుల గురించి సమాచారాన్ని ఆయన కార్యాలయం పొందుపర్చకపోవటం 'కుంభకోణం'గా అభివర్ణించారు. ఒకవేళ తానే కమిషనర్‌గా ఉంటే సమాచారం ఉందో, లేదో తెలపాలంటూ పీఎంఓను ఆదేశించేవాడినని చెప్పారు. పీఎంఓ నుంచి వచ్చిన స్పందనను బట్టి చూస్తే.. 2047 నాటికి వికసిత్ భారత్ విషయంలో మోడీ పదేపదే చెప్పే మాటలపై అనుమానాలు కలగక మానవని విశ్లేషకులు అంటున్నారు. అయితే, ఎన్నికల్లో లబ్ధికి ప్రజల దృష్టిని ఆకర్షించటం కోసం 25 ఏండ్ల సుదీర్ఘ లక్ష్యాన్ని ఆయన వినిపిస్తూ వస్తున్నారని అంటున్నారు.

ప్రజా ధనంతో మోడీ టూర్లు

పలు రాష్ట్ర పర్యటనల్లో రాజకీయ విమర్శలు

అధికారిక, అనధికారిక ఈవెంట్లలో బీజేపీకి ప్రచారమే లక్ష్యం

- ప్రధాని హోదాలో అధికార దుర్వినియోగం
- రాజకీయ నాయకులు, పరిశీలకుల వెల్లడి



న్యూఢిల్లీ :ప్రధాని మోడీ ప్రజాధనంతో పర్యటనలు చేస్తూ.. దానిని తన పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో అధికారిక పర్యటనల పేరిట ప్రభుత్వ సొమ్మును బీజేపీ ప్రమోషన్‌కు ఖర్చు చేస్తున్నారని పలువురు రాజకీయ నాయకులు చెప్తున్నారు. ఇందుకు అధికారిక యంత్రాంగాన్ని కూడా పరోక్షంగా వినియోగిస్తున్నారని అంటున్నారు. "ప్రధాని హోదాలో మోడీ ఎక్కడైనా పర్యటించొచ్చు. అధికారిక కార్యక్రమాల్లో రాజకీయాంశాలు ఉండొద్దు. కానీ, అది మరిచిన మోడీ.. ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తున్నారు. ఇది ఒక విధంగా అధికారాన్ని దుర్వినియోగం చేయటమే" అని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. " ప్రధాని హోదాలో మోడీ చేసే అధికారిక పర్యటనలకు ప్రజాధనం నుంచే ఖర్చవుతుంది. అనధికారిక కార్యక్రమాలకు మాత్రం పార్టీ చెల్లిస్తుంది" అని పీఎంఓ కార్యాలయం చెప్పింది. అయితే, ప్రయాణ ఖర్చుల విషయంలో మాత్రం పీఎంఓ నుంచి స్పష్టత రాకపోవటం గమనార్హం. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో పర్యటించే క్రమంలో అధికారిక కార్యక్రమాల్లోనూ ప్రధాని స్థాయిలో మోడీ రాజకీయ విమర్శలు చేస్తున్నారని కొందరు రాజకీయ నాయకులు గుర్తు చేస్తున్నారు. ప్రధాని హోదాలో ఉన్న మోడీ.. ఆ పదవిని దిగజార్చే విధంగా చేయొద్దని సూచిస్తు న్నారు. ప్రభుత్వం, రాజకీయం వేరనే విషయాన్ని ఆయన గుర్తుంచు కోవాలని అంటున్నారు.



మతరాజ్యంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

- మహిళలకు రక్షణ కరువు
- రాష్ట్రంలో ఉచిత బస్సుతో పథకాలన్నీ అమలైనట్టు కాదు
- ప్రజా శ్రేయస్సే సీపీఐ(ఎం) లక్ష్యం
- సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి, పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్ / కంఠేశ్వర్/ నిజామాబాద్‌సిటీ

"దేశ ప్రజానీకం అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. ఆర్థిక సంక్షోభం ముంచుకొస్తున్న వేళ.. ఆదాయ అసమానతలు పెరుగుతున్నాయి. వీటి నుంచి దృష్టి మరల్చేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత ఉద్రేకాలను రెచ్చగొడుతోంది. దేశాన్ని మత రాజ్యంగా మార్చాలని చూస్తోంది" అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి అన్నారు. సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా 23వ మహాసభ శనివారం జిల్లా కేంద్రంలో ప్రారంభమైంది. ముందుగా ధర్నాచౌక్ నుంచి మహాసభ జరిగే రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సభ ప్రాంగణంలో సీపీఐ(ఎం) జెండాను సీనియర్ నాయకులు గంగాధరప్ప ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. రోజు రోజుకూ ఉద్యోగుల, కార్మికుల వేతనాలు తగ్గుతుండగా.. బడా కార్పొరేట్ వ్యాపారుల వాటా అమాంతం పెరుగుతోందన్నారు. ఫలితంగా ఉద్యోగులు, మహిళలు ఉద్యోగాలు కోల్పోతు న్నారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్రంలోని బీజేపీ పూర్తిగా హరిస్తోందని, అభిప్రాయం వ్యక్తపరిచే అవకాశం లేకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. మహిళలకు ఉచిత బస్సు పథకం ఒక్కటే అమలు చేస్తోందని మిగతా హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరిస్తూ.. ప్రజా ఉద్యమాలు చేపడుతున్నా మన్నారు. కార్మిక, కర్షక, పేదలకు అండగా నిలుస్తున్నామని, ఓట్ల కోసం, సీట్ల కోసం కాకుండా ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజా శ్రేయస్సే సీపీఐ(ఎం) లక్ష్యమన్నారు. పాలకుల అసమర్థ విధానాలతో నిజామాబాద్ జిల్లాను వెనుకపడేశారని, పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వీలు ఉన్నా.. చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తవి ఏర్పాటు చేయకపోగా ఉన్నవి మూసేస్తున్నారని విమర్శించారు. ఖనిజాలు, వనరులు లేవని చెప్తున్నారని, కానీ బీడీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే లక్షలాది మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని అన్నారు. సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌వి.రమ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్‌రాములు, నూర్జహాన్, పల్లపు వెంకటేశ్, శంకర్‌గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జార్ఖండ్ ఎన్నికల బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోనీ



రాంచీ : త్వరలో జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జార్ఖండ్ ఎన్నికల బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ వ్యవహరించనున్నారు. ఈమేరకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రవికుమార్ వెల్లడించారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో తన ఫొటోను ఈసీ వినియోగించుకునేందుకు ధోనీ సమ్మతి తెలిపారు. ఇతర వివరాలపై త్వరలోనే ఆయనతో సంప్రదింపులు జరుపుతాం. ఓటర్లలో ఓటుహక్కుపై చైతన్యం కలిగించేం దుకు ఆయన కృషి చేస్తారని భావిస్తున్నాం' అని పేర్కొన్నారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లలో అవగాహన పెంచేందుకు ధోనీ కృషి చేయనున్నారు. మొత్తం 81 స్థానాలకు నవంబరు 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగను న్నాయి. నవంబరు 23న ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ సైతం పూర్తయింది.



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ

ఆహ్వాన సంఘం ఏర్పాటు

చైర్మెన్‌గా చుక్క రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లికార్జున్

95 మందితో కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ రాష్ట్ర మహాసభ నిర్వహణ కోసం ఆహ్వాన సంఘం ఏర్పడింది. సంగారెడ్డి పట్టణంలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో 94 మందితో ఆహ్వాన సంఘం ఏర్పడింది. 2025 జనవరి 25-28 వరకు జరగనున్న రాష్ట్ర మహాసభను జయప్రదంగా నిర్వహించేందుకు వివిధ సంఘాల్లో పని చేస్తున్న వారితో కమిటీని ఎన్నుకున్నారు. ఆహ్వాన సంఘం చైర్మెన్‌గా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జె.మల్లికార్జున్, ముఖ్య ఉపాధ్యక్షులుగా పాలడుగు బాస్కర్, ఆర్.సుధాబాస్కర్, భూపాల్, జె.వెంకటేశ్, ఎస్.రమ, పి.జయలక్ష్మి, ఎం.అడివయ్య, ఈశ్వర్‌రావు, ఆముదాల మల్లారెడ్డి, ఎ.మల్లారెడ్డిని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కోశాధికారిగా బీరం మల్లేశం, ఉపాధ్యక్షులుగా కె.రాజయ్య, బి.రాంచందర్, అతిమేల మానిక్, జి.సాయిలు, ఎం.నర్సింములు, ఎ.మహేందర్‌రెడ్డి, బి.బస్వరాజ్, కె.నర్సమ్మ, కె.మల్లేశం, కాముని గోపాలస్వామి, రాళబండ శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల బాస్కర్‌తో పాటు 16 మంది కార్యదర్శులుగా, 47 మంది సభ్యులతో కమిటీ ఏకగ్రీవంగా ఏర్పడింది.

సీతారం ఏచూరి పుస్తకావిష్కరణ

సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శిగా పనిచేసి ఇటీవల మరణించిన సీతారాం ఏచూరీకి సంబంధించి నవతెలంగాణ బుక్ హౌస్ పుస్తకాన్ని ముద్రించింది. "సిద్ధాంతకర్త-నిబద్ధనేత సీతారాం ఏచూరి జీవితం, పోరాటం, జ్ఞాపకాలు" అనే పుస్తకాన్ని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు, డిజి.నర్సింహారావు ఆవిష్కరించారు.

పోటీ కొత్తేమో.. పోరాటం కొత్త కాదు

ప్రియాంకాగాంధీ వాద్రా

వాయనాడ్ ప్రజలనుద్దేశించి భావోద్వేగభరిత పోస్ట్



వాయనాడ్: ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాయనాడ్ ఉప ఎన్నిక పోరుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే ఈ లోక్‌సభ స్థానం నుంచి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా వాయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఓ భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. " తాను ఎన్నికల్లో పోటీకి కొత్తేమో గానీ.. ప్రజల తరపున పోరాటం కొత్త కాదని" తెలిపారు. "కొన్ని నెలల క్రితం నేను, మా సోదరుడు రాహుల్‌తో కలిసి మండక్కై, చూరాల్‌మల్ వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకతి సష్టించిన బీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వం కోల్పోయిన మీ ఆవేదనను కళ్లారా చూశా. పిల్లలను కోల్పోయిన తల్లులు, కుటుంబాన్ని కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను చూశా. ఆ చీకటి రోజుల నుంచి బయటపడి నవశక్తితో మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయకం. నిస్సహాయ స్థితిలోనూ తోటి వారి కోసం మీరు పడిన ఆరాటం.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఆ విషాద సమయంలో మీరు చూపించిన అచంచలమైన ధైర్య సాహసాలే.. ఈరోజు నాలో స్ఫూర్తిని నింపాయి. మీ తరపున పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా" అని పేర్కొన్నారు.

ప్రపంచం చూపు ఎర్రజెండా వైపు

(మొదటిపేజీ తరువాయి)



ఎగుమతుల్లో అగ్రగామిగా ఉన్న చైనా సాధిస్తున్న అభివృద్ధి గురించి ప్రపంచమంతా చర్చించుకుంటోంది. ఆ దేశాన్ని పాలిస్తున్న ఎర్రజెండా వైపు ప్రపంచమంతా ఆలోచిస్తోంది" అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సంగారెడ్డి జిల్లాలో జనవరిలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభ ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం శనివారం సంగారెడ్డి పట్టణంలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. చైనా ఎలక్ట్రికల్ కార్లు ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాయని, దీన్ని ఓర్వలేక అమెరికా చైనా ఉత్పత్తులపై ఆంక్షలు విధిస్తోందని తెలిపారు. అయినా చైనా వస్తువులు పెట్టుబడిదారి దేశాల ఉత్పత్తుల కంటే చౌకగా లభించే అవకాశాలే అధికంగా ఉన్నాయన్నారు. అన్ని రంగాల్లో ప్రగతిపథంలో దూసుకుపోతున్న చైనాతో పాటు ఇటీవల ఫ్రాన్స్, శ్రీలంక ఎన్నికల్లో ఎర్రజెండా విజయాలు సాధిస్తున్న పరిస్థితుల్లో కమ్యూనిస్టు శిబిరాలు మరింత బలపడే అవకాశాలున్నాయన్నారు. భారత దేశంలో కూడా కమ్యూనిస్టులకు భవిష్యత్ ఉందా అనే తిరోగమన చర్చ అక్కడక్కడ జరుగుతోందన్నారు. అసలు కమ్యూనిస్టులు లేకుండా ఈ దేశానికి భవిష్యత్ ఉందా అని ప్రశ్నించారు. ప్రజల బతుకులు మారడానికి.. జనం సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు చూపుతున్న ప్రత్యామ్నాయ విధానాలు తప్ప పరిష్కారం లేదన్నారు. ప్రత్యామ్నాయ విధానాలంటే ఓట్లు, సీట్ల బలాబలాలు కాదని చెప్పారు. విద్య, భూమి, ఉపాధి, సామాజిక న్యాయం, స్వయం పోషణ అందరికీ దక్కాలన్నదే కమ్యూనిస్టుల ప్రత్యామ్నాయ విధానమన్నారు.

దేశంలో హిందుత్వ స్థాపనే బీజేపీ లక్ష్యమని విమర్శించారు. హిందుత్వమంటే ఏకశిలా ఖండమేమీ కాదని, వేల సంఖ్యలో కులాలుగా విభజించబడి ఉందని అన్నారు. హిందూ రాజ్యమంటే మనుధర్మ రాజ్యమేనన్నారు. రాజ్యాంగంలో రాసుకున్న సమాన హక్కులు, సమతాభావం, ఆర్థిక, సామాజిక సమావనత్వమనేవి మనుధర్మ రాజ్యాంగంలో ఉండబోవన్నారు. దానివి పరమ చాదస్తపు తిరోగమన విధానాలని, మతోన్మాద కుతంత్రాలే బీజేపీ విధానమని స్పష్టం చేశారు. దేశంలో తిరుగేలేదని విర్రవీగిన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు తలకిందులు చేశాయన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పట్ల ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలకు ఆ పార్టీ గెల్చాక చేసిందేమీలేదన్నారు. ఏడాది పాలనలో రేవంత్‌రెడ్డి ఉచిత బస్సు తప్ప వేటినీ అమలు చేయలేదన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. విదేశీ పెట్టుబడిదారులకు మూసీ భూములు, ఫార్మా భూముల్ని కట్టబెట్టేందుకు మూసీ సుందరీకరణ జపం చేస్తున్నారని చెప్పారు. ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజల కోసం పని చేస్తున్న వామపక్షాలు, ఇతర ప్రజా సంఘాలు రాబోయే కాలంలో ఐక్య పోరాటాల్ని నిర్వహించేలా మహాసభల్లో చర్చిస్తామన్నారు. ఊరూరా ఎర్రజెండాను తీసుకెళ్తామన్నారు.

ఇంటింటికీ ఎర్రజెండా : చుక్క రాములు, : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభను పురస్కరించుకుని ఎర్రజెండాను ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇంటింటికీ తీసుకెళ్తామని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు చెప్పారు. కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలకు ఎర్రజెండా నాయకత్వం వహిస్తుందన్నారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో పనిచేస్తున్న తమ పార్టీ రాజకీయ విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మహాసభ జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశానికి పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.మల్లికార్జున్, జిల్లా కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, ఎ.మల్లేశం, మూడు జిల్లాల కార్యదర్శివర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, బి.రామచంద్రం, అతిమేల మాణిక్యం, ఎం.నర్సింహులు, గోపాల స్వామి, శశిధర్, ఎల్లయ్య, సత్తిరెడ్డి, బాస్కర్, నర్సమ్మ, మహేందర్‌రెడ్డి, కె.మల్లేశం, బవసరాజు పాల్గొన్నారు.

తెలంగాణ పోరాటాల పోరుగడ్డ

ఎస్.వీరయ్య, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

దోపిడీ శక్తుల మెడలు వంచి సమరశీల పోరాటాలు నడిపిన పోరుగడ్డ తెలంగాణలో రాబోయే కాలమంతా పోరాటాల కాలమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రజల్లో ఎండగట్టి ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు సంగారెడ్డిలో జరిగే మహాసభ దోహదం చేయనుందన్నారు. ప్రపంచీకరణ భ్రమలు మంచు కొండలా కరిగిపోవడంతో సామ్రాజ్యవాద దేశాలు ఆర్థిక, రాజకీయ సంక్షోభాలతో అతలాకుతల మవుతున్నాయని చెప్పారు. సోషలిస్టు వ్యవస్థ ప్రాథమిక దశలోనే చైనాలో ఎంతో అభివృద్ధిని సాధిస్తుందంటే సంపూర్ణ సోషలిస్టు వ్యవస్థ నెలకొంటే ఇంకెంత అద్భుత ప్రగతిని సాధిస్తుందో చూడాలనే తపన పెరుగుతోందన్నారు. ప్రపంచ యువత చైనా వైపు చూస్తుందన్నారు. అదే పరిస్థితి దేశంలోనూ కనిపిస్తుందన్నారు. బీజేపీ మతోన్మాద పాలన, కార్పొరేట్ విధానాల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తీరు కూడా అలాగే ఉందన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను చైతన్యవంతం చేయాలి

సమగ్రాభివృద్ధికి నిరంతర పోరాటాలు

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

జయప్రదంగా జోగులాంబ గద్వాల జిల్లా మహాసభ

నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను చైతన్యవంతం చేసి పోరాటాల్లోకి తీసుకురావాలని, జిల్లా సమగ్రాభివద్ధికి నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ కార్యకర్తలకు సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శనివారం సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభ జరిగింది. ఈ సంద ర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. దశాబ్దాల నుంచి తమ ఆర్థిక బలాలతో పీడిత ప్రజలపై ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న భూస్వాములకు వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను చైతన్యవంతం చేసి ఉద్యమాల్లోకి తీసుకురావాలని చెప్పారు. జూరాలలో పూడికతీత పనులు ప్రారంభించి నీటినిల్వ సామర్థ్యాన్ని 17 టీఎంసీలకు పెంచాలన్నారు. ర్యాలంపాడు రిజర్వాయర్‌కు మరమ్మతులు చేయాలన్నారు. గట్టు ఎత్తిపోతల పనులను వెంటనే పూర్తి చేసి 33 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని, తుమ్మిళ్ల మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీడ్ పత్తి రైతులను మోసం చేస్తున్న సీడ్ ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని 300 పడ కలకు పెంచాలన్నారు. అలంపూర్ చౌరస్తాలోని ప్రభుత్వా స్పత్రిని వెంటనే ప్రారంభించాలని కోరారు. జిల్లాలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలన్నారు. బీచుపల్లి దగ్గర మూతపడిన విజయ వర్ధిని ఆయిల్ మిల్లును పునఃప్రారంభించి యువ తకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

జిల్లా నూతన కమిటీ



ఏ.వెంకటస్వామి

మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా నూతన కమిటీని ఎన్నుకు న్నారు. కమిటీని రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి.రమణ ప్రకటిం చారు. జిల్లా కార్యదర్శిగా ఏ.వెంకటస్వామి, కమిటీ సభ్యులుగా వీవీ నరసింహ, ఉప్పేర్ నరసింహ, జి.రాజు, రేపల్లె దేవదాసు, పరం జ్యోతి, మద్దిలేటి ఈదన్న, నర్మద, రమేష్‌తోపాటు మొత్తం 11 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు.



మంచిర్యాలకు చెందిన లింగమార్పిడి చేసుకున్న ఒక అమ్మాయి తాను ఏదో ఏటనే అఘోరీగా మారానని చెప్పుకుంటున్నది. కాశీ నుండి ఇటీవల ముత్యాలమ్మ గుడి అలజడి జరుగుతున్న సందర్భంలోనే తెలంగాణ వీధుల్లోకి వచ్చింది. భయం కరంగా జడలు కట్టిన జుట్టుతో, ఒంటినిండా బూడిద పూసుకుని, దిగంబరంగా, కపాలాన్ని పట్టుకుని వీధులగుండా ఇష్టారాజ్యంగా తిరుగుతోంది. తాను నాగసాధు అఘోరీనని, శివవిష్ణు, బ్రహ్మనామం కల కాళీ ఉపాసకురాలుననీ ప్రకటిస్తోంది. అంతేకాదు, లోక కల్యాణం కోసం, సనాతధర్మ పరిరక్షణ కోసం, మరీ ముఖ్యంగా హిందూ ధర్మరక్షణ కోసం వచ్చానని చెప్పుకుంటోంది. హిందూమతంలోగానీ, ధర్మంలోగానీ అఘోరీల అవతారాలున్నాయా? కపాలాలు పట్టుకుని దిగంబరంగా తిరగటాన్ని మన చట్టాలు, పోలీసు వ్యవస్థ ఎందుకు ఉపేక్షిస్తున్నట్టు!

అనాగరికాఘోరము

సంపాదకీయం


ఎవరిపిచ్చి వారికానందము అని సమాధానపడటానికి లేదు. సభ్యసమాజంలో దాని ప్రభావం ఇతరుల మీద, సంఘం మీద పడుతున్నపుడు, నాగరిక విలువలు, జీవనంపై సవాళ్లు విసురుతున్నపుడు కలుగజేసుకోవడం అత్యంతావశ్యకం. అనేక వేల సంవత్సరాల పరిణామ క్రమంలో మానవ నాగరికత ఈ దశకు చేరుకున్నది. సభ్యత, మర్యాద, ప్రజాస్వామిక విలువలు, శాస్త్రీయ ఆలోచన మొదలైనవన్నీ మానవుడు సమకూర్చుకున్న సామూహిక అభివృద్ధి. సమాజ పరిణామ క్రమంలో ఆరంభమైన మత ఆచారాలు కూడా పరిణామం చెందుతూ వస్తున్నాయి. శాస్త్రీయత అందించిన ఆలోచనలతో సమాజం ఒక్కొక్క అడుగు ముందుకువేస్తూ ప్రస్థానం సాగుతున్నది. రెండోవైపు విశ్వాసాల పేరుతో మూఢత్వమూ, అశాస్త్రీయతా కొనసాగుతున్నది. శాస్త్రీయ భావాలే మానవ పురోగతికి, అభివృద్ధికి సౌకర్యవంతమైన జీవనానికి దోహదం చేస్తున్నవి. సామాజిక అసమానతల కారణంగా పరిష్కరించుకోలేని సమస్యలు చుట్టుముట్టినపుడు పురుడుపోసుకునే విశ్వాసాలు, మూఢవిశ్వాసాలుగా పరిణామం చెందుతూ వస్తున్నాయి. అవి మరింత ఘోరంగా, అసభ్యంగానూ మన ముందుకు రావటం నేడు చూస్తున్నాము.

శివుని ఉపాసకులముగా చెప్పుకునే ఈ అఘోరీ ఘోర వ్యవహారం తెలుగు సోషల్‌మీడియాలో చాలా అశ్లీలంగా, భయంకరంగా చర్చలోకి వచ్చింది. అంతేకాదు ఆ అఘోరీతోని ఛానెళ్లు, యూట్యూబు ఛానెళ్లు, అనేకానేక కోణాల్లో ఇంటర్వ్యూలు చేసి ప్రజలకు ఇంతవరకు లేని జ్ఞానాన్ని పంచటానికి తెగ ఆతృతపడిపోతున్నాయి. మంచిర్యాలకు చెందిన లింగమార్పిడి చేసుకున్న ఒక అమ్మాయి తాను ఏడో ఏటనే అఘోరీగా మారానని చెప్పుకుంటున్నది. కాశీ నుండి ఇటీవల ముత్యాలమ్మ గుడి అలజడి జరుగుతున్న సందర్భంలోనే తెలంగాణ వీధుల్లోకి వచ్చింది. భయంకరంగా జడలు కట్టిన జుట్టుతో, ఒంటినిండా బూడిద పూసుకుని, దిగంబరంగా, కపాలాన్ని పట్టుకుని వీధులగుండా ఇష్టారాజ్యంగా తిరుగుతోంది. తాను నాగసాధు అఘోరీనని, శివవిష్ణు, బ్రహ్మనామం కల కాళీ ఉపాసకురాలుననీ ప్రకటిస్తోంది. అంతేకాదు, లోక కల్యాణం కోసం, సనాతధర్మ పరిరక్షణ కోసం, మరీ ముఖ్యంగా హిందూ ధర్మరక్షణ కోసం వచ్చానని చెప్పుకుంటోంది. హిందూ మతంలోగానీ, ధర్మంలోగానీ అఘోరీల అవతారాలున్నాయా? కపాలాలు పట్టుకుని దిగంబరంగా తిరగటాన్ని మన చట్టాలు, పోలీసు వ్యవస్థ ఎందుకు ఉపేక్షిస్తున్నట్టు! నేను తెలంగాణకు వచ్చాక కూడా శ్మశానవాటికలో శవాలను తిన్నానని చెబుతుంటే ఎవ్వరూ ఒక్క ప్రశ్నా సంధించరు! ఏ చట్టమూ వీరికి వర్తించదా? దయ్యాలున్నాయని, క్షుద్ర శక్తులున్నాయని, తాంత్రికశక్తుల తోనే మేము అన్నీ తెలుసుకోగలమనీ, లక్షలాది మందిని అఘోరులుగా మార్చటమే మాపని అని బహిరంగంగా ప్రకటిస్తూ తిరుగుతున్న ఈ నగ్న అఘోరీ తెలంగాణ నేలపైన మూఢత్వాన్ని నింపుతుంటే దానికి మీడియా కూడా ప్రచారాన్ని కలిగించడం మన దౌర్భాగ్యంగా భావించాలి. పోలీసులు ఏమి చేస్తున్నట్టు!హిందూమతమూ దీనికి అనుమతిస్తే, సమ్మతిస్తే, ఇక అనాగరికులంగా మిగలక తప్పదు.

శివం, శవం ఒకటిగానే భావించే ఈ అఘోరీలు ప్రేమకు, ద్వేషానికీ అతీతులని చెబుతారు, కామక్రోధాలను దహనం చేసి శివతత్వాన్ని ప్రచారం చేస్తారని, ప్రకృతితత్వాన్ని బోధిస్తారని చెబుతుంటారు. నిరాడంబరంగా జీవిస్తారని అంటారు. కానీ మన అఘోరీకి విలాసవంతమైన కారు ప్రయాణం. అందులో ఎముకలు, పుర్రెలు. అంతేకాదు ఐఫోను సౌకర్యం, కెన్లే నీరు, సదుపాయాలను సమకూర్చే శిష్యగణం, సకల భోగాలు. కాశీ, ఉజ్జయిని మొదలైన ప్రాం తాలలో, హిమాలయాల్లో కుంభమేళాలు, పుష్కరాలు జరిగే సందర్భాలలో, శ్మశానాల వద్ద కనపడే అఘోరీలు, ఇప్పుడు జన జీవనంలోకి, ప్రచారాల కోసమూ వస్తున్నారు. నోటికి వచ్చినట్టు మట్లాడుతున్నాడు. ఇదొక మానసిక రుగ్మత. మానవాతీత శక్తులను, సాధన, తపస్సుతో సాధించవచ్చనే మూఢ విశ్వాసం. మూర్ఖవిశ్వాసం

జీవితలక్ష్య సాధనలో ఓడిపోయినవారు, అనేక ఒత్తిడులను భరించలేని, ఎదుర్కోలేని బలహీన మనస్కులు, అజ్ఞానం కొట్టుమిట్టాడే మూఢుల సమూహం ఇది. జీవితపు కర్తవ్యాల నుండి పారిపోయిన పిరికివారి చేష్టలివి. అయినా ఇప్పటికీ మన జనం వారికి అతీత శక్తులున్నాయని, దైవ సమానులనీ దండాలు పెట్టడం చూస్తే, సాంస్కృతికంగా ఎంత వెనకబడి ఉన్నామో అర్థమవుతుంది. అందుకే, 'ఎప్పుడైతే ఒక మనిషి భ్రాంతికి గురయ్యాడో అతన్ని పిచ్చివాడు అని అంటారు. అయితే అదే భ్రాంతికి అనేకమంది గురయితే, అదే మతం అవుతుంది' అని ప్రసిద్ధ జీవశాస్త్రవేత్త రిచర్డ్ డాకిన్స్ అంటారు.

కొత్త సీజేఐ ఆగమన వేళ - సవాళ్లలో న్యాయవ్యవస్థ



తెలకపల్లి రవి

భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ సంజీవ్ ఖన్నాను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఉత్తర్వులు జారీచేశారు. సీజేఐ డిజె చంద్రచూడ్ నవంబరు పదో తేదీన పదవీ విరమణ చేయనుండగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా ఆ మరుసటి రోజు బాధ్యతలు స్వీకరిస్తారు. ఆరుమాసాలు పదవిలో వుండి 2025 మే13న రిటైర్ అవుతారు. సుప్రీంకోర్టుకు న్యాయ మూర్తుల నియామకాలు, ప్రధాన న్యాయమూర్తి ఎంపికలు నిరంతర ప్రక్రియే అయినా ఎప్పటి కప్పుడు కొత్త కోణాలు, విమర్శలు, ఆరోపణలు, అంచనాలు సాగుతుంటాయి.రాజ్యాంగ రక్షణ కీలక కర్తవ్యంగా మారిన ప్రస్తుత సందర్భంలో సుప్రీంకోర్టు పాత్ర న్యాయమూర్తుల నేపథ్యం కూడా కీలకంగా తయారైంది. 2024 ఎన్నికల్లో బీజేపీ స్వంతంగా మెజార్టీ తెచ్చుకోలేకపోవడానికి రాజ్యాంగంపై దాడి ఒక కారణమనేది నిస్సందేహం. సంపూర్ణమైన ఆధిక్యత లేదంటే అంతకు మించిన సంఖ్యాబలం కలిగిన ఏకపార్టీ ప్రభుత్వాలున్నప్పుడు న్యాయవ్యవస్థ ఒకింత ఆలోచించి అడుగు వేస్తుందనేది ఇన్నేళ్ల అనుభవం. నిబద్ధ న్యాయవ్యవస్థ గురించి కూడా ఎమర్జెన్సీలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ మాట్లాడేవారు. అనేక కోణాల్లో అత్యవసర పరిస్థితిని మించిన మోడీ పాలనలోనూ అదే పరిస్థితి చాలాసార్లు ప్రత్యక్షమైంది. కీర్తి శేషులు, మాజీ న్యాయమంత్రి అరుణ్‌జైట్లీ విస్తృత ప్రజా మద్దతు గల ప్రభుత్వాలను న్యాయస్థానాలు ఆదేశించడమేమిటని ఒక దశలో ప్రశ్నించారు కూడా. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్ రోజూ అదే చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ వేర్వేరు ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు తమ తమ అనుకూలతలను బట్టి కోర్టులపై వ్యాఖ్యలు చేయడం తెలిసిన విషయమే. మోడీ హయాంలో రఫేల్ కుంభకోణం వంటివి కూడా కోర్టులలో తేలిపోయాయి. అయోధ్య తీర్పు, శబరిమల వివాదం, కాశ్మీర్ 370 అధికరణం ప్రతిపత్తి, పౌరసత్వ సవరణ చట్టం, ఇవిఎంలు, ఎన్నికల బాండ్లు ఇంకా అనేక అంశాల్లో అత్యున్నత న్యాయస్థానం తీరు అసంతృప్తి మిగిల్చింది.రాజకీయ నేతలు, మీడియా ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, ఆఖరుకు ముఖ్యమంత్రుల వంటివారిపై కేసులలోనూ కోర్టులు భిన్న ప్రమాణాలు పాటించడం ప్రశ్నార్థకమైంది. మాజీ సిజెఐలు, ఇతర న్యాయమూర్తులు కూడా విమర్శలను బేఖాతరు చేసి పదవులలో పునరావసం పొందారు. బలమైన కార్యనిర్వాహక వర్గం(ఎగ్జిక్యూటివ్) వుంటే న్యాయవ్యవస్థ గట్టివైఖరి తీసుకోవడానికి కాస్త తటపటాయిస్తుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ స్వయంగా అన్నారు.

చంద్రచూడ్ టు సంజీవ్ ఖన్నా

గత కొన్నేళ్లలోనూ అత్యధిక కాలం దాదాపు రెండేండ్లు పదవిలో వుంటున్న సీజేఐగా చంద్రచూడ్ హయాంలో ఎన్నికల బాండ్లపై వెలువడిన తీర్పు ప్రత్యేకించి చెప్పుకో దగింది. ఎస్సీ వర్గీకరణ, పారిశ్రామిక ఆల్కహాల్‌పై పన్ను, గనులపై రాష్ట్రాల పన్ను హక్కు వంటి విషయాల్లో చివరి ఘట్టంలో తీర్పులిచ్చిన చంద్రచూడ్ ముందు ఇంకా రెండుమూడు కీలక కేసులున్నాయి. ఏమైనా స్వలింగ వివాహాల వంటి సామాజికాంశాల్లో సంచలన తీర్పులకు ఆధ్వర్యం వహించినా, రాజకీయ రాజ్యాంగ అంశాల్లో మిశ్రమ వ్యాఖ్యలే మూట కట్టుకున్నారు. ప్రత్యక్ష ప్రసారాలు విస్తృతం చేయడం, సుప్రీంకోర్టులో డిజిటల్ సదుపాయాలతో వార్ రూం ఏర్పాటు చేయడం, సీజేఐ చంద్రచూడ్ విజయాలుగా ప్రచారమవుతున్నాయి. హైకోర్టు న్యాయమూర్తుల తీరును తప్పు పట్టడం, సుప్రీంకోర్టులో పలుమార్లు అడ్వకేట్ల తీరుపై ఆగ్ర హించడం కూడా చూశాం. సంచలనం సృష్టించిన తిరుపతి లడ్డూ కేసు ధర్మా సనంలో ఆయన లేరు గానీ, కోర్టు ముఖ్య మంత్రిపై విమర్శలు చేయడం ఈ కాలంలో జరిగిందే. మరీ ముఖ్యంగా అయోధ్య రామ మందిరానికి అధికారికంగా కాషాయ వస్త్రాల్లో వెళ్లి అదే పనిగా పొగిడిరావడం, తాజాగా వినాయకచవితి వేడుకలకు ప్రధాని మోడీని ఆహ్వానించడం ఆయన్ను విమర్శలకు గురిచేసింది. మళ్లీ ఇటీవల అయోధ్య తీర్పుకు ముందు దైవసన్నిధిలో కూచున్నట్టు చెప్పడం కూడా వార్తలకూ వ్యాఖ్యలకు కారణమైంది. ఏమైనా తనపైన చరిత్ర ఎలాంటి తీర్పునిస్తుందో తెలియదని సీజేఐ భూటాన్ పర్యటనలో స్వయంగా సందేహం వెలిబుచ్చడం విశేషం. తన స్థానంలో నూతన సీజేఐగా సంజీవ్‌ఖన్నా పేరు సిఫార్సు చేయడానికి కూడా ఆయన రెండు మూడురోజులు అధిక సమయం తీసుకున్నట్టు, ఈలోగా కొలీజియంలో కొన్ని నియామకాల సిపార్సులను ఆమోదింపచేసుకోవడానికి ప్రయత్నాలు చేశారని కూడా కథనాలు వచ్చాయి



జస్టిస్ సంజీవ్‌ఖన్నా తొలుత ఢిల్లీ తీస్‌హజారీ కోర్టులలో వివిధ రకాల ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు నిర్వహించారు. 2019 జనవరిలో ఢిల్లీ హైకోర్టు నుంచి నేరుగా సుప్రీం కోర్టుకు నియామకం పొందిన ఆయన చాలామంది సీనియర్లను అధిగమించి అత్యున్నత కోర్టుకు వచ్చారు. ఈ తరహాలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులైన వారు పదిమంది కూడా వుండరని చెబుతున్నారు.ఢిల్లీ హైకోర్టులో ప్రదీప్ నంద్రజోగ్, రాజేంద్ర మీనన్‌లు సంజీవ్‌ఖన్నా కన్నా సీనియర్లు. అయినా వారిని కాదని ఖన్నాను ఎంపిక చేయడంలో ఒక కారణం వుందని న్యాయవర్గాలు విమర్శ చేశాయి. సీని యారిటీ ప్రకారం సీజేఐల సిఫార్సు జరుగుతుంది గనక ఆయన ఆరు నెలలకు మించి వుండరు. అదే వారిని నియమిస్తే కేంద్రం అనుకున్న ప్రకారం తదుపరి సీజేఐల నియామకం కుదరదు. ఇప్పుడు సీజేఐగా సంజీవ్‌ఖన్నా 2025 మే 13న పదవీ విరమణ చేస్తే తర్వాత జస్టిస్ గవాయ్ ఆ స్థానంలోకి వచ్చి మరో ఆరునెలలు వుంటారు. ఆపైన జస్టిస్ సూర్య కాంత్ సీజేఐ కావడమే గాక పదిహేను నెలలు వుంటారు. ఈ సమయం కీలకమైందని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం.

> జస్టిస్ రంజన్ గోగోయ్ తర్వాత సీజేఐ పదవి చేపట్టి అందరికన్నా వివాదాస్పద పాత్ర పోషించారు.ఇదే ఎన్నికల బాండ్ల కేసు వచ్చినపుడు త్వరగా విచారించేందుకు గానీ, స్టే ఇవ్వడానికి గానీ ఒప్పుకోలేదు. బాండ్లద్వారా విరాళాలు వచ్చిన పార్టీలు ఆ వివరాలు తెలియజేయాలని మాత్రమే మొక్కుబడి ఆదేశాలిచ్చి 2019 ఎన్నికలలో బీజేపీ అత్యధిక విరాళాలు పొందదానికి ద్వారాలు తెరిచారు. తనపై కోర్టు సిబ్బందిలోని ఒక మహిళ లైంగికపరమైన ఆరోపణలు చేసినప్పుడు విచారించే ధర్మాసనంలో తానే కూచోవడం సీజేఐ రంజన్ గోగోయ్ అనౌచిత్యాలకు పరాకాష్టగా నిలిచింది. తన కేసులో తనే జడ్జి కారాదు అనే సూత్రానికి ఇది పూర్తి విరుద్ధం.

వివాదాస్పద న్యాయమూర్తులు

జస్టిస్ చలమేశ్వర్ తదితరులు సంచలనంగా మీడియాతో మాట్లాడినప్పుడు న్యాయవ్యవస్థలో వస్తున్న పరిణామాలపై తీవ్రవ్యాఖ్యలే చేశారు. ప్రమాణాలు పడిపోవడం, సీనియారిటీ పాటించకపోవడం వంటి అనేక ఉదాహరణలిచ్చారు. ఆ సమయంలో సీజేఐగా వున్న దీపక్ మిశ్రా సీల్డ్ కవర్ సంస్కృతికి పేరుగాంచారు. కేంద్రా నికి సంబంధించిన ప్రతికేసులోనూ సీల్డుకవర్‌లో సమాచారం అడగడం, ఏదో విధంగా తీర్పుచెప్పి ముగించడం అప్పట్లో పరిపాటిగా వుండేది. అరుణాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాలికోపాల్ ఆత్మహత్య సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొన్న జస్టిస్ ఖేర్‌పై వచ్చిన పిటిషన్‌ను సీనియర్లను కాదని జూనియర్ జడ్జికి అప్పగించడం, అలాగే అమిత్‌షాపై ఆరోపణలు విచారించిన జస్టిస్ లోయా మృతిపై కేసును తగు ప్రాధాన్యతతో విచారించకపోవడం వారి ఆగ్రహానికి తక్షణ కారణమైంది. అనూహ్యంగా వారితో పాటు ఆ మీడియా గోష్టికి హాజరైన జస్టిస్ రంజన్ గోగోయ్ తర్వాత సీజేఐ పదవి చేపట్టి అందరికన్నా వివాదాస్పద పాత్ర పోషించారు.ఇదే ఎన్నికల బాండ్ల కేసు వచ్చినపుడు త్వరగా విచారించేందుకు గానీ, స్టే ఇవ్వడానికి గానీ ఒప్పుకోలేదు. బాండ్ల ద్వారా విరాళాలు వచ్చిన పార్టీలు ఆ వివరాలు తెలియజేయాలని మాత్రమే మొక్కుబడి ఆదేశాలిచ్చి 2019 ఎన్నికల్లో బీజేపీ అత్యధిక విరాళాలు పొందడానికి ద్వారాలు తెరిచారు. తనపై కోర్టు సిబ్బందిలోని ఒక మహిళ లైంగిక పరమైన ఆరోపణలు చేసినప్పుడు విచారించే ధర్మాసనంలో తానే కూచోవడం సిజెఐ రంజన్ గోగోయ్ అనౌచిత్యాలకు పరాకాష్టగా నిలిచింది. తన కేసులో తనే జడ్జి కారాదు అనే సూత్రానికి ఇది పూర్తి విరుద్ధం.ఆ సమయంలో ఆ ధర్మాసనంలో కూచున్నవారిలో జస్టిస్ సంజీవ్ ఖన్నాజస్టిస్ అరుణ్ మిశ్రా వున్నారు. రంజన్‌గోగోయ్ పదవీ విరమణ తర్వాత కనీస విరామం(కూలింగ్ పీరియడ్) కూడా లేకుండానే రాజ్యసభకు నామినేట్ కావడం,అక్కడ రాజ్యాంగ మౌలిక స్వభావం తీర్పుకు వ్యతిరేకంగా మాట్లాడటం దీనికి కొనసాగింపే! జస్టిస్ అరుణ్‌మిశ్రా గోగోయ్ హయాంలో అనేక కీలక కేసుల విచారణలో తప్పక వుండేవారు. మోడీని బాహాటంగా పొగిడి తరించి విమర్శలు మూటకట్టుకున్న జస్టిస్ మిశ్రా పూర్వాశ్రమంలో జస్టిస్ లోయా మృతి కేసు విచారణను బాహాటంగా నీరుగార్చారన్న ఆరోపణలకూ గురైన వ్యక్తి. ఆయన పేరు మూడుసార్లు కొలీజియం కాదన్నా చివరకు ఆపలేకపోయింది. ఎస్సీ,ఎస్టీ చట్టం స్ఫూర్తికి వ్యతిరేకంగా ఒక తీర్పునిచ్చిన చరిత్ర ఆయనదే. కోరి నియమించుకున్న వారి కథ ఒకటైతే, అడ్డుకున్న వ్యవహారాలు మరెన్నో. ఒరిస్సా హైకోర్టు జస్టిస్ మురళీధర్ ఉదంతం వాటిలో ఒకటి మాత్రమే. జడ్జీలుగా నియమించేవారి పుట్టినరోజుల వివరాల నుంచి వారిలో ఎవరితో ముందు ఎవరితో తర్వాత ప్రమాణం చేయించాలనేది లెక్కకట్టి మరీ జరుగుతుంటాయి.

సమగ్ర ప్రక్షాళన?

కొంతమంది వీటికి కొలీజియం కారణమని చెబుతూ న్యాయవ్యవస్థ నియామకాలు కేంద్రం చేతుల్లో పెట్టాలని వాదిస్తారు. కొలీజియం పద్ధతి లోపాలున్నా కేంద్రానికే అధికారాలు ఇవ్వడం కూడా సరైంది కాదు. మోడీ సర్కారు కూడా ఏకపక్షంగా న్యాయ నిమాయకాల కమిషన్(ఎన్‌జాక్) బిల్లు తెచ్చి భంగపడింది. వాస్తవానికి సమగ్రమైన న్యాయ వ్యవహారాల కమిషన్ అవసరమని సీపీఐ(ఎం) సభ్యుడు బిఆర్ భట్టాచార్య తెచ్చిన బిల్లు చర్చకే నోచలేదు. న్యాయవ్యవస్థ, ప్రభుత్వం, చట్ట సభలు, బార్ ప్రాతినిధ్యంతో దాన్ని ఏర్పాటు చేయాలని ఆ పార్టీ ఎన్నికల ప్రణాళికలోనూ సూచించింది. ఇందుకు భిన్నంగా మోడీ సర్కారు తనకు లోబడివుండే న్యాయ వ్యవస్థ కోరుకుంటుంది.ప్రస్తుతం సీజేఐ కాబోతున్న సంజీవ్ ఖన్నా మేనమామ మాజీ సిజెఐ హెచ్‌ఆర్ ఖన్నా ఎమర్జన్సీలోనూ ధైర్యంగా నిలబడటమే గాక పదవికి కూడా రాజీనామా చేశారు. అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి జైల్‌సింగ్‌పై ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగానూ పోటీ చేశారు. జస్టిస్ విఆర్‌కృష్ణయ్యర్, చిన్నపరెడ్డి వంటి వారు ఆ విషయంలో చెప్పుకోదగిన పాత్ర నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ విధమైన స్వతంత్ర స్ఫూర్తిని ఊహించగలమా?అనేక వివాదాలకు అవకాశమిచ్చిన మాజీ సిజెఐ ఖేర్ వుండగా ఒకసారి మోడీ 'ఎవరి పరిధిలో వారుండాలి' అని వ్యాఖ్యానిస్తే 'మా హద్దులు మాకు తెలుసు' అని ఆయన వినయంగా ప్రతిస్పందించారు. రాజ్యాంగపరంగా స్వతంత్ర ప్రతిపత్తి జవాబుదారీతనం కలిగివుండాల్సిన న్యాయవ్యవస్థను ఆ స్ఫూర్తికి విరుద్ధంగా ఉపయోగించుకోవాలనుకోవడం అప్రజాస్వామికం. ఈ కాలంలో కొందరు న్యాయమూర్తులపై అవినీతి ఆరోపణలు, మతతత్వ వ్యాఖ్యలు కూడా పెద్దసవాలుగా మారాయి. తీర్పుల ఆలస్యం, అవినీతి పెద్ద సమస్యలుగా వున్నాయని జస్టిస్ గవాయ్ ఈ మధ్యనే వ్యాఖ్యానించారు. అయితే ఆ విషయంలో జరగాల్సిన పోరాటం చాలా వుంది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'తో సహా రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే సవాలు చేసే నిర్ణయాలు, మతతత్వ నిరంకుశ పోకడలు పెచ్చరిల్లుతున్న సమయంలో న్యాయ వ్యవస్థ సమగ్ర ప్రక్షాళన కూడా ప్రాధాన్యత సంతరించుకుంటున్నది.

> అయోధ్య తీర్పు, శబరిమల వివాదం, కాశ్మీర్ 370 అధికరణం ప్రతిపత్తి, పౌరసత్వ సవరణ చట్టం, ఇవిఎంలు, ఎన్నికల బాండ్లు ఇంకా అనేక అంశాల్లో అత్యున్నత న్యాయస్థానం తీరు అసంతృప్తి మిగిల్చింది.రాజకీయ నేతలు,మీడియా ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, ఆఖరుకు ముఖ్యమంత్రుల వంటివారిపై కేసులలోనూ కోర్టులు భిన్న ప్రమాణాలు పాటించడం ప్రశ్నార్థకమైంది. మాజీ సీజేఐలు, ఇతర న్యాయమూర్తులు కూడా విమర్శలను బేఖాతరు చేసి పదవులలో పునరావసం పొందారు. బలమైన కార్యనిర్వాహక వర్గం(ఎగ్జిక్యూటివ్)వుంటే న్యాయవ్యవస్థ గట్టి వైఖరి తీసుకోవడానికి కాస్త తటపటాయిస్తుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ స్వయంగా అన్నారు.

'దాతృత్వం' పై భ్రమలు వద్దు



రంగనాయకమ్మ

ఈ వ్యాసాలను నిన్నా, మొన్నా చదివిన వాళ్ళల్లో కొందరు, ఫేస్ బుక్కుల్లోనూ, వాట్సాప్ గ్రూపుల్లోనూ, ఒక వాదన చేస్తున్నారని తెలిసింది. "రతన్‌టాటా, పెట్టుబడిదారుడే. అయినప్పటికీ ఉదారంగా విరాళాలు ఇస్తున్నాడు గదా? అదే, అదానీ, అంబానీ వంటి ఇతర పెద్ద పెట్టుబడిదారులు ఏమిస్తున్నారూ? అలాంటప్పుడు, టాటా దాతృత్వం మీద విమర్శ ఎందుకు?"అని ప్రశ్న! టాటాయే కాకుండా, ఇతర పెట్టుబడిదారులు కూడా వాళ్ళ లెక్కల ప్రకారం, వాళ్ళు ఇస్తారు. లేదా ఇవ్వరు. అయితే? రెండేళ్ళ కిందట అదానీ, తన 60వ జన్మ దినం సందర్భంగా 60 వేల కోట్లు రకరకాల దాతృత్వ కార్యాలకి ఇచ్చినట్టు వ్యాపార పత్రికల కథనం! దేశంలో వున్న ఇతర పెద్ద పెట్టుబడిదారులకి కూడా దాతృత్వ సంస్థలు వున్నాయి, 'అదానీ ఫౌండేషన్' అనీ, 'రిలయన్స్ ఫౌండేషన్'అనీ, బిల్ గేట్ ఫౌండేషన్' అనీ! (ప్రపంచ ఆరోగ్య సంస్థకి అందే విరాళాలలో, 88శాతం, ఈ బిల్ గేట్ దాతృత్వ సంస్థనించే వస్తుందట! అయితే?) అయినా, ఇక్కడ ఎవడు ఎంత పెద్ద మొత్తాల్లో దానాలు చేస్తున్నాడో, చెయ్యడం లేదో అనికాదు. ఒకవేళ టాటా లాగే, మిగతా వాళ్ళు కూడా అంతే పెద్ద మొత్తంలో దానాలు చేస్తారనుకున్నా, అది శ్రామికవర్గానికి కావలసింది? ఒకడు ఎక్కువా, ఇంకోడు తక్కువా దానాలు చేసినా, 'శ్రమ దోపిడీ' అనే సమస్య తీరుతుందా? అలాంటి దాన ధర్మాలు, శ్రామిక జనాల్ని భ్రమల్లో ముంచడానికి తప్ప ఎందుకు పనికొస్తాయి?ఆ భ్రమలు శ్రామికులకు వర్గ చైతన్యం ఏర్పడకుండా అడ్డుకుంటాయి. ఈ వాదన ప్రమాదకరం. దేశంలో వున్న పెద్ద పెద్ద పెట్టుబడిదారులందరూ, వాళ్ళ లాభాల్లో 60 శాతం దానంగా ఇస్తే, శ్రమ దోపిడీ పోతుందా? 'పేదరికం పోతుంది' అని పెద్ద పెద్ద ఫేసుబుక్కు మేధావులూ, యూనివర్శిటీ ప్రొఫెసర్లూ, పత్రికల్లో రాస్తూ వుంటే, ఏమనాలి? 'చూడండి శ్రామిక జనులారా! టాటా ఎంత దయార్ద్ర హృదయుడో చూడండి! అదానీ, అంబానీలు చూశారా, ఎంత తక్కువ శాతం ఇస్తున్నారో!"- అని శ్రామిక జనాలని పెట్టుబడిదారీ దాతలకు భక్తులుగా మారుస్తారా?ఇదా జనాలకి నేర్పవలిసింది? దోపిడీదారుల మధ్య తేడాల గురించి కాదు. పెట్టుబడిదారులు ఇచ్చే విరాళాలుగానీ, ఆ వర్గ ప్రయోజనాల కోసం పనిచేసే ప్రభుత్వాలు ఇచ్చే 'ఉచితాలు'గానీ, తీసుకోవద్దని చెప్పడం లేదు. కానీ, వాటివల్ల ఏర్పడే భ్రమల్లో పడకూడదని చెప్పితీరాలి! బిచ్చగాడికి గుప్పెడు బిచ్చం పడేస్తే? ఆ పూట బిచ్చం! రెండో పూట బిచ్చం! మూడో పూట బిచ్చం! అదా బిచ్చగాడికి రక్షణ? మరి, అతడూ మానవుడే! ఒకప్పుడు కష్టించిన కార్మికుడే! బిచ్చం గతి వచ్చింది! అతడికి 'విముక్తి'ఎలాగ?అనేదే కీలక ప్రశ్న.



(ముగింపు)

భం..భం..అఘోరా!





వాణి చాలా కంగారుగా ఉంది! ఇల్లంతా వెతుకుతున్నది. అయినా లాభం లేదు. ఆఫీసుకు తయారవుతున్న మురళి వద్దకు వెళ్లింది.

"ఏమండీ! నానిగాడు కనబడటం లేదు! స్కూలుకి టైము అవుతుంది! ఎక్కడికి వెళ్లాడు!" అని అడిగింది.

"స్కూలుకి దుమ్మా కొట్టాలని ప్లాన్ వేసుంటాడు! నేను పట్టుకొస్తానుండు" అంటూ మురళి నానిగాడి రూములోకి వచ్చాడు. అక్కడ నానిగాడు లేడు! వెంటనే బయటికి వచ్చాడు! మిద్దెపైకి వెళ్లి చూశాడు. అక్కడా కనబడ లేదు. మురళికి కూడా కంగారు మొదలైంది! నానిగాడు ఆడుకునే చోట్లలో, దాక్కునే ప్రదేశాల్లో అంతటా వెతికారు. కానీ ఉపయోగం లేదు.

ఇంతలో ఇంటిగేటు ముందు అలికిడైంది. వాణి, మురళీ ఆదుర్దాగా బయటికి వచ్చి చూశారు! మీడియా వ్యాన్లు ఒకటి తర్వాత మరొకటి వస్తున్నాయి! ఆ వ్యాన్లతో మనకేమిటి అనుకొని ఇంట్లోకి వచ్చి మళ్లీ నానిగాడిని వెతకటం మొదలెట్టారు. కానీ మీడియా కార్లన్నీ మురళి వాళ్లింటి ముందే ఆగాయి! భార్యాభర్తలు ఆశ్చర్యపోయి చూస్తుండగా అన్ని ఛానళ్ల వాళ్లు వచ్చి, కెమెరాలు వాటి స్టాండ్లు సెట్ చేసుకుంటున్నారు.

"మా ఇంటికి ఎందుకొచ్చారు?" అన్నాడు మురళి గొంతు పెగల్చుకుని.

"ముందు మీరు పక్కకి తప్పుకోండి!" అంటూ కెమెరాలు సిద్ధం చేసుకుంటున్నారు మీడియా వారు. ఆంకర్లు కూడా మైకులు చెక్ చేసుకుని సిద్ధంగా ఉన్నారు.

"అసలు ఏంటి ఇదంతా! మా ఇంట్లో మీడియాలో చూపేంత ఏం ఉంది?" అడిగింది వాణి ఆందోళనగా.

"మీ ఇంట్లో అఘోరీ బాబా ఉన్నాడంటా!" మాకు సమాచారం వచ్చింది". అన్నారొకరు.

"అదిగో అఘోరి బాబా వచ్చాడు...! అని ఎవరో అంటుండగానే మురళి ఇంట్లోంచి ఒక అఘోరి వచ్చాడు. అతనికి పదేండ్లు ఉంటాయి. ఒళ్లంతా బూడిద పూసుకుని ఉన్నాడు. మెడనుండి మోకాళ్ల దాకా పెద్దపెద్ద రుద్రాక్షలతో చేసిన మాలలు వేసుకున్నాడు. నుదిట మొత్తం ఎర్రటి కుంకుమ దిద్దుకున్నాడు. ఒక చేతిలో జపమాల, మరో చేతిలో త్రిశూలం పట్టుకున్నాడు. కెమెరాల ముందుకు వచ్చి నిలుచున్నాడు. అఘోరిని చూడగానే కెమెరామెన్లు, ఆంకర్లు సాగిలబడి దండాలు పెట్టారు. మురళి, వాణి కూడా భక్తితో నమస్కరించారు. కానీ వారికంతా గందరగోళంగా ఉంది. ఉన్నట్టుండి ఈ అఘోరి తమ ఇంట్లో నుండి ఎలా ఊడిపడ్డాడో అర్థం కావటం లేదు.

"ఏమండీ ఈ అఘోరి మనింటికి ఎప్పుడొచ్చాడు. నాకైతే చెప్పనేలేదు!" భర్త చెవిలో వాణి నిష్ఠూరమాడింది.

"ష్! గట్టిగా మాట్లాడకు అఘోరీ, నాగసాధువులు సూక్ష్మ శరీరాన్ని ధరించి ఎక్కడికైనా వెళ్లగలరు.అలాగే మనింటికి కూడా వచ్చి ఉండవచ్చు!" భార్య చెవిలో గుసగుసలాడాడు మురళి.

"మనింటి నుండి ఇంకా ఎక్కడికైనా వెళతాడా? ఇంకా సూక్ష్మరూపంలో నుండి పూర్తి రూపంలోకి రాలేదు?" చిన్న అఘోరిని చూస్తూ అడిగింది వాణి.

ఏమో నాకేం తెలుసు? ఎక్కువగా మాట్లాడకు ముందు దండం పెట్టుకో! అఘోరికి కోపం వస్తే అంతమై పోతాం!" అన్నాడు మురళి భయం భయంగా చెతులెత్తి మొక్కుతూ.

ఇంక ఆంకర్ల ప్రశ్నల పరంపర మొదలైంది. అన్ని ఛానెళ్లు లైవ్ పెట్టాయి.

"స్వామి ఎక్కడి నుండి వచ్చారు!"ఆంకర్ ప్రశ్న

"శ్మశానం నుండి!" అఘోరీ జవాబు

"తర్వాత ఎక్కడికి వెళ్తారు?"మరో ఆంకర్ ప్రశ్న

"పిచ్చి ప్రశ్న, ఎక్కడికైనా వెళ్తాను!" అఘోరి జవాబు.

"మీ పేరు ఏమిటి స్వామీ?" ఆంకర్ ప్రశ్న

"భం! భం! అఘోరా!" అఘోరా జవాబు.

"ఇంతకూ ఎందుకొచ్చారు స్వామీ?"

"మన దేశంలో సనాతన ధర్మాన్ని కాపాడటానికి"

"సనాతన ధర్మానికి ఏం ప్రమాదం వచ్చింది స్వామీ?

"చాలా పెద్ద ప్రమాదమే వచ్చింది! మొత్తం ధర్మమే డేంజర్లో పడింది! అందుకే వచ్చాము."

"శ్మశానం ఎందుకెళ్లారు స్వామీ?"

"అదేం ప్రశ్న! అక్కడ కాలిన శవాలు భుజించటానికి వెళతాం!"

"శవం కాలుతుంటే, మీరు ఆ శవాన్ని తింటుంటే, వారి బంధుమిత్రులు మిమ్మల్ని ఏమీ అనరా?" మీ చేతులు, నోరు కాలవా"!

"మూర్ఖురాలా! మేము సూక్ష్మ శరీరం దాల్చి శవాన్ని తింటాం! అందుకే మేం ఎవరికీ కనబడం! మా చేతులు, నోరు కూడా కాలవు!"

అందరూ ఆ ప్రశ్న అడిగిన మూర్ఖురాలి వంక వింతగా చూశారు. దాంతో ఆ మూర్ఖురాలు టపా,టపా చెంపలు వేసుకుంది. ఆ ప్రశ్న విన్నందుకు మిగిలిన వారంతా చెంపలు వేసుకున్నారు. కొందరు గుంజీలు తీశారు

ఇదంతా చూసి, మురళీ, వాణి కూడా చెంపలు వేసుకుని గుంజీలు తీశారు!

"ఈ పట్టణంలో ఎన్ని పెద్దగుళ్లూ, బిల్డింగులూ ఉండగా మీరు ఈ ఇంటికి ఎందుకొచ్చారు స్వామీ?"

"సనాతన ధర్మాన్ని కాపాడటానికి!"

అఘోరి సమాధానం విని కొందరు వాణి, మురళీలను హీనంగా చూశారు.

"సనాతన ధన్మానికి తాము ఏం ద్రోహం చేశామో భార్యా భర్తలకు అర్థం కాలేదు. పైగా తమ నానిగాడికి రోజు సనాతన ధర్మం గొప్పతనం గురించి చెబుతునే ఉంటిమి గదా!" అనుకున్నారు.

"ఉప ముఖ్యమంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి కూడా నిరంతరం సనాతన ధర్మాన్ని కాపాడేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నారు! ఇప్పుడు సనాతన ధర్మాన్ని కాపాడటానికి అఘోరి కూడా వచ్చారు! ఇందంతా చూస్తుంటే సనాతనధర్మం ఎంత ప్రమాదంలో ఉందో, ప్రేక్షకులు అర్థం చేసుకోండి! మన సనాతన ధర్మాన్ని కాపాడండి! అంటూ ఆంకర్ కన్నీళ్లు తుడుచుకున్నాడు!

"సనాతన ధర్మాన్ని కాపాడటానికి ఏం చేయాలో సెలవివ్వండి స్వామీ!" అన్నాడొక యాంకర్ కడుభక్తితో...

"మీరంతా అఘోరీలుగా మారండి!" అన్నాడు అఘోరి.

అందరూ అదిరిపడ్డారు!

"ఏమిటి స్వామి మీరు చెబుతున్నదీ!" అని అడిగారు.

"అవును మీరు కూడా అఘోరీలుగా మారండి! అప్పుడే సనాతన ధర్మం నిలబడుతుంది!" అన్నాడు అఘోరి.

అందరూ కిమ్మనకుండా ఉండిపోయారు.

"స్వామీ మీకు బోలెడు శక్తులు ఉంటాయి గదా! పొద్దుటి నుండీ మా నానిగాడు కనబడటం లేదు! ఎక్కడున్నాడో అంజనం వేయండి స్వామీ!" అంటూ అఘోరి ముందు మురళీ, వాణి మోకరిల్లారు!

"ఆ అఘోరీనే మీ నానిగాడు". అంటూ వెనకనుండి విన్పించింది ఒక గొంతు.

మురళి, వాణి ఆశ్చర్యంగా వెనక్కి తిరిగి చూశారు.

నానిగాడి స్కూలు టీచర్ లక్ష్మి ఉందక్కడ. లక్ష్మీ టీచర్‌ను చూడగానే అఘోరి అలియాస్ నానిగాడు త్రిశూలం కిందపడేసి ఒంటికున్న బూడిద తుడుచుకుంటూ ఇంట్లోకి దౌడుతీశాడు. అఘోరి అలియాస్ నానిగాడు ఇంట్లోకి పరుగు పెట్టగానే లైవ్ ఆపేసి కెమెరాలు బందు చేశారు.

"అప్పుడు కాదు! ఇప్పుడు పెట్టండి లైవ్! పదేండ్ల కుర్రవాడు ఒంటికి బూడిద పూసుకుని వస్తే అఘోరి అయిపోతాడా? అఘోరాకు ఇంత పబ్లిసిటీ ఇస్తారా? ఇంతగా సాగిపడి మొక్కటానికి సిగ్గుగా లేదా? అఘోరీలు మనిషి మాంసం తింటుంటే గొప్పగా చూపుతారా? మనిషి మాంసం తినే అఘోరీలు గొప్పవారు అయినపుడు. మాంసాహారం తినేవారు సనాతన ధర్మాన్ని చెడగొట్టే వారు ఎందుకవుతారు? మనిషి మాంసం తినేవాడు నాగరికత తెలియనివాడు! అలాంటిది మహోన్నత విషయం అన్నట్టు, ఆచరించదగ్గదీ అన్నట్టు చూపుతారా?" తీవ్రంగా ప్రశ్నించింది లక్ష్మి టీచర్.

"మా నానిగాడు, అఘోరీ అయ్యాడా! " ఏడుస్తూ అడిగారు మురళి, వాణి.

"ఇంకా అఘోరి అవలేదు! కానీ, కావాలన్న కోర్కె బలంగా ఏర్పడింది! మీరు ఇంట్లో సనాతన ధర్మం బోధించటం వల్ల, ఇంకా ఈ ఛానళ్లు అఘోరీలను స్టార్లలాగా చూపటం వల్ల, పెద్దయ్యాక డాక్టరై భవిష్యత్‌లో మనుషుల ప్రాణాలు కాపాడాల్సిన వాడికి, మనుషుల్నే పీక్కుతినాలని కోర్కె కలిగిందంటే, దానికి మీరంతా బాధ్యులే! నిన్న నానిగాడి స్కూలు బ్యాగు చెక్‌చేస్తే అందులో చిన్న ఎముకలు కనబడ్డాయి. అఘోరీలు అంటే వాడికిష్టం అని చెప్పుకుంటున్నాడు! ఇప్పటికైనా మీరంతా బాధ్యతతో మెలగండి!" అన్నది లక్ష్మీ టీచర్.

> "అప్పుడు కాదు! ఇపుడు పెట్టండి లైవ్! ఐదేండ్ల కుర్రవాడు ఒంటికి బూడిద పూసుకుని వస్తే అఘోరి అయి పోతాడా? అఘోరాకు ఇంత పబ్లిసిటీ ఇస్తారా? ఇంతగా సాగిపడి మొక్కటానికి సిగ్గుగా లేదా? అఘోరీలు మనిషి మాంసం తింటుంటే గొప్పగా చూపుతారా? మనిషి మాంసం తినే అఘోరీలు గొప్పవారు అయినపుడు. మాంసాహారం తినేవారు సనాతన ధర్మాన్ని చెడగొట్టేవారు ఎందుకవుతారు? మనిషి మాంసం తినేవాడు నాగరికత తెలియనివాడు! అలాంటిది మహోన్నత విషయం అన్నట్టు, ఆచరించదగ్గదీ అన్నట్టు చూపుతారా?" తీవ్రంగా ప్రశ్నించింది లక్ష్మి టీచర్.

- ఉషాకిరణ్



ఇంజినీరింగ్ కాలేజీల్లో డొనేషన్లకు అడ్డుకట్టవేయాలి

- విశ్వవిద్యాలయాల్లో సమస్యలను పరిష్కరించాలి
- డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ కౌన్సెలింగ్ జరపాలి
- నూతన విద్యావిధానాన్ని అమలు చేయొద్దు : ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ, వాటిని భర్తీ చేయాలని కోరింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డిని శనివారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు కలిసి వినతిపత్రం సమర్పించారు. విశ్వవిద్యాలయాల్లో సుమారు ఐదు వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత నియామకాలను చేపట్టలేదని పేర్కొన్నారు. ప్రొఫెసర్లు లేనందున కొన్ని కోర్సులను మూసివేసే పరిస్థితి వచ్చిందని వివరించారు. రెగ్యులర్ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా మార్చి విద్యార్థుల నుంచి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చి విద్యార్థులపై భారం వేయొద్దని కోరారు. రాష్ట్రంలో నూతన విద్యావిధానం అమలు చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దానివల్ల పేద విద్యార్థులకు చదువు అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో డొనేషన్లకు అడ్డుకట్ట వేయాలని కోరారు. డిగ్రీ సీట్లు పొందని విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోకుండా దోస్త్ ప్రత్యేక కౌన్సెలింగ్‌ను నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీల్లో అక్రమంగా లక్షలాది రూపాయలు డొనేషన్ల రూపంలో కాలేజీ యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. వాటిని ప్రభుత్వం నియంత్రించడం లేదనీ, ప్రత్యేక చట్టం తెచ్చి బీ కేటగిరీ అడ్మిషన్లను ఆన్‌లైన్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రయివేటు కాలేజీలు, ప్రయివేటు విశ్వవిద్యాలయాలు అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయనీ, వాటిని నియంత్రించాలని తెలిపారు. విద్యారంగానికి మోడల్‌గా తెలంగాణను ఉంచేలా ఉన్నత విద్యామండలి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రజనీకాంత్, సహాయ కార్యదర్శి డి కిరణ్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఎస్ఎఫ్ఐ నిరసన

నవతెలంగాణ- విలేకరులు



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో శనివారం ధర్నాలు చేశారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి.. ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. మహమ్మదాబాద్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం ఇచ్చారు. బాలానగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ తీశారు. ఆ తర్వాత ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. రాజాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోకి వినతిపత్రం ఇచ్చారు. గండీడ్ మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు బైటాయించారు. స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట తహసీల్దార్ ఎదుట ధర్నా చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట, మానకొండూర్, సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లో నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు.

స్కిల్స్ వర్సిటీకి మెఘా సంస్థ రూ.200 కోట్ల విరాళం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ విశ్వవిద్యాలయం భవన నిర్మాణానికి మెఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ ముందుకొచ్చింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధుల నుంచి రూ.200 కోట్లు విరాళంగా కేటాయించింది. వాటితో వర్సిటీ ప్రాంగణంలో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను ఆ సంస్థ స్వీకరించింది. స్కిల్స్ వర్సిటీకి ఇటీవల అదానీ సంస్థ రూ.వంద కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులుండేలా స్కిల్స్ వర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మెఘా సంస్థ ముందుకొచ్చింది. శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మెఘా సంస్థ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలో ఆ సంస్థ ప్రతినిధుల బృందం భేటీ అయ్యింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ వర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు మెఘా సంస్థ ప్రభుత్వంతో చర్చలు జరిపింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ వర్సిటీ ప్రాంగణ నిర్మాణం చేపడతామని ప్రకటించింది. వర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వర్సిటీ వైస్ చాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలంలో మీర్‌ఖాన్‌పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టులోనే వర్సిటీ నిర్మాణానికి భూమి పూజ చేసిన విషయం తెలిసిందే. అక్కడ అధునాతన బోధన సదుపాయాలతోపాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా ప్రాంగణ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాంగణ నిర్మాణానికి మెఘా సంస్థ ముందుకొచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్‌షాపులు, తరగతి గదులతోపాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మెఘా సంస్థ ఎండీ కృష్ణారెడ్డి వివరించారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన వర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారంరోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. వచ్చేనెల ఎనిమిదో తేదీ నుంచి వర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం తరఫున అందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

ఎల్ఐసీ, జీఐసీల నిర్వీర్యానికి కుట్ర

- ప్రయివేటు బీమా సంస్థలకే ప్రయోజనం : ఐఆర్డీఏ పేరుతో ఏజెంట్ల నిబంధనల మార్పుపై శ్రీకాంత్ మిశ్రా
- ఐసీఈయూ హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల 23వ సంయుక్త సమావేశం ప్రారంభం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ రంగ బీమా సంస్థలు ఎల్ఐసీ, జీఐసీలను నిర్వీర్యం చేసే ఉద్దేశంతో ఐఆర్డీఏ పేరుతో ఏజెంట్ల నిబంధనలను మార్చడం ద్వారా కేంద్ర ప్రభుత్వం గందరగోళం సృష్టిస్తున్నదని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా విమర్శించారు. ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల 23వ సంయుక్త మహాసభలు శనివారం ఉదయం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. 26, 27వ తేదీల్లో జరిగే ఈ మహాసభల ప్రారంభ సూచకంగా సుందరయ్య పార్క్‌లో ఉద్యోగ కళాకారుల విప్లవ గీతాలు, నినాదాల మధ్య సంఘం హైదరాబాద్ డివిజన్ అధ్యక్షులు ఎల్ మద్దిలేటి అరుణ పతాకం ఆవిష్కరిం చారు. అనంతరం సభ్యులు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మిశ్రా మాట్లాడుతూ మరోవైపు ప్రయివేటు బీమా సంస్థలకు ప్రయోజనం చేకూర్చే పలు నిర్ణయాలు తీసుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దురుద్దేశపూరిత చర్యలను ఏజెంట్లు, ఉద్యోగులే కాక పాలసీదారులు, సామాన్య ప్రజలందరూ సమైక్యంగా వ్యతిరేకించాలని సూచించారు. ఈ మహాసభ లో వీటి విషయంపై చర్చించి, సరైన నిర్ణయాలు తీసుకోవాలని ఆకాంక్షించారు. గత ఏడు దశాబ్దాలకు పైగా ఏఐఐఈఏ సంఘం ప్రభుత్వ రంగ బీమా సంస్థలను బలోపేతం చేసే దిశగా, విశాల కార్మిక, కర్షక ఐక్యత ద్వారా, సామాన్య ప్రజలను చైతన్య వంతం చేసే పోరాటాలకు సంపూర్ణ మద్దతునిస్తూ ముందుకు వెళ్తున్నదని తెలిపారు. మరింత ఐక్యత, పోరాట పటిమతో భవిష్యత్తులో సంఘం చేయబోయే పోరాటాలకు ఈ మహాసభలు దిక్సూచిగా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన పెన్షన్ విధానంలో ఉన్న లోప భూయిష్టతను కార్మికులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించటంతో అధికారంలో ఉన్న బీజేపీ ఇటీవల యూనివర్సల్ పెన్షన్ విధానాన్ని ప్రకటించిందనీ, ఇందులోనూ కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదని, పాత పెన్షన్ విధానాన్ని అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకరణ విధానాలతో ప్రభుత్వరంగ సంస్థలను వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నదని చెప్పారు. ఈ చర్యలు దేశానికే గొడ్డలిపెట్టు లాంటివనీ, సామాజికంగా వెనుకబడిన వారందరికీ చేయూతనిచ్చే ప్రభుత్వరంగ అభివృద్ధి, సంక్షేమ రాజ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్లా లన్నారు. ప్రభుత్వ దృష్టిని మళ్లించేందుకు వివిధ రకాల విద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.లఈ సంద ర్భంగా హైదరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.తిరుపతయ్య మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థలు ముఖ్యంగా బీమా, బ్యాంకులు తదితర ఆర్థిక సంస్థలను నిర్వీర్యం చేసే దిశలో పాలకుల కుట్ర పూరిత విధానాలను తిప్పికొట్టాలని సూచించారు. కొద్ది మంది కార్పొరేట్ సంస్థలకు లబ్ది చేకూరే విధంగా జరుగుతున్న పరిణామాలతో సామాన్యులకు తెలిపే కార్యక్రమాలపై మహాసభ లో చర్చిస్తు న్నట్టు తెలిపారు. మహాసభ కు హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల అధ్యక్షులు ఎల్ మద్దిలేటి, ఎన్..గుణశేఖర్ అధ్యక్షత వహించారు. కార్యక్ర మంలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియే షన్ జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, జాతీయ కోశాధికారి బీ.ఎస్.రవి, సహాయ కోశాధికారి కె.ఎస్. రాజశేఖర్, జోనల్ అధ్యక్షులు పి.సతీష్, ఉపాధ్యక్షులు పి సుజాత, ప్రధాన కార్యదర్శి టీ.వి.ఎస్.ఎస్. రవీంద్రనాథ్, కోశాధికారి ఆర్.శ్రీనివాసన్, సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి డీ.ఎస్.రఘు, ఐసీఇయూ హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు జాన్సీ, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వి.మైథిలి తదితరులు పాల్గొన్నారు. జోనల్, డివిజనల్ ఆఫీసులతోపాటు రెండు డివిజన్లకు చెందిన 45 బ్రాంచీల నుండి దాదాపు 600 మందికిపైగా ఉద్యోగులు, ఇతర సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ మహాసభల ప్రతినిధుల సమావేశాలు ఆదివారమూ కొనసాగనున్నాయి.

'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అమల్లో సాధ్యం కాదు

- భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పదనం : మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కే నాగేశ్వర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



ఒకేదేశం-ఒకే ఎన్నిక విధానం అమల్లో సాధ్యం కాదని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కే నాగేశ్వర్ అన్నారు. ఈ విధానం రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలోని కమిటీ నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందనీ, దానిలో దేశంలో ఐదేండ్లలో రెండుసార్లు ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించారని తెలిపారు. అయితే దీనికోసం 15 రాజ్యాంగ సవరణల్ని కమిటీ ప్రతిపాదించిందన్నారు. రాజ్యాంగమార్పుకు లోక్‌సభలో రెండింట మూడొంతుల మెజార్టీ (362 మంది సభ్యులు) ఉండాలనీ, కానీ ఇప్పుడున్న మోడీ సర్కారుకు ఆ మెజారిటీ లేదనీ, దేశంలోని అసెంబ్లీల్లోనూ 50 శాతం మద్దతు అవసరమన్నారు. కేవలం రూ.5వేల కోట్లు ఆదా అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్య కాదని వివరించారు. ప్లానెట్ ఫైనాన్స్ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారంనాడిక్కడి ఫ్యాప్సీ భవన్ కేఎల్ఎన్ ఆడిటోరియంలో 'ఒకేదేశం-ఒకే ఎన్నిక' అంశంపై ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ల మొత్తం దాదాపు రూ.90 లక్షల కోట్లు ఉంటుందనీ, ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97 కోట్ల మంది ఉన్నారనీ, ఐదేండ్లకోసారి విడతలవారీగా జరిగే ఎన్నికల కోసం దాదాపు రూ.10వేల కోట్లు ఖర్చవుతున్నదని వివరించారు. ఈ విధంగా లెక్కిస్తే ఒక్క ఓటరుపై కేవలం రూ.20 మాత్రమే ఖర్చవుతున్నదని విశ్లేషించారు. రాజకీయపార్టీలు చేసే ఖర్చు ప్రజలకు పున్నపంపిణీ జరుగుతున్నదనీ, దీనివల్ల అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. దీన్ని ఖర్చుగా ఎలా భావిస్తామని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం విధించే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎమ్‌సీసీ) వల్ల ప్రభుత్వాలకు ప్రత్యేకంగా ఎలాంటి ఇబ్బందులు లేవనీ, ఎమ్‌సీసీ కేవలం కొత్త పథకాల ప్రకటనలు, అమలుకు మాత్రమే వర్తిస్తాయనీ విశ్లేషించారు. రాజకీయపార్టీలు తమకు అనుకూలంగా ఎన్నికల ప్రక్రియను మార్చుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయనీ, ఒకేదేశం-ఒకే ఎన్నిక నినాదం కూడా అలాంటిదేనని స్పష్టం చేశారు. ఐదేండ్లలోపు రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు కూలిపోతే, ఏం చేస్తారని ప్రశ్నించారు. గవర్నర్లు, స్పెషలాఫీసర్ల పాలనను దేశ ప్రజలు అంగీకరించబోరని చెప్పారు. ఒకేదేశం-ఒకే ఎన్నికలో పలు రాష్ట్రాల్లో ఏ రాజకీయపార్టీకీ మెజారిటీ రాకుంటే ప్రభుత్వాలను ఎలా ఏర్పాటు చేయాలని అడిగారు. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ఏం చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా రాసిఉందనీ, దాన్ని అమలు చేస్తేచాలన్నారు. జమిలీ ఎన్నికల నిర్వహణ అంతిమంగా నియంతృత్వానికి దారితీస్తుందనీ, దీనికి పలు ఉదాహరణలు ఉన్నాయని వివరించారు. కార్యక్రమానికి ప్లానెట్ ఫైనాన్స్ బిజినెస్ స్కూల్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. అనంతరం సభికులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రొఫెసర్ నాగేశ్వర్ సమాధానాలు చెప్పారు.



సతీష్ కుటుంబాన్ని ఆదుకుంటాం

- ఆయన మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ- కోస్గి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ మృతి పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సతీష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సతీష్ తల్లిదండ్రులు, భార్యాపిల్లలతోపాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ఇద్దరు కుమారులు వీరేష్, ఆదిత్య ఉన్నత చదువులకు సాయం చేయాలని సీఎంను కోరగా.. అందుకు సానుకూలంగా స్పందించారు. జాతీయస్థాయిలో వాలీబాల్ పోటీలో ఆడిన తనకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశం ఇప్పించాలని సతీష్ తమ్ముడు మణికంఠ సీఎంకు రెజ్యూమ్ అందించారు. పరిశీలించాలని ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిని సీఎం ఆదేశించారు. సతీష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు. అనంతరం హెలికాప్టర్లో వికారాబాద్ జిల్లాలోని రేగడి మైలారంలో కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లారు.

సీఎం వెంట మక్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమానరుల, జోగులాంబ గద్వాల జోన్ -7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మెన్ వార్ల విజయకుమార్, మద్దూరు జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.

కొడంగల్ నుంచే

కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు షురూ

కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ సర్కారుపై సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ నుంచే తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నర్మద శనివారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో కేటీఆర్ నివాసంలో ఆయన సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. వారితోపాటు కొడంగల్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు వంద మంది ఇవాళ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమీషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టు చేపట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలని కోరారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అనేక వర్గాల ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టుడుకుతుంటే... మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. పదేండ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందనీ, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని ధ్వజమెత్తారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు మూటలు నింపుకునే పనిలో మునిగి తేలుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందనీ, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను మట్టికరిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికకు 'ప్రత్యేక యాప్'

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికకు 'ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి, రెండు మార్పు చేర్పులను సూచించారు. కొన్ని మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇందుకు కావలిసిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యేవరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వాడుకోవాలని సూచించారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమనీ, దీనిని దృష్టిలో పెట్టుకుని అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు.

దండుపాళ్యం ముఠాలా తయారైంది

బీఆర్ఎస్ సోషల్‌మీడియాపై జగ్గారెడ్డి ఫైర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం ముఠాలాగా తయారైందని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అమెరికా, సింగపూర్ నుంచి సోషల్ మీడియా నడపడం కాదని...దమ్ముంటే ధైర్యంగా ముందుకు రావాలని సవాల్ విసిరారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సమస్యలపై పోరాడితే తప్పులేదనీ, కానీ వ్యక్తిగత అంశాలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోల్ చేస్తోందని విమర్శించారు. సీఎం అనని వి అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీశ్‌రావుకు పిచ్చిపట్టిందని ఆరోపించారు. 'తేడా వస్తే తాట తీస్తా. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి ఫైటర్స్. బీఆర్ఎస్ నేతలు ఇలానే వ్యవహరిస్తే మా సోషల్ మీడియాను రంగంలోకి దింపుతాం. కేటీఆర్ డబుల్ లచ్చా. చిట్టి నాయుడు కాదు.రేవంత్ రెడ్డి గట్టి రెడ్డి. రేవంత్ రెడ్డి తన ఛాంబర్లో తొడగొడితే కేటీఆర్‌కు కాళ్ళు వణుకుతాయి. జగ్గారెడ్డి మాటే శాసనం' అని అన్నారు. సోషల్ మీడియా నడిపేది ఎవడో తెలిస్తే ఖైరతాబాద్ సెంటర్లో బట్టలిప్పి కొడతానంటూ హెచ్చరించారు. ఓ కలెక్టర్‌కు తాను ఫోన్ చేస్తే ఎత్తలేదనీ, దీంతో తనకు కోపం వచ్చి తిట్టానంటూ చెప్పారు.'బీఆర్ఎస్ హయాంలో ఇద్దరు కలెక్టర్‌లకు పది సార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు.వాళ్ళని తిట్టాను.తప్పేంటి. నేను తిట్టింది గత ప్రభుత్వంలో ఇప్పుడు కాదు' అని వివరణ ఇచ్చారు.

అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశ, నిర్బంధాన్ని వ్యతిరేకించాలి

- 29న క్యూబా ప్రజలకు సంఘీభావ ప్రదర్శనలు :సీఐటీయూ పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ, నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 29న క్యూబా ప్రజలకు అండగా రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావ ప్రదర్శనలు నిర్వహించాలని సీఐటీయూ పిలుపునిచ్చింది. ఈమేరకు శనివారం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య, ఆర్థిక దిగ్బంధానికి ముగింపు పలకాలంటూ జనరల్ కౌన్సిల్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత 63 ఏండ్లుగా అమెరికా దిగ్బంధం వల్ల క్యూబా ఆర్థికంగా 164.14 బిలియన్ డాలర్లు నష్టపోయిందని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం రీత్యా ఇది మొత్తం 1,499 ట్రిలియన్ డాలర్లు అని వివరించారు. క్యూబాలో అమెరికన్లు ప్రయాణించేందుకు ట్రంప్ కూడా అనేక అడ్డంకులను సృష్టిస్తూ కొత్త కొత్త నిబంధనలను జారీ చేశారని విమర్శించారు. ఆ నిబంధనలు ప్రస్తుతం అమెరికా అధ్యక్షులు బైడెన్ కూడా కొనసాగిస్తు న్నారని తెలిపారు. ఫలితంగా క్యూబాకు దిగుమతులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. ఆర్థిక, బ్యాంకింగ్ లావాదేవీలు, విదేశీ వాణిజ్యం, ఆదాయ వనరులు, ఎనర్జీ, క్రెడిట్ లావాదేవీలకు క్యూబాకు తీవ్ర అవరోధంగా మారాయని తెలిపారు. క్యూబా ఆరోగ్య సంరక్షణ, ఆహారం, వ్యవసాయ రంగాలకు వర్తించేలా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు, పరిమితులను అమలు చేసిందని విమర్శించారు. దీంతో ఆరోగ్య సంరక్షణలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు, ఆపరేటింగ్ రూమ్‌లో వినియోగించే విడిభాగాల, బ్లడ్ గ్యాస్ ఎనలైజర్లు, ఇమ్యునో డెఫిషియెన్సీ వ్యాధులను నిర్ధారించే మోజెంట్లు, క్యాన్సర్ చికిత్సలకు ఉపయోగించే మందులు, ఔషధాలు, విడి భాగాలు, నవజాత శిశువుల సంరక్షణకు ఉపయోగించే వస్తువులకు కొరత ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం, నూనెలు, లూబ్రికెంట్ల కొరత, ఎరువులు, పురుగు మందుల కొరత టన్నుల కొద్దీ ఉత్పత్తులను శీతలీకరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాల వల్ల ఆహారోత్పత్తి తగ్గిందని పేర్కొన్నారు. ఈ దిగ్బంధం వల్ల సహకార సంఘాలు, రైతులు వాడే యంత్రాల కోసం విడి భాగాలు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ఇతర రవాణా సాధనాలు అందుబాటులో లేక వ్యవసాయం స్తంభించిం దని తెలిపారు.

అలాగే సాగులో లేని భూమిని ఉత్పత్తికి ఉపయోగించేందుకు వాడే ముడి పదార్థాలు లేక ఇతర ఉత్పత్తులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. క్యూబా నేడు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని వివరించారు. దాదాపు మొత్తం ద్వీపంలోని 11 మిలియన్ల జనాభాలో 10 మిలియన్ల ప్రజలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ 17న దాని ప్రధాన థర్మో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్ సేవలను నిలిపివేయటంతో మొత్తం విద్యుత్ వ్యవస్థ నాశనమైందని తెలిపారు. దానికి ఇంధన సరఫరా లేకపోవడం, ఇంధన చమురుతో ఓడ రాక ఆలస్యం కావడంతో పరిస్థితి మరింత జటిలమైందని తెలిపారు. ఈ దిగ్బంధం ప్రధాన లక్ష్యం ఆకలితో క్యూబా జనాభా మరణిస్తే, ప్రజలు వారి అధికారులకు వ్యతిరేకంగా తిరగబడతారని అమెరికా ఆలోచన అని పేర్కొన్నారు. క్యూబా ప్రజలు దైనందిన జీవితాన్ని గడపటానికి నిత్యావసరాల కొరత వల్ల ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈనెల 28, 29 తేదీల్లో క్యూబాపై విధించిన క్రిమినల్ దిగ్బంధాన్ని తొలగించే తీర్మానంపై ఐక్యరాజ్యసమితి మరోసారి చర్చిస్తున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 29న జిల్లా, మండల కేంద్రాల్లో సంఘీభావ ప్రదర్శనలు జరపాలని పిలుపునిచ్చారు.



జమిలీ ఎన్నికలు అప్రజాస్వామికం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్

నవతెలంగాణ -మాగనూర్

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జమిలీ ఎన్నికల విధానం అప్రజాస్వామికమని, నియంతృత్వ ధోరణికి నిదర్శనమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్ అన్నారు. నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజులు అధ్యక్షతన 'జమిలీ ఎన్నికలు- ప్రభుత్వ విధానాలపై' శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ విధానాలు రాజ్యాంగానికి, ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధమన్నారు. రాష్ట్రాల హక్కులను హరించేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యక్ష తరహా పరిపాలన వైపు దేశాన్ని నడిపించేందుకు యత్నిస్తోందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో, నిరుద్యోగాన్ని అరికట్టడంలో, మహిళలు, బాలికలు, దళితులు, మైనార్టీలపై దాడులను నివారించడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, నాయకులు పి.ఆంజనేయులు, సిఆర్.గోవింద్‌రాజ్, భరత్ కుమార్, వి.వెంకటయ్య, ఎస్.ఆంజనేయులు, నర్సింహా, అశోక్, బాలు, నరసింహ, నయ్యుమ్, దేవప్ప ఉన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఇరు రాష్ట్రాల తాజా రాజకీయ పరిస్థితులతో పాటు రెండు రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల తీరుతెన్నులపై ఇరువురు మంత్రులు చర్చించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆర్ఆర్ఆర్, మూసీ శుద్ధీకరణపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , వాసంశెట్టి సుభాష్‌కు వివరించారు. అంధ్రప్రదేశ్‌తో అనుసంధానించే ఎన్.హెచ్-65 విషయంలో మీరు చూపిన చొరవతో ఆంధ్రా-తెలంగాణ మధ్య రవాణా పరిస్థితులు మరింత మెరుగుపడతాయని ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మంత్రి కోమటిరెడ్డికి కతజ్ఞతలు తెలిపారు.

ప్రాణహితలో ముగ్గురు యువకుల గల్లంతు

- స్నానం చేస్తుండగా ఘటన
- కొనసాగుతున్న గాలింపు చర్యలు



నవతెలంగాణ-బెజ్జూర్

ప్రాణహిత నదిలో ప్రమాదవశాత్తు ముగ్గురు గల్లంతయ్యారు. ఈ ఘటన ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని సోమిని గ్రామ సమీపంలో శనివారం జరిగింది. మార్కెట్‌లో వారాంతపు సెలవు కావడంతో బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన జహీర్ హుస్సేన్, మోయిజ్, ఇర్షద్, ఖాజీం సోమిని సమీపంలోని ప్రాణహిత నది ఎర్రబన రేవుకు వెళ్లారు. ఈత రాని ఖాజీం గోదావరిలోకి దిగలేదు. మిగతా ముగ్గురు నదిలో స్నానం చేస్తున్నారు. ఇదే క్రమంలో మడుగు ఉన్న చోటకు ఇర్షద్ వెళ్లి చేతులు కాళ్లు ఆడించడంతో జహీర్, మోయిజ్ కూడా అతని దగ్గరికి వెళ్లాడు. కొద్ది సేపటికే ఈ ముగ్గురు గల్లంతయ్యారు. ఒడ్డు మీద ఉన్న ఖాజీం అది చూసి.. తనకు ఈత రానందున ఏమీ చేయలేకపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. కుటుంబ సభ్యులతో పాటు ఆర్ఐ సంతోష్ ఘటనా స్థలానికి చేరుకొని గల్లంతైన వారి కోసం పడవల ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. స్నేహితులు తన కండ్ల ఎదుటే నదిలో గల్లంతు కావడం.. వారిని తాను కాపాడలేకపోయానని ఖాజీం విలపించాడు.

జాక్టో చైర్మెన్‌గా సదానందంగౌడ్, సెక్రెటరీ జనరల్‌గా కృష్ణుడు




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) చైర్మెన్‌గా జి సదానందంగౌడ్, సెక్రెటరీ జనరల్‌గా కె కృష్ణుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో ఎస్టీయూ భవన్‌లో జాక్టో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జాక్టో కోశాధికారిగా జి హేమచంద్రుడు, ప్రచార కార్యదర్శిగా ఎండీ అబ్దుల్లా, కోచైర్మెన్లుగా ఎం రాధాకృష్ణ, డి వెంకటేశ్వరరావు, చైతన్య, జయబాబు, అంజయ్య, అలీబాబా, గౌరవ సలహాదారులుగా ఎం పర్వత్‌రెడ్డి, ఎం చెన్నయ్య, వేణుగోపాలస్వామి, మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో మూడింటిని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని జాక్టో డిమాండ్ చేసింది. అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరింది. మండలంలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో బాధ్యతలను అప్పగించాలని సూచించింది. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలనీ, పదోన్నతులు కల్పించాలని తెలిపింది. అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. పారిశుధ్య కార్మికుల వేతనాలు అమ్మ ఆదర్శ పాఠశాల అకౌంట్‌లో జమ చేయాలని కోరింది. కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైంస్కేల్‌ను ఇవ్వాలని తెలిపింది.

కస్తూర్బా విద్యార్థినులకు అస్వస్థత

- దగ్గు, దమ్ముతో సంగారెడ్డి ఆస్పత్రిలో చికిత్స



నవతెలంగాణ-న్యాల్కల్, జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు మూడ్రోజులుగా దగ్గు, దమ్ముతో బాధపడుతున్నారు. ఒకేసారి 14 మంది దగ్గు, దమ్ము జ్వరంతో తీవ్ర అస్వస్థతకు గురికాగా.. ప్రిన్సిపాల్ వెంటనే జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో చేర్పించారు. మీనాక్షి, అశ్విని, స్వాతి, వైశాలీ ఆరోగ్యం క్షీణించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర వైద్యశాలకు తరలించినట్టు వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. రెండ్రోజుల కిందట 14 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా.. ముగ్గురు ఆరోగ్యం మెరుగవ్వడంతో ఇంటికి పంపించారు. ప్రస్తుతం భవిత, పూజ, రాణి కవిత, రాజేశ్వరి, స్వాతి, కృష్ణవేణి స్థానిక వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

గొంతు ఇన్‌ఫెక్షన్ వల్లే దగ్గు

డాక్టర్ శ్రీధర్, వైద్యశాల సూపరింటెండెంట్

గొంతు ఇన్‌ఫెక్షన్ వల్లే విద్యార్థినులు దగ్గుతున్నారు. అందరికీ మెరుగైన వైద్యం అందించాం. ముగ్గురు విద్యార్థినులు కోలుకోవడంతో కుటుంబ సభ్యులతో ఇంటికి పంపించాం.

గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరందించాలి

- మంత్రి సీతక్క ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిఒక్కరికి స్వచ్ఛమైన శుద్ధిచేసిన తాగునీటిని సరఫరా చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి , గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఇది ఇంజినీర్ల బాధ్యత అని అభిప్రాయపడ్డారు. శనివారం మిషన్‌భగీరథ రాష్ట్ర కార్యాలయంలో తాగునీటి సరఫరా, రాబోయే వేసవి సన్నద్ధతపై సీఈ, ఎస్ఈ, ఈఈ లతో సమీక్ష చేపట్టారు. ప్రతి రోజూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తాగునీటి సరఫరా చేయాలని సూచించారు. పైపులైన్లు లీకైనా, పగిలినా వెంటనే వాటిని సరిదిద్ది నీటి సరఫరాను 24 గంటలల్లో పునరిద్ధరించాలని ఆదేశించారు. నీటిద్వారా సంక్రమించే వ్యాధులు, అతిసారం కేసుల విషయంలో అప్రమత్తతో ఉండాలన్నారు. గ్రామాలలోని ఓవర్‌హెడ్ ట్యాంకులలో ప్రతీరోజూ క్లోరినేషన్ చేయాలనీ, ప్రతి 10 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రపరచాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం సకాలంలో అన్ని చర్యలు తీసుకోవడం వలన గత వేసవిలో ఎలాంటి మంచినీటి ఎద్దడి కలుగలేదన్నారు. ఈ విషయంలో మిషన్ భగీరథ ఇంజినీర్ల నిరంతర పర్యవేక్షణ , పనితీరు అభినందనీయమని ప్రశంసించారు. రాబోయే వేసవి కోసం కూడా, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కోరారు. చేతి పంపులు, సింగిల్ ఫేజ్ పంపులు త్రీ ఫేజ్ పంపుల మరమ్మతులు చేసి ఫంక్షనల్ స్టేజ్‌కి తీసుకురావాలని కోరారు. వార్తా పత్రికలు, సోషల్ మీడియాలో తాగునీటి సరఫరాకు సంబంధించి వచ్చిన వార్తలు, పిర్యాదుల పట్ల వెంటనే స్పందించి పరిష్కరించాలని ఇంజినీర్లను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి , గ్రామీణ నీటి సరఫరా కార్యదర్శి లోకేశ్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ కపాకర్‌రెడ్డితోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్లకు సరెండర్ లీవ్‌లు ఇవ్వాలి

- విద్యాశాఖ సంచాలకులకు టీఎంఎస్టీఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సరెండర్ లీవ్‌లు ఇవ్వాలని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్టీఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని శనివారం హైదరాబాద్‌లో టీఎంఎస్టీఏ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు, సహాధ్యక్షులు రవీందర్‌గౌడ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు 2013లో నియామకమయ్యారని తెలిపారు. 2019లో సర్వీస్ నిబంధనలను ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు మోడల్ టీచర్లకు ఈఎల్స్‌ను సరెండర్ చేసుకునే అవకాశమివ్వలేదని తెలిపారు. సరెండర్ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఇప్పటి వరకు 37 మంది మరణించారని వివరించారు. వారి కుటుంబాలకు డెత్ కమ్ గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్ అవకాశం కల్పించాలని సూచించారు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

సమాజంలో పేదల ఉద్ధరణపై అనేక భ్రమలు

- వీహెచ్ పుస్తకావిష్కరణ సభలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమారి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సమాజంలో పేదల ఉద్ధరణపై అనేక భ్రమలు ఉన్నాయని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమారి అన్నారు. శనివారంనాడిక్కడ ఏపీ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన సభలో కాంగ్రెస్ మాజీ రాజ్యసభ ఎంపీ వి. హనుమంతారావు జీవిత చరిత్ర "ది ఎక్స్‌ట్రార్డినరీ లైఫ్ అండ్ టైం ఆఫ్ వి హనుమంతురావు" పుస్తకాన్ని మీరా కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీహెచ్ నాకు సోదరుడు లాంటి వాడని, ఆయనతో మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీగా తనను నియ మించినప్పుడు, వీహెచ్ ఏపీ పిసిసి అధ్యక్షుడిగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు. 80 ఏండ్లు వచ్చినా వీహెచ్ ఇంకా యువకుడేనని అన్నారు. సమాజంలో పేదల ఉద్ధరణపై అనేక భ్రమలు ఉన్నాయని, ఈ పుస్తకం ఆ భ్రమ లను తొలగిస్తుందని తెలిపారు. మీరు పోరాటం చేయాలని, కాంగ్రెస్‌కు వీహెచ్ లాంటి వాళ్ళు కావాలని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అభినందన సందేశాలు పంపారు. కాంగ్రెస్ పార్టీకి హనుమంతారావు చేసిన సేవలు నిరంతరం యువకులకు స్ఫూర్తినిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి కె. నారాయణ, తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేంద్ర మంత్రి మాజీ మంత్రి పల్లంరాజు, కొప్పుల రాజు, కాంగ్రెస్ ఎంపీ తారిక్ అన్వర్, డీపీ యాదవ్, ఆసన్ హమ్మద్, సీనియర్ జర్నలిస్టు కంబాలపల్లి కృష్ణ పాల్గొన్నారు.

జీవో 1395ను సవరించాలి

జర్నలిస్టుల అక్రిడిటేషన్లపై ఏకపక్ష నిర్ణయం తగదు

- విధాన రూపకల్పనలో సంఘాలకు ప్రాతినిధ్యమివ్వాలి : మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395ను వెంటనే సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. లోపభూయిష్టంగా, ఏకపక్షంగా ఉన్న ఈ జీవోతో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందన్నారు. విధాన రూపకల్పన లో జర్నలిస్టు సంఘాలు, చిన్న, మధ్య తరహా పత్రికలు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పి. ఆనందం, బి. విజయ్‌కుమార్ , వై. ప్రభాకర్, బి. రాజశేఖర్, కార్యదర్శులు ఎస్.కె. సలీమ, ఇ. చంద్రశేఖర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారన్నారు. ఈ జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రిడిటేషన్ కార్డులను ఇస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణలో 2015 లో అక్రిడిటేషన్ రూల్స్‌తోపాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. నిబంధనలు రూపొందించడానికి మాజీ సంపాదకులు రామచంద్రమూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రిడిటేషన్ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారన్నారు. అయితే తాజాగా అక్రిడిటేషన్ నిబంధనలు మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395ను జారీ చేసిందన్నారు. అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందనీ, సవరించాలని కోరారు.

ఈ జీవోలో మరికొంత మంది ఎడిటర్లు, సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, చిన్న, మధ్య తరహా పత్రికలు, మహిళలకు అవకాశం ఇవ్వాలని కోరారు. అలా కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్‌కు చెందిన వారికే అత్యధిక ప్రాతినిధ్యం కల్పించారని విమర్శించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాల్సి ఉందనీ, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను సవరించిన తరువాతే అక్రిడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు అదే జపం చేయడం సరికాదన్నారు. మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో ప్రభుత్వానికి వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతున్నదనీ, దానికి మీడియా అకాడమీ చైర్మెన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి పునరా లోచించి తాజా జీవో 1395ను సవరించాలని కోరారు. ఇందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ తాను చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు. సమాచార పౌరసం బంధాల శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఇవ్వాల్సిన వినతిపత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్‌కు అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు పి. విజయ, హెచ్‌యూజే కార్యనిర్వాహక కార్యదర్శి పి. నాగవాణి తదితరులు ఉన్నారు.

ఆ ఎమ్మెల్యేలు స్వలాభం కోసమే కాంగ్రెస్‌లో చేరారు

- పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు : టీపీసీసీ ప్రచార కార్యదర్శి మధుయాష్కీ
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడు గంగారెడ్డి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-జగిత్యాల

కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు పార్టీపై ప్రేమతో రాలేదని వారి అక్రమాస్తులను కాపాడుకు నేందుకు చేరారని టీపీసీసీ ప్రచార కార్యదర్శి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌లో ఇటీవల హత్యకు గురైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి కుటుంబాన్ని శనివారం ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి మధుయాష్కీ పరామర్శించారు. పార్టీ పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మధుయాష్కీ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ సిద్ధాంతాలంటే వాళ్లకి అసలు విశ్వాసమేలేదన్నారు. ఇటీవల జీవన్‌రెడ్డి అనుచరుడు మారు గంగారెడ్డి హత్య జగిత్యాల జిల్లాలో సంచలనంగా మారిన విషయం తెలిసిందేనని, కేసును లోతుగా దర్యాప్తు చేయకుండా పాత కక్షలే కారణమంటూ పోలీసులు చెప్పడం విచారకరమని అన్నారు. తనకు ప్రాణహాని ఉందని గంగారెడ్డి ముందుగానే పోలీసులకు తెలిపినప్పటికీ రక్షణ కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే కాంగ్రెస్ పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందన్నారు. గంగారెడ్డి హత్య విషయంపై సీఎంతో పాటు డీజీపీలను కలిసి చర్చిస్తానని చెప్పారు. పోలీసులు కేసును లోతుగా దర్యాప్తు చేయాలన్నారు. కార్యకర్తల కృషి వల్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రతి కార్యకర్తనూ కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వాన్ని పడగొడతామని ప్రతిపక్షాలు మాట్లాడటం వల్లే.. తమ పార్టీలో చేరేందుకు ఆసక్తి ఉన్న ఎమ్మెల్యేలనే చేర్చుకున్నట్టు తెలిపారు. అలాగని పార్టీలోకి వచ్చిన వారు కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్మి రాలేరన్నారు.

వారికి నామినేటెడ్ పదవుల విషయంలో ఎలాంటి హామీ ఇవ్వలేదు

పార్టీలో వలస వచ్చిన ఎమ్మెల్యేలకు నామి నేటెడ్ పదవుల విషయంలో ఎలాంటి హామీ ఇవ్వలేదని, మొదటి నుంచీ పార్టీ కోసం పని చేసిన వారికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫిరాయింపుల చట్టాన్ని తీసుకొస్తామని, పార్టీ మారిన వెంటనే పదవులు కోల్పోయే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.

విద్యార్థులు ఎక్కువగా ఉన్న బడులకు

ఉపాధ్యాయుల కేటాయింపు

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విద్యార్థులు తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న పాఠశాలలపై ప్రభుత్వం దృష్టిసారించింది. విద్యార్థులు ఎక్కువగా ఎండి ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న స్కూళ్ల వివరాలను పాఠశాల విద్యాశాఖ సేకరించింది. ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను గుర్తించి వారిని ఎక్కువ విద్యార్థులున్న బడులకు కేటాయించాలని డీఈవోలను ఆదేశించారు. రాష్ట్రంలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో కొత్తగా ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పామని వివరించారు.

కొన్ని స్కూళ్లలో విద్యార్థుల నమోదు తగ్గుతున్నదనీ, మరికొన్నింటిలో పెరుగుతున్నదని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించినా కానీ ఆయా పాఠశాలలకు ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయలేదని తెలిపారు. దీంతో విద్యార్థులు తక్కువుండి ఉపాధ్యాయులు ఎక్కువున్న పాఠశాలల నుంచి విద్యార్థులు ఎక్కువున్న బడులకు వారిని కేటాయించాలని పేర్కొన్నారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ల

విధాన రూపకల్పన కమిటీ భేటీ

- నవంబరు 15లోగా సలహాలు, సూచనలివ్వాలని పిలుపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరికి అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ తొలి సమావేశం శనివారం బూర్గుల రామకష్ణారావు భవనంలో జరిగింది. మీడియా అకాడమీ చైర్మెన్ కె .శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె.శ్రీనివాస్ , సియాసత్ న్యూస్ ఎడిటర్, ఎమ్మెల్సీ, అమీర్ అలీ ఖాన్, హిందూ పొలిటికల్ ఎడిటర్, ఆర్ రవికాంత్ రెడ్డి , సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కె నరహరి, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్ పాల్గొన్నారు.

సమావేశంలో రాష్ట్ర హైకోర్టు తీర్పులు, నూతన మార్గదర్శకాలు, వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న అక్రిడిటేషన్ కమిటీ నిబంధనలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ఇతర మీడియాకు అక్రిడిటేషన్ల అంశాలపై ప్రాథమికంగా చర్చించింది. రాష్ట్రంలో నూతన మార్గదర్శకాల కోసం జర్నలిస్టు యూనియన్లు, అసోసియేషన్లు, ప్రెస్ క్లబ్బులు, వ్యక్తుల నుంచి ప్రత్యేక కమిటీకి రాతపూర్వకమైన సలహాలు, సూచనలు పంపాలని ఆహ్వానించింది. వీటిని నవంబర్ 15లోగా సమాచార పౌర సంబంధాల శాఖ, జాయింట్ డైరెక్టర్ (ఎంఆర్) కు అందజేయాల్సిందిగా కోరింది.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో

సచివాలయ ముట్టడి

- నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సచివాలయ ముట్టడి కార్యక్రమం జరిగింది. విద్యార్థి నాయకులు జీహెచ్ఎంసీ నుంచి ప్రదర్శనగా బయలుదేరారు. బీఆర్‌కేఆర్ భవన్ వద్దకు రాగానే పోలీసులు అడ్డుకున్నారు. వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సమయంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఏఐఎస్ఎఫ్ నాయకులు, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. సచివాలయంలోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అంతకుముందు ఏఐఎస్ఎఫ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్ఏ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని విమర్శించారు. ఫీజులు సకాలంలో విడుదల చేయకుంటే విద్యార్థులు చదువులను ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. చదువు పూర్తయిన విద్యార్థులు ఉద్యోగాలు ఎలా చేస్తారనీ, పై చదువుల కోసం విదేశాలకు ఎలా వెళ్తారని అడిగారు. రూ.7,650 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు, వారి సమస్యలు తీరడం లేదని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు రేవంత్‌రెడ్డి చెప్పిందేంటి?, అధికారంలోకి వచ్చాక చేస్తున్నదేంటని ప్రశ్నించారు. ఫీజు బకాయిలను విడుదల చేయకుంటే విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైఎస్ హయాంలో తెచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వమే తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇటికాల రామకృష్ణ, బానోత్ రఘురాం, గ్యార క్రాంతి, రహమాన్, బరిగల వెంకటేష్, సి రాజు, రాష్ట్ర సమితి సభ్యులు చైతన్య, వంశీవర్ధన్‌రెడ్డి, ముదిగొండ మురళీ, జేరిపోతుల జనార్ధన్, రామరావు వెంకటేష్, దత్తు రెడ్డి, పవన్ చౌహాన్, అంజి, యూనస్, హరీష్, శ్రావణి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

13న టీజీపీఈఏ ఎన్నికలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్(టీజీపీఈఏ) సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ కొత్త ఆఫీస్ బేరర్ల ఎన్నికలను నవంబర్ 13న నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం ఎన్నికల అధికారి కే సమ్మయ్య తెలిపారు. ఈ మేరకు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కొత్త ఆఫీస్ బేరర్ల కాలపరిమితి 2024 నవంబర్ నుంచి 2027 నవంబర్ వరకు ఉంటుందని పేర్కొన్నారు. టీజీ జెన్‌కో, ట్రాన్స్‌కో, టీజీఎస్పీడీసీఎల్, టీజీఎస్పీడీసీఎల్ సంస్థల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ కేడర్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అందరు ఇంజనీర్లు ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.

చిన్నారికి మంత్రి సీతక్క పరామర్శ

- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ బౌరంపేటలో ఇటీవల లైంగికదాడికి గురై హైదర్‌నగర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాలుగేండ్ల చిన్నారిని మంత్రి సీతక్క పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యంపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శనివారం మహిళా అభివృద్ధి సహకార కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్ల శోభారాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీతో కలిసి ఆస్పత్రికి చేరుకున్న మంత్రి.. చిన్నారిని, కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం అన్ని రకాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పాప పూర్తిగా కోలుకున్న తర్వాతే డిచ్చార్జ్ చేయాలని డాక్టర్లకు సూచించారు. చిన్నారి వైద్య చికిత్సకు అవసరమైన ఖర్చు మొత్తం ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. పాప పూర్తిగా కోలుకునే వరకు దగ్గర ఉండి అన్ని రకాలుగా అండగా నిలవాలని కాంతి వెస్లీని ఆదేశించారు. తక్షణ అవసరాల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ.50 వేలు అందించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. పాప తండ్రి మిత్రుడే దారుణానికి ఒడిగట్టాడని చెప్పారు. ఘటన వెలుగు చూసిన వెంటనే నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేస్తామన్నారు.

అశాస్త్రీయంగా ఉన్న ఎక్సైజ్ స్టేషన్లను పునఃపరిశీలించాలి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన ఎక్సైజ్ స్టేషన్లను పునఃపరిశీలించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శికి వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. అనంతరం హైదర్‌గూడలోని న్యూస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో శాస్త్రీయతను పాటించకుండా బాలానగర్, కుత్బుల్లాపూర్ మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఘట్ కేసర్, సరూర్ నగర్, హయత్ నగర్, శంషాబాద్, లింగంపల్లి, పటాన్ చెరు, సికింద్రాబాద్, ముషీరాబాద్, అమీర్ పేట్, హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్లను రెండుగా విభజించారని ఆరోపించారు. ఆ స్టేషన్ల పరిధిలో నేరాల సంఖ్య, భౌగోళిక విస్తీర్ణం పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా విభజించారన్నారు. తక్కువ నేరాల సంఖ్య కలిగిన స్టేషన్లను రెండుగా విభజించి ఎక్కువ నేరాల సంఖ్య కలిగిన ధూల్‌పేట్ లాంటి స్టేషన్లను విభజించలేదన్నారు. తక్కువ విస్తీర్ణం కలిగిన ఉప్పల్, మల్కాజ్‌గిరి లాంటి స్టేషన్లను విభజించి ఎనిమిది మండలాలతో ఉన్న మెదక్ లాంటి స్టేషన్లను ఎందుకు విభజించలేదన్నారు. సమావేశంలో జేఏసీ నేతలు బడేసాబ్, సాయిబాబా, సుమన్, నగేష్, నవీన్ పాల్గొన్నారు.



ఉస్మానియా యూనివర్శిటీ నూతన వీసీగా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఎం. కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాదిగ జర్నలిస్టు ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. జహంగీర్, సామ్రాట్ అజయ్, వంశీ తదితరులు. నవతెలంగాణ - ముషీరాబాద్

బస్తీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ లో బస్తి ల్లో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. శనివారం బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి నాయకులతో కలిసి మాల బస్తీల్లో పర్యటించి బస్తి వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీల్లో సేవారేజి పైప్ లైన్, మంచినీటి లో ప్రెషర్ సమస్య, బస్తీలో వెలగని స్ట్రీట్ లైట్లు మరియు శబద్ బండల రిపేర్ ల పై బస్తి వాసులు కార్పొరేటర్ కి ఫిర్యాదు చేశారు. సమస్యల పై స్పందించి వెంటనే తగిన చర్యలు చేపట్టి క్రమంగా అన్ని సమస్యలను పరికరిస్తామని బస్తి నాయకులు స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మదన్మోహన్, అరుణ్ కుమార్,సాయి తేజ, భాను మరియు మాల బస్తీ కమిటీ అధ్యక్షుడు మధుసూదన్,సభ్యులు వెంకటేష్,సునీల్, అశ్విన్ పాల్గొన్నారు.

దళిత ఉద్యమకారులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అనిల్ కుమార్‌ను శిక్షించాలి

- అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసుమాల్ల యాదగిరి

- బేగం బజార్ ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ - ధూల్‌పేట్



దళిత ఉద్యమకారులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్ కుమార్ ను కఠినంగా శిక్షించాలని డాక్టర్.బి ఆర్. అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసుమాల్ల యాదగిరి అన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని పరిరక్షణ కమిటీ అధ్వర్యంలో బేగం బజార్ ఇనిస్పెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ అధికారులు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ముందు గోడను నిర్మించారన్నారు. నిర్మించిన ఆ గోడను అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ అధ్యకుడు గుడిమల్లె వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో తన కమిటీ సభ్యులతో కలిసి కూల్చేశారని తెలిపారు. ఈ విషయం పై స్పందిస్తూ కాంగ్రెస్ నాయకుడు పద్మశాలి కులానికి చెందిన, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ నందు మీడియా సమావేశం నిర్వహించి సంఘటనలో పాల్గొన్న దళిత ఉద్యమకారుల మీద లంగలు, దొంగలు, కాల కేయులు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. దళిత ఉద్యమకారుల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన అనిల్ కుమార్ పై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



వ్యాధుల పట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎఫ్‌సీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ ఏవీ. జయంతి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. చలికాలం మొదలైందని డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దోమల వల్ల వచ్చే వ్యాధులను గురించి ప్రజలకు వివరిస్తున్నామన్నారు. దోమల వల్ల చికున్ గున్యా వస్తుం దని ఇందులో లక్షణాలు ప్రదానంగా కీళ్లలో తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందని ఎల్లో ఫీవర్ దోమల ద్వారా మాత్రమే వ్యాపిస్తుందని చెప్పారు. టైఫాయిడ్ సాధారణ వ్యాధి అని నీల్లు లేదా కలుషితమైన, అపరిశు భ్రమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల వస్తుందన్నారు. ఇది సాల్మోనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుందని ఇందులో జుట్టు రాలడం, బరువు తగ్గడం, కండరాల బలహీనత వంటివి ఉండవ చ్చని శరీరంలో అధిక జ్వరం, తలనొప్పి, ఇన్ఫెక్షన్ ఉంటాయని తెలిపారు. వైరల్ జ్వరం దీనిని సీజనల్ ఫీవర్ అని అంటారని వాతావరణంలో మార్పుల కారణంగా, ప్రధానంగా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు దీని బారిన పడుతుంటురన్నారు. దీని ప్రధాన లక్షణాలు జలుబు-దగ్గు, తరచుగా తుమ్ములు, తలనొప్పి లక్షణాలు ఉంటాయన్నారు. డెంగ్యూ వ్యాధి దోమలు కుట్టడం ద్వారా వ్యాపిస్తుందన్నారు. దోమ కాటు వల్ల కీళ్ల నొప్పులు, ప్లేట్లెట్స్ పడిపోవడం, బలహీనత ఏర్పడతాయ న్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనబడితే వెంటనే వైద్యుని సంప్రదించాలని సూచించారు.

అరవింద్ కేజ్రీవాల్‌ను చంపేందుకు బీజేపీ కుట్ర

ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను చంపేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని, అందులో భాగంగానే ఆయనపై బీజేపీ యువమోర్చ గుండాలతో దాడి చేయించిందని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. అరవింద్ కేజ్రీవాల్‌పై దాడిని నిరసిస్తూ శనివారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేశారు. ఆప్ కార్యకర్తలు జెండాలు, ఫ్లకార్డులు చేతబూనీ అరవింద్ కేజ్రీవాల్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. బీజేపీ ద్వేషం, శత్రుత్వం, హింసతో కూడిన రాజకీయాలు చేస్తుందన్నారు. ఢిల్లీ వికాస్‌పురిలో శాంతియుతంగా పాదయాత్ర నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌పై బీజేవైఎం గుండాలు పోలీసుల సమక్షంలోనే దాడి చేయడం హేయమన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ దాడిలో కేంద్ర మంత్రి అమిత్ షా హస్తం ఉందని, కాబట్టే ఢిల్లీ పోలీసులు దాడి చేసిన బీజేపీ గుండాలపై కేసులు పెట్టలేదని తెలిపారు. బీజేపీ నీచ రాజకీయాలు ఎంత నీచానికి దిగజారిపోయాయో ఢిల్లీ ప్రజలు అరవింద్ కేజ్రీవాల్ పై దాడి జరిగిన సమయంలో చూశారన్నారు. కేజ్రీవాల్‌ను ఇబ్బంది పెట్టేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాలు అన్ని విఫలమయ్యాయని, ఇప్పుడు చంపాలనుకుంటున్నారని, అందుకే అతని పాదయాత్రలో అతనిపై ఘోరమైన దాడికి ప్రణాళిక చేయబడిందన్నారు. బీజేపీ విద్వేష, హింస రాజకీయాలకు పాల్పడితే ఉరుకునేది లేదని, తిరగబడి ఆప్ కార్యకర్తలు తగిన బుద్ధి చెపుతారని దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎం.ఎ.మజీద్, సోలొమన్ రాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్, అధికార ప్రతినిధులు జావీద్, అఫ్స సలాం, కాలిం బాబా, నేతలు శివాజీ, కొడంగల్ శ్రీనివాస్, ఇస్మాయిల్, రాకేష్ సింగ్, సుధారాణి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన వద్దు

- పర్మిషన్ ఉన్న వాటి జోలికెళ్లం
- నివాసముంటున్న వాటిని కూల్చేయ్యం
- సాంకేతిక పరంగా మరింత బలోపేతం
- హైడ్రా 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేకంగా మాట్లాడిన హైడ్రా కమిషనర్, ఐజీ రంగనాథ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో చెరువులు, పార్కులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంతోపాటు ఆక్రమణలు, భూ కబ్జాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) మరింత దూకుడుగా వ్యవహరించనుంది. అయితే నివాసముంటున్న నిర్మాణాలను, పర్మిషన్ ఉన్న నిర్మాణాలను కూల్చివేయబోమని హైడ్రా కమిషనర్, ఐజీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఆదివారంతో హైడ్రా 100రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా హైడ్రా కమిషనర్ ప్రత్యేకంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు.

ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

హైడ్రా సంస్థ 19 జులై 2024లో ఏర్పాటైంది. ఇప్పటి వరకు పర్మిషన్ లేని వాటిని లేదా పర్మిషన్ రద్దయిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేసింది. అంతకుముందు కూడా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టొద్దని అంక్షలున్నా పెద్దగా అమలు కాలేదు. అయితే భూ కబ్జాదారులు, బిల్డర్లతో కొందరు అధికారులు, సంబంధిత శాఖలకు చెందిన సిబ్బంది అంటకాగడంతో లేదా ఇతర కారణాలతో నగరంలో అధిక సంఖ్యలో చెరువులు మాయంకాగా, నాలాలు కబ్జాకు గురయ్యాయి. హైడ్రా వచ్చిన తర్వాత ప్రజల్లో అవగాహన పెరిగింది. అధికారుల్లో సైతం భయం పెరిగి సరైన పత్రాలుంటేనే నిర్మాణాలకు పర్మిషన్ ఇస్తున్నారని తెలిసింది. ప్రజలు కూడా అన్ని పత్రాలతోపాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధులను పరిశీలించి ఫ్లాట్స్, ప్లాట్స్, ఇండ్లను కొనుగోలు చేస్తున్నారు. రాబోవు రోజుల్లో సాంకేతిక పరంగా మరింత బలోపేతం చేసుకుని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపట్టినా, కబ్జాచేసినా అలర్ట్‌ను ఇస్తుంది. దాంతో మా సిబ్బంది వెళ్లి వెంటనే పరిశీలిస్తుంది.

వాటి జోలికెళ్లం

మూసీ ప్రక్షళన వేరు, చెరువులు, నాలాలు, పార్కులను కబ్జాచేసి నిర్మాణాలు చేపట్టిన అంశం వేరు. హైడ్రా కేవలం ప్రభుత్వ స్థలాలు, పార్కుల కబ్జాలతోపాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన వాటిపైనే చర్యలు తీసుకుంది. అయితే ఇప్పటి నుంచి ప్రజలు నివాసముంటున్న వాటిని, పర్మిషన్ ఉన్న వాటి జోలికెళ్లం. సోషల్‌మీడియాలో 'హైడ్రా'పై తప్పుడు ప్రచారం జరుగుతోంది. వాటిని నమ్మాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఒక కటాఫ్ డేట్‌ను నిర్ణయిస్తుంది, ఆ తేదీ తర్వాత ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చేస్తాం. హైడ్రా సైలెంట్ కాలేదు. సాంకేతికపరంగా మరింత బలోపేతం అవుతున్నాం. సిబ్బంది పెంచుకోవడంతోపాటు, మరో రెండు జోన్లను ఏర్పాటు చేసుకుంటున్నాం. శాటిలైట్‌తోపాటు మరో ఏజెన్సీ ద్వారా డేటాను సేకరిస్తున్నాం. నగరంలో 549 చెరువులుండగా, 138 ఫైనల్ నోటిఫికేషన్ చేశాం. మరో 411 ప్రిలిమినరి నోటీఫికేషన్ చేశాం. అయితే కొన్ని ప్రాంతాలల్లో చెరువులు పెరిగాయంటున్నారు. వాటిని సైతం పరిశీలిస్తాం. మున్సిపల్ యాక్టు 178 ప్రకారం ముందుకెళ్తాం. జీహెచ్ఎంసీ పరిధితోపాటు శివారు ప్రాంతాల్లోని 27 మున్సిపాల్టీలలో దృష్టి సారిస్తాం. అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సైతం చర్యలు తీసుకునే అధికారం ఉంది. ఫైర్ ఎన్‌వోసీ, ఇతర అన్ని పత్రాలుంటేనే భూములు కొనుగోలు చేయాలని, నిర్మాణాలు చేపట్టాలని, ఫైర్ ఎన్‌వోసీ తప్పని సరిగా పరిశీలించాలని ప్రజలల్లో అవగాహన తీసుకొస్తాం.

హైడ్రా పరిధిలోకి మరిన్ని కార్యక్రమాలు

ప్రస్తుతం జీహెచ్ఎంసీ, వాటర్‌బోర్డు, ఫైర్‌తోపాటు ఇతర ప్రభుత్వం శాఖలతో కలిసి పనిచేస్తున్నాం. చెరువులే కాదు, నాలాలు, రోడ్ల ఎన్‌క్రోచ్‌మెంట్ అయినవాటిని పరిరక్షిస్తాం. నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సిబ్బందితో కలిసి పనిచేస్తున్నాం. ఇందులో భాగంగా హైడ్రా నుంచి 50 మంది సిబ్బందిని మూడు రోజులపాటు ట్రాఫిక్ ట్రైనింగ్‌కు పంపించాం. అంతేకుండా వర్షం నీరు నిలువకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో 141 వాటర్‌లాగిన్లు ఉండగా, 30 లాగిన్స్ వద్ద వర్షం నీరు నిలిచి అంతరాయం ఏర్పడుతుంది. పైపులైన్లలో పేరుకుపోయిన పూడికను తొలగించినా సమస్య పరిష్కారం కాకపోవడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించాం. దశాబ్దాల క్రితం నిర్మించిన వరదనీటి పైపు లైన్లు, కాలువలు పూర్తిగా శిథిలమయ్యాయి. శిథిలమైన పైపు లైన్లు, కాలువ స్థానంలో కొత్తగా పైపు లైన్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాం. నాలాలో పేరుకుపోయి పూడికతీతను ఎప్పటికప్పుడు తొలగించే విధంగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం. చెన్నై, బెంగుళూర్‌లో వరదలు వచ్చినప్పుడు భారీ నష్టం వాటిల్లింది. వరదనీరు నివారణకు బెంగుళూర్‌లో నాలాలల్లో ఒక సెన్సార్‌ను ఏర్పాటు చేశారు. అదే విధంగా ఇక్కడ ఓ సెన్సార్‌ను ఏర్పాటు చేస్తాం. నాలాలు నిండుతున్న సమయంలో అది అలర్ట్ ఇస్తుంది. దాంతో సిబ్బంది అలర్ట్ అవుతారు. వెంటనే పూడికలను, అడ్డుగా వున్న వాటిని తొలిగించి, వరద నీరు సక్రమంగా వెళ్లేవిధంగా అప్పటికప్పుడు చర్యలు తీసుకుంటారు.' అని వివరించారు.

మూసీ బ్యూటిఫికేషన్ అవసరమే కానీ..

పేదల ఇండ్లను తొలగించొద్దు

- బస్తీలల్లో డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలి : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ - ముషీరాబాద్



మూసీ బ్యూటిఫికేషన్ అవసరమే కానీ, పేదవాళ్ల ఇండ్లను తొలగించకూడదని, బస్తీలల్లో డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ లలిత నగర్ గ్రేవీయార్డ్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముషీరాబాద్ డివిజన్ పద్మశాలి సంఘం కామ్యూనిటీ హాల్‌లో రెండో ఫ్లోర్‌ను, బాదం చెట్టు గల్లీలో సీసీ రోడ్డు, మున్సిపల్ వార్డ్ ఆఫీస్, వాలీ బాల్ గ్రౌండ్‌లో ఓపెన్ జిమ్, స్టేజ్ సిట్టింగ్ గ్యాలరీలో రూ.1.35కోట్లతో అభివృద్ధి పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. హైదరాబాద్‌లో పారిశ్రామిక రంగం, ఐటీ, ఫార్మా, డిఫెన్స్, హెల్త్ సెక్టార్, విద్యారంగాల్లో దూసుకెళుతుందన్నారు. గత కొన్నిరోజులుగా క్రాంటాక్టర్లకు బిల్లులు లేక హైదరాబాద్ సివిక్ ప్రాబ్లమ్స్‌లో పని చేసే కార్మికులకు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంజూరైన పనులకు టెండర్లను పిలిస్తే క్రాంటాక్టర్లు ముందుకు రావడం లేదని, పెండింగ్ బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హైదరాబాద్‌లో చిన్నపాటి వర్షం పడితే డ్రయినేజీ వాటర్ ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా శిథిలా వ్యవస్థలో ఉన్న డ్రయినేజీ పైపులైన్ స్థానంలో నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల కాలనీలలో ఓపెన్ డ్రయినేజీ ఉందని తెలిపారు. దానిని ఇంతవరకు అండర్ గ్రౌండ్ డ్రయినేజీగా చేయలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో డ్రయినేజీ వ్యవస్థ స్తంభించిపోయే అవకాశం ఉందన్నారు. లక్షా యాభై వేల కోట్లతో మూసీనది బ్యూటిఫికేషన్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్తున్నారని, కానీ పేదవాళ్ల ఇండ్లను తొలగించకూడదన్నారు. హైలెవల్ మీటింగ్ ఏర్పాటు చేసి కావాల్సిన నిధులు మంజూరు చేసి నగరాన్ని రక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జైసింహ, నవీన్ గౌడ్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, డివిజన్ ప్రెసిడెంట్ లు బల్లా శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆకుల అరుణ్, టిఆర్ఎస్ నాయకులు, జీహెచ్ఎంసీ వాటర్ వర్క్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్‌దారులను నట్టేట ముంచిన రేవంత్ సర్కార్



వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 26న ఇందిరా పార్క్ వద్ద మహా గర్జన

వీహెచ్‌పీఎస్ జాతీయ కమిటీ గౌరవ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్ దారుల డబ్బులను పక్కదారి పట్టించి, పెన్షన్ దారులను నట్టేట ముంచిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) జాతీయ కమిటీ గౌరవ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విమర్శించారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో చేయూత ద్వారా పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులు 44 లక్షల 47 వేలకు పైగా ఉన్నారన్నారు. ఇంత మందిని రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఇంతకు ముందు రూ.2,000 తీసుకుంటున్న పెన్షన్ దారులందరికీ అధికారంలోకి వచ్చాక రూ.4వేలు ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి మాటలు నమ్మి పెన్షన్‌దారులు కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు ఒకేసారి మూడు నెలల పెన్షన్ వారి అకౌంట్లలో జమ చేశారని గుర్తు చేశారు. చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేదన్నారు. నవంబర్ మొదటి వారంలో పెన్షన్‌దారుల 10 నెలల బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెంచిన పెన్షన్లు ఇవ్వకపోతే మరో ఉద్యమానికి సిద్ధం చేయడానికి ఎమ్మార్పీఎస్ బాధ్యత తీసుకుంటుందన్నారు. నవంబర్ 1 నుండి 16 వరకు విడతల వారీగా జిల్లాలలో పెన్షన్ దారుల మహా సభలు నిర్వహిస్తామన్నారు. ఈ మహా సభలకు వీహెచ్ పీఎస్ నేతృత్వం వహిస్తుందన్నారు. నవంబర్ 17 నుంచి 23 వరకు అన్ని జిల్లాల్లో చేయూత పెన్షన్ దారుల అందరిని కలిపి జిల్లా కలెక్టర్ల కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామన్నారు. అప్పటికీ ప్రభుత్వం పెంచిన పెన్షన్లు ఇవ్వకపోతే నవంబర్ 26న పెన్షన్ దారుల పోరాట దినంగా ప్రకటించి, చేయూత పెన్షన్ దారులందరిని 'చలో హైదరాబాద్'కు పిలుపునిస్తామని హెచ్చరించారు. అదే రోజు ఇందిరా పార్క్ వద్ద వికలాంగుల మహా గర్జన పేరుతో వేలాది మందితో మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీహెచ్ పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ, రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య, మాజీ అధ్యక్షులు అందే రాంబాబు పాల్గొన్నారు.

చిట్యాల ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ సూర్య ధనంజయ్‌కు సన్మానం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు భాషా విభాగం మాజీ అధిపతి, సీనియర్ ప్రొఫెసర్, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ప్రొఫెసర్ సూర్య ధనంజయ్‌కు ఇటీవల వీరనారి చిట్యాల ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ వీసీ చాంబర్‌లో శనివారం ఆమెకు శాలువా, జ్ఞాపిక, పూలమాలతో ఘనంగా సన్మానించినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ తెలుగు సాహిత్యం, మాతృభాష పట్ల ఎనలేని కృషి చేస్తున్నారని, తెలంగాణ మేధావుల ఫోరం అడ్వైజర్‌గా ఉండి ఎన్నో సూచనలు, సలహాలు తెలుగు భాష అభివృద్ధికై, తెలుగు సాహిత్యం పట్ల కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఆమె 25 అవార్డులు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అనేక సంస్థల నుంచి అందుకున్నారని గుర్తు చేశారు.హైకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ ధనుంజయ్, ఉస్మానియా యూనివర్సిటీ పిడిఎఫ్ డాక్టర్ రవితేజ చౌహన్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సరస్వతమ్మ, నవ భారతి నిర్మాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల హేమంత్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడగ ఉజ్వల్ చందర్, తెలంగాణ మేధావుల ఫోరం సభ్యులు సూర్య ధనంజయ్ కి వారు శుభాకాంక్షలు తెలిపారు.

'పారామెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలి'

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



పారామెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం కోఠిలోని డిఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో అమృత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ మెడికల్ సైన్సెస్ (ఏఐఎంఎంఎస్) పారామెడికల్ కళాశాల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలకు విద్యార్థులు లక్షల రూపాయలు ఫీజులు కట్టి, కోర్సులు పూర్తిచేసినప్పటికీ విద్యార్థులకు ధ్రువపత్రాలను అందించడం లేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆ కళాశాల ఫేక్ కళాశాలగా తెలవడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. విద్యార్థుల అకాడమిక్ ఇయర్ నష్టం జరగకుండా ప్రభుత్వం ఆ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యశాఖ వెబ్ సైట్ ఫోన్ నెంబర్ లు అందుబాటులో లేవన్నారు. అనుమతి లేని కళాశాలపై పారామెడికల్ బోర్డు కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలన్నారుర. తమ సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా కళాశాల యజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. దీనిపై పారామెడికల్ బోర్డు సెక్రటరీ బి.ప్రేమ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. నగరంలో కూకట్ పల్లి, దిల్‌సుఖ్‌నగర్, మరో రెండు బ్రాంచీలు ఉన్నట్లు విద్యార్థులు తెలిపారు. తమకు ఆ కళాశాలకు అనుమతి లేదని ఈ మధ్యకాలంలో తెలిసిందని ఇప్పుడు కళాశాలకు తాళం వేసి యజమాని ఎటో వెళ్లిపోయారని ఆవేదనతో తెలిపారు. యజమాన్యం ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని వాపోయారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఫీజు తమకు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్ వి ఉపాధ్యక్షుడు బాలు, సాయి తేజ,పెద్ద ఎత్తున పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

'దేశ ఆర్థికాభివృద్ధిలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ కీలకం'



- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు బిభూతి భూషణ్ నాయక్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశ ఆర్థిక అభివృద్ధిలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ కీలక పాత్ర పోషిస్తుందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు బిభూతి భూషణ్ నాయక్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ) పాత్రపై హిమాయత్‌నగర్ లోని సీఎంఏ భవన్‌లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఐసీఎంఏఐ హైదరాబాద్ చాప్టర్ చైర్ పర్సన్ డాక్టర్ లావణ్య కందూరి మాట్లాడుతూ కాస్ట్ మేనేజ్‌మెంట్, ఆడిటింగ్, ఫైనాన్షియల్ కన్సల్టెన్సీలో అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ నిపుణుల వృద్ధిని పెంపొందించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడే సుదీర్ఘ చరిత్ర ఈ సంస్థకు ఉందన్నారు.కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ పాత్ర పూర్తిగా మారిపోయిందన్నారు.ఇప్పుడు ప్రభుత్వం, పరిశ్రమలలోనూ, కార్పొరేట్ ప్రపంచంలోనూ సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఫ్యాక్టరీల్లో అకౌంటెంట్లుగా ప్రారంభమైన ఈ పాత్ర బోర్డు గదుల్లో మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ గా ఎదుగుతున్నారని చెప్పారు.పన్నులు, కార్పొరేట్ చట్టాలు, మధ్యవర్తిత్వం, దివాలా, వాల్యుయేషన్, సోషల్ ఆడిటింగ్, స్వతంత్ర డైరెక్టర్ షిప్, బ్యాంకింగ్, భీమా తదితర రంగాలలో పని చేస్తున్నందున అనేక మైలురాళ్ళు ఉన్నాయన్నారు.ఈ సమావేశంలో ఐసీఎంఏఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ కేసీహెచ్ ఏవీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై ప్రతిపక్ష పార్టీల మాల నేతలు నోరు విప్పాలి

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



కేంద్రం అడ్డదారిలో సుప్రీంకోర్టు ద్వారా ఏబీసీడీ వర్గీకరణ తీసుకొస్తే ప్రతిపక్ష పార్టీలలోని మాల నేతలు ఎందుకు మాట్లాడటం లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం హైదర్ గూడ న్యూస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నూర్ ఎమ్మెల్యే డా.గడ్డం వివేక్, మిగతా పార్టీల నేతలతో మాట్లాడి రాజకీయ ప్రతినిధులతో కలిసి ఒక ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా నాగర్ కర్నూల్ జిల్లాలో నేడు (ఆదివారం) జరగబోయే మాల ఉద్యోగస్తులు మాలలు నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి వర్గీకరణ వాదులను పిలిచి పివి.రావు వారసునిగా నిజాయితీగా కేవలం మాల కులం కోసం అహర్నిశలు పోరాడుతున్న తనను రావద్దని ఒక రిటైర్ ఉద్యోగి చెప్పడం, వస్తే కొడతారని మాట్లాడటం అత్యంత శోచనీయం అన్నారు. పివి.రావు చెప్పినట్లు ఏ రాజకీయ పార్టీకి కొమ్ము కాయకుండా మాలలకు అన్యాయం చేస్తే ప్రశ్నిస్తున్న తనను అవమానించడం బెదిరించడం అవివేకమన్నారు. కనుక ఆత్మీయ సభకు ముఖ్య అతిథులుగా వెళుతున్న వివేక్, నాగరాజ్‌లు త్యాగం చేస్తున్న వాళ్లను గుర్తించాలన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను అడ్డుకోవడం కోసం అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న మాజీ నేతలను ఏకం చేయాలని కోరారు. మాల కులం పేరుతో గతంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రులుగా పదవులు పొందిన అన్ని రాజకీయ పార్టీల వాళ్ళు నోరు విప్పాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జూబ్లీహిల్స్ అధ్యక్షులు యేనమాల సుధాకర్, మలక్ పేట నాయకులు యాదయ్య, జానకి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య సంఘంలో త్వరలోనే సభ్యత్వ నమోదు



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

త్వరలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ నరహరి, సెక్రెటరీ జనరల్ డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్ అన్నారు. శనివారం కోఠిలో రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల వైద్య భవన్ ను పునరుద్ధరించి త్వరలోనే అందుబాటులోకి తేనున్నట్టు తెలిపారు. డి ఎం ఈ గ్రామీణ వైద్యులకు అలవెన్స్ ఇవ్వాలన్నారు. వైద్య విధాన పరిషత్ వైద్యులకు టైం బాండ్ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు.33 జిల్లాలలో డీఎం అండ్ హెచ్ ఓ, డీసీహెచ్ ఎస్ పోస్టులను క్రియేట్ చేసి ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ కీ సీనియర్ వైద్యుని డైరెక్టర్‌గా నియమించాలన్నారు. వైద్య శాఖలోని మూడు విభాగ లలో ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్యుల పెండింగ్ సమస్యల పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల తనిఖీ చేసినప్పుడు ప్రోటోకాల్ జీవోను అధికారులు పాటించాలన్నారు.సమావేశంలో రాష్ట్ర కోశాధికారి డాక్టర్ రవూఫ్, ఈసీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

చైర్‌పర్సన్ పండుగల జయశ్రీ రాజు



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ పండుగలు జయశ్రీ రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ పసుల రాజేందర్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. అందరీ సహాయ సహకారాలతో మున్సిపాలిటీ అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవీందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ పస్ల రాజేందర్, కృష్ణారెడ్డి, నాయకులు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

నేడు విశ్వకర్మ వృత్తిదారుల

సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం

సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకోజు యాదగిరి చారి

నవతెలంగాణ - మీర్ పేట్

నేడు జరగబోయే విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర స్థాయి ముఖ్య బాధ్యుల సమావేశాన్ని విజయవంతం చేయాలని వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకోజు యాదగిరి చారి శనివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. (నేడు) ఆదివారం ఉదయం 10-30 నిమిషాలకు రంగారెడ్డి జిల్లా మీర్ పేట శివశంకర్ నగర్ పోస్ట్ ఆఫీస్ పక్కన సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కుమారస్వామి తదితర ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. విశ్వకర్మ వృత్తిదారులందరూ తప్పకుండా ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వీధి కుక్కలను అరికట్టేందుకు

సర్కిళ్ల వారీగా పరిస్థితిని సమీక్షించాలి



- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

నవతెలంగాణ - నాగోల్

హైదరాబాద్ నగరంలో వీధి కుక్కలను అరికట్టేందుకుగాను సర్కిళ్ల వారీగా పరిస్థితిని సమీక్షించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం నాగోల్ డివిజన్ పరిధి ఫతుల్లాగూడలోని జంతు సంరక్షణ కేంద్రాన్ని కమిషనర్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కలను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఆపరేషన్ థియేటర్, కుక్కలను పట్టుకొనే వాహనాలను పరిశీలించినట్టు పేర్కొన్నారు. తర్వాత అక్కడి చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్‌ను సౌకర్యాల గురించి, రోజు వారి విధి విధానాలను అడిగి తెలుసుకున్నట్టు చెప్పారు. స్టెరిలైజేషన్ల సంఖ్యను పెంచాలని, సర్కిళ్ల వారీగా పరిస్థితిని సమీక్షించాలని, మరిన్ని వీధి కుక్కలను సమర్థవంతంగా పట్టుకుని స్టెరిలైజ్ చేసేందుకు వ్యూహాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న నిర్మాణ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కమిషనర్ పరిశీలించారు. అక్కడి సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఇంజినీర్ శ్రీనివాస్ రెడ్డిని ప్లాంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ సామర్థ్యం మేరకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్, ఆరోగ్యశాఖ అదనపు కమిషనర్ పంకజ, డాక్టర్ అబ్దుల్ వకీల్, హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య ఉన్నారు.

మహబూబ్ పాషా, నరహరిలకు ఘన నివాళ్లు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్స్ మహబూబ్ పాషా, నరహరిల 35 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు సీపీఐ(ఎం) నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1989 అక్టోబర్ 26న రాత్రి 12 గంటలకు కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరిలను భూస్వాములు, పెత్తందారులు, కాంగ్రెస్, బీజేపీ, ఆర్ఎస్ఎస్ గుండాలు లింగంపల్లి గేటు వద్ద అత్యంత పాశవీకంగా, కిరాతకంగా గొడ్డలి, కత్తులతో నరికి చంపారని గుర్తుచేశారు. ఈ దుస్సంఘటన జరిగి నేటికీ 35 సంవత్సరాలు అవుతుందన్నారు. దళిత, పీడిత వర్గాల ప్రజల కోసం ప్రాణాలను త్యాగ చేసిన విప్లవ వీరులని కొనియాడారు. వారు చూపించిన మార్గాలను అనుసరిస్తూ, వారి ఆశయాలను యువత కొనగిస్తూ.. కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) నాయకులు నర్సింహ, శివ కుమార్, మేడిపల్లి శ్రీశైలం పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తాం



నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్రజా పోరాట యోధులు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతులు సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా ఉద్యమ నిర్మాతలు కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరిల 35వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం తుర్కయంజాల్ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రాగన్నగూడలోని పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కన్వీనర్ డి.కిషన్ మరియు పార్టీ సీనియర్ నాయకులు కె.అరుణ్ కుమార్‌లు మాట్లాడారు. 35 ఏండ్ల కిందట ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి విముక్తి కోసం, దున్నేవాడిదే భూమి, శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని ఆనాడు గ్రామ గ్రామాన తిరిగి పేద ప్రజలందరినీ ఏకం చేసి.. ఎర్రజెండా అండతో అనేక భూ పోరాటాలు, కూలీ పోరాటాలు నడిపిన చరిత్ర పాషా, నరహరిలకు ఉందని చెప్పారు. పాషా, నరహరిల పోరాటాలను, వారి నాయకత్వాన్ని చూసి ఓర్వలేక ఈ ప్రాంతంలో ఉన్నటువంటి భూస్వాములు, పెత్తందారులు, మతోన్మాద మూకలు వారిని హతమార్చాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు మండల సత్యనారాయణ, జంగిలి ఆశీర్వాదం, బడుగు శంకరయ్య, పల్లె కృష్ణ, పగిళ్ల మధు, అరెడ్ల మాధవరెడ్డి, మండల విజయ్ కుమార్, తోడే కృష్ణ కుమార్, మహమ్మద్ జాఫర్, వస్కుల భాస్కర్, నరేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ గ్రామశాఖ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పాషా, నరహరిల వర్ధంతిని శనివారం ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి జంగిలి ఆశీర్వాదం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత వారి ఆశయాలు, పోరాటాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కొండి గారి శంకర్, నాకు మల్ల యాదగిరి, నిమ్మ లక్ష్మయ్య, కుమార్, అశోక్, కృష్ణయ్య, చిన్న రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - హస్తినాపురం

రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం) పార్టీ నిర్మాతలుగా వెలుగొందిన అగ్ర నాయకులు కామ్రేడ్ మహబూబ్ పాషా, కామ్రేడ్ నరహరిల 35వ వర్ధంతిని పురస్కరించుకొని హస్తినాపురం నందనవనం సీపీఐ(ఎం) పార్టీ శాఖ కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, నందనవనం శాఖ కార్యదర్శి మంతని యాదయ్యలు మాట్లాడుతూ..పేదల బతుకుల్లో వెలుగు నింపడం కోసం, విద్యార్థి, యువజన, మహిళల కోసం బడుగు, బలహీన వర్గాల కోసం, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తులు వారు అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల పేదలందరినీ చేరదీసి, చైతన్య పరుస్తూ సామాజిక ఉద్యమాలతో గ్రామ గ్రామాన సీపీఐ(ఎం) పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ సర్కిల్ కమిటీ సభ్యులు ఎం.డి కమర్, గడ్డం రవీందర్, అంజమ్మ, అనంతలక్ష్మి, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో, టాక్సీ డ్రైవర్ల ధర్నాను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ నాయకులు



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఆటో, టాక్సీ డ్రైవర్ల సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. సరూర్ నగర్ మండల సమితి కౌన్సిల్ సమావేశం బోయపల్లి రాములు గౌడ్ అధ్యక్షతన ఎస్ ఏ డాంగే భవన్ నాగోల్‌లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హాజరై మాట్లాడారు. మండలంలో వేల సంఖ్యలో కార్మిక సోదరుల హమాలీ, ఆటో, భవన నిర్మాణ, పెయింట్ కార్మికుల తదితర సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నవంబర్ 5న ఇందిరా పార్కులో జరిగే ఆటో డ్రైవర్ సంఘం రాష్ట్ర జేసీ పిలుపు మేరకు ఆటో డ్రైవర్, టాక్సీ డ్రైవర్‌లు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి శేఖర్ రెడ్డి, ఆటో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, కార్యదర్శి కే చందు యాదవ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాధరాజు నరసింహ, సరూర్‌నగర్ మండల అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్, కార్యదర్శి మదిలేటి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శుక్రు నాయక్, సత్యనారాయణ, గోపాల్ నరేష్, బిక్షపతి పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

- ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ - నాగోల్

విద్యార్థులు సాంకేతికతపై అవగాహన పెంచుకొని, జాతి నిర్మాణంలో పాలుపంచుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ లక్ష్మీనారాయణ విద్యార్థులకు సూచించారు. శనివారం నాగోలు డివిజన్‌లోని కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన అవంతి డిగ్రీ మరియు పీజీ కళాశాలల 23వ ఫ్రెషర్స్ డే ఉమాంగ్ 2కె 24 కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిస్పందించి గౌరవం పొందేందుకు ముందుచూపు కలిగి ఉండాలన్నారు. నేడు దినదిన అభివృద్ధి చెందుతున్న సాంకేతిక విద్యపై దృష్టిని సారించి అవగాహన పెంచుకొని జాతి నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. తర్వాత హైదరాబాద్ టెక్ మహీంద్రా హెడ్ ట్రైనర్ సిద్ధిక్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం అన్వేషించాలని, అప్పుడే తను పెట్టుకున్న లక్ష్యానికి చేరుకోగలుగుతారని అన్నారు. అవంతి గ్రూప్ కళాశాలల వ్యవస్థాపకులు, చైర్మెన్, మాజీ ఎంపీ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులను తయారు చేయాలని కోరారు. గ్లోబల్ ప్లాట్ ఫామ్‌లో తమను తాముగా ఉంచుకోవడానికి డిగ్రీ తోపాటు సాంకేతిక పురోగతిపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. గడిచిన 33 సంవత్సరా లుగా తెలుగు రాష్ట్రాల లో అవంతి గ్రూప్ కళాశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి అందించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో అవంతి యూనివర్సిటీ ఏర్పాటు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, ఎఫ్‌టీసీసీఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ రవికుమార్, అవంతి గ్రూప్ జనరల్ సెక్రటరీ ఎం ప్రియాంకలు మాట్లాడుతూ చదువులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే విధంగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగే విధంగా ఉండాలన్నారు. అనంతరం కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకున్నాయి. పలు విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవంతి గ్రూపుల జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అవంతి డిగ్రీ మరియు పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. వీర సోమయ్య, డాక్టర్ ఎస్ ప్రభాకర్ రావు, అధ్యాపక బృందం, ఇతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





చెత్తను తొలగించాలని వినూత్న నిరసన

- మేయర్ డివిజన్‌లోనే గుట్టలుగా పేరుకుపోయిన చెత్త
- రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి







నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్రంలోనే అధిక ఆదాయం ఉండే బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్లనే పరిశుభ్రత లోపించి.. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్ళగూడం రామకృష్ణ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌లలో అధికారుల నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని కోరుతూ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి నాయకులతో కలిసి వివిధ డివిజన్‌లలో పర్యటిస్తూ...పేరుకుపోయిన చెత్తను చూపిస్తూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంతో ఉత్తమ మున్సిపల్ కార్పొరేషన్‌గా రాష్ట్ర స్థాయిలో ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును మేయర్ అందుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల, మేయర్ మాటలు కోటలు దాటుతున్నాయని కానీ అభివృద్ధి విషయంలో ఏ మాత్రం పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. మేయర్ సొంత డివిజన్ లోనే చెత్త గుట్టలుగా పేరుకుపోయిందని..ఇక కార్పొరేషన్ వ్యాప్తంగా ఎలా ఉంటుందని మండిపడ్డారు. వెంటనే ఈ విషయంపై కమిషనర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, మేయర్ పర్యటించి సమస్యను పరిష్కరించాలన్నారు. లేనియెడల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని కాలనీ వాసులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఎ.మహేందర్, గోపాల్, సాయి సంతోష్, లక్ష్మణ్, సైదులు, నరేష్, ప్రవీణ్ గౌడ్, జి మల్లేష్, శివ, మహేందర్, శ్రీనివాస్ చారి, శ్రీరాములు, రాజేష్, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ - చంపాపేట్

పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని తిరుమల హిల్స్‌లోని నగర మాజీ మేయర్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి నివాసంలో జరిగిన రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశానికి సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి, ఎమ్మెల్యే బలాల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో అనేకమంది ధనవంతులు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు నివాసముంటున్నారని, ఇక్కడ అన్ని సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. కొద్దిపాటి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తిరుమల హిల్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన తీగల కృష్ణారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సెక్రటరీ నరసింహా రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ అర్జున్ సంతోష్ రెడ్డి, సురేంద్రనాథ్, కళ్యాణ్, ప్రభాకర్ రెడ్డి, యాదగిరిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, విజయానందరెడ్డి, రాంరెడ్డి, జిట్టా సురేందర్ రెడ్డి, డాక్టర్ సీఎస్ రెడ్డి, సాయిబాబా, సత్యం, కోటేశ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

100 కోర్సులను పూర్తి చేసిన

ఉద్యోగులకు అవార్డులు



నవతెలంగాణ- నాగోల్

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణ సంస్థలోని ఉద్యోగులు ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్లైన్ ట్రైనింగ్ శిక్షణలో పాల్గొని వందకు పైగా కోర్సులను పూర్తి చేసిన వారు.. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నట్లు జీఎస్ఐ ప్రజా సంబంధాల అధికారి గంజి మల్లేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ ఐ గాట్ కర్మయోగి అనేది ఆన్లైన్ లెర్నింగ్ ప్లాట్ ఫారం అని, దీంతో ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి డిజిటల్ ఇండియా అభివృద్ధి చేయడంలో భాగమని అన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్లైన్ ట్రైనింగ్ శిక్షణ ప్లాట్ ఫాంలో నాగోలు డివిజన్‌లోని బండ్లగూడలో గల జీఎస్ఐ శిక్షణ సంస్థలో పనిచేసే ఉద్యోగులు చేరి వందకు పైగా ఆన్లైన్లో కోర్సులను పూర్తి చేశారని తెలిపారు. బండ్లగూడ జీఎస్ఐ శిక్షణ సంస్థలో పనిచేస్తూ తమం ఉద్యోగ విధి నిర్వహణ నిర్వహిస్తూనే వందకు పైగా కోర్సులను పూర్తి చేసి అవార్డులు అందుకున్న వారిలో పుష్ప బౌమిక్ 258 కోర్సులు, అభి థామస్ 20025 కోర్సులు, డాక్టర్ జ్ఞానేశ్వర్ లష్కరి 108 కోర్సులు, బిన్ వర్గీస్ థామస్ 156 కోర్సులు, లూయికా సుల్తానా 131 కోర్సులు, శ్రీనివాసరావు 131 కోర్సు లు, మనోజ్ కుమార్ 19 కోర్సులు, జూలీ జశ్వాల్ 101 కోర్సులను పూర్తి చేసి అవార్డులను అందుకున్నారని వివరించారు. ఈ కోర్సులు వీధి నిర్వహణలో ఎంతో సహాయపడతాయని వివరించారు. కోర్సులలో మరింత మంది ఉద్యోగులు చేరి అధిక కోర్సులను పూర్తి చేసి, తమ సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు.

'బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలి'

నవతెలంగాణ -ఎల్బీనగర్

బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని గడ్డిఅన్నారం డివిజన్ రెడ్డి బ్రదర్స్ పరిసర ప్రాంత, వివేకానంద నగర్ కాలనీ ప్రజలు కోరారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం గడ్డిఅన్నారం డివిజన్ రెడ్డి బ్రదర్స్ పరిసర ప్రాంత ప్రజలు, వివేకానంద నగర్ కాలనీ ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో రెడ్డి బ్రదర్స్ గల్లీ నుంచి వివేకానంద నగర్ వరకు 1200 ఎం.ఎం.డయా ట్రంక్ లైన్ నిర్మించడం జరిగిందన్నారు. అయితే దాని స్థానంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టదలచుకున్నా నేపథ్యంలో ఎలాగూ ట్రంక్ లైన్ నిర్మించడం జరిగిందని, సరూర్ నగర్ చెరువు నుంచి వచ్చే వరదనీరు పోవడానికి నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం డివిజన్ పరిధిలో మరొక చోటకు తరలిస్తే కాలనీవారికి ప్రయోజనం ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీరు కోరిన విధంగా గడ్డిఅన్నారం డివిజన్ నందు అవసరం ఉన్న ప్రదేశంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో



గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, రమణరెడ్డి, యాదాశంకర్, దేవేందర్ రెడ్డి, పలువురు కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

స్కాలర్ షిప్స్‌ను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 8,792 కోట్ల రూపాయల విద్యార్థుల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం విద్యపై నిర్లక్ష్యం చూపడం ఎంత వరకు న్యాయమన్నారు. స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ సకాలంలో ఇవ్వకుంటే విద్యార్థుల చదువు ఎలా సాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా వారి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళనలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మీసాల స్టాలిన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రణయ్, ప్రియాంక, అక్షర, వంశీ, ఉపేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'డివిజన్ అభివృద్ధికి సహకరించండి'



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కమిషనర్ కే. ఇలంబరితిని కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి వచ్చేటువంటి ట్యాక్సుల ఆదాయం నిధులు తిరిగి ఎల్బీనగర్ ప్రాంతానికే అభివృద్ధి నిధులు కేటాయించాలని కోరారు. చింతలకుంట హర్ష టయోటా మల్లికార్జున నగర్ కమాన్ రోడ్డు సాయినాథ్ కాలనీ, బ్యాంక్ కాలనీ, పద్మావతి నగర్, ప్రగతి నగర్ తదితర కాలనీలకు ప్రధాన రహదారి, సుబ్బయ్య హోటల్ వెనకాల ఆగమయ్య నగర్‌లో నూతన రోడ్లు వేయాలని కోరారు. 20 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నటువంటి శివం హిల్స్, దుర్గా నగర్ నుండి ప్రగతి నగర్ రోడ్డు, రాజరాజేశ్వరి కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్-1, ఫేస్-2 బాలాజీ నగర్ ట్రంక్ లైన్ రోడ్ వరకు సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
ఆదివారం | అక్టోబర్ 27, 2024 | www.navatelangana.com

పుష్ప రెడ్డిని పరామర్శించిన శేరి సతీష్ రెడ్డి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ పుష్ప రెడ్డిని మోకాళ్ళ సర్జరీ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆమె నివాసా నికి వెళ్లి.. యోగ క్షేమాలు తెలుసుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణీంద్ర , రాజేష్ గౌడ్, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ (టీజీఐడిసి) చైర్మెన్ మువ్వా విజయబాబుని శనివారం కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకులు గాదె శివ చౌదరి, బచ్చు మల్లిలు కలిశారు.
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న..

నిత్యావసర ధరలు



- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ (ఎం) కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో.. శనివారం షాపూర్ నగర్ రైతు బజార్ నుండి శుభం హోటల్ భవన నిర్మాణ కార్మికుల, చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ... దేశంలో నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని వాటిని నియంత్రించడంలో బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా.. దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2014 ఎన్నికలలో అచ్ఛేద్దిన్ పేరుతోటి దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా... నాటి నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను మాత్రం పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు, అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ పార్టీల నాయకులు ఉమ్మడిగా లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలలో మూలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర నిత్యవసర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ధరలు పెంచేందుకు బడాబాబులు బ్లాక్ మార్కెట్లలో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, దేవదానం, బి.సత్యం, రావుల స్వాతి, ఎండి జాకీర్ హుస్సేన్, డి.కరుణాకర్, పార్టీ సీనియర్ నాయకులు జి.వెంకన్న, మల్లారెడ్డి టీవీఎస్ రమణ ఆంజనేయులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

'సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం'



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలో సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంతు రెడ్డి అన్నారు. శనివారం గాజులరామారం డివిజన్ పరిధి కైసర్ నగర్‌లో ముస్లిం మైనార్టీ సోదరులు గత రెండు నెలలుగా నీటి ఎద్దడి ఉందని.. కొలను దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన ఈ విషయాన్ని గాజులరామారం సర్కిల్ కమిషనర్ మల్లా రెడ్డితో మాట్లాడారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక నిధుల క్రింద బోరు వేయించారు. స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. నీటి సమస్య తీర్చినందుకు కొలను హనుమంత్ రెడ్డికి స్థానిక మైనార్టీలు ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, శ్రీలత, డివిజన్ అధ్యక్షులు ఎండి.లాయక్, సమీర్ ఖాన్, షఫీ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసరావు, గఫ్ఫార్, అబ్బు పాల్గొన్నారు.

పొంగులేటిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో కొన్ని కాలనీల్లో వక్ఫ్ బోర్డ్ స్థలాల నెపం చూపిస్తూ.. సర్వే నెంబర్ 58 నుంచి 226 వరకు ఎలాంటి రిజిస్ట్రే షన్లు చేయకుండా సబ్ రిజిస్ట్రార్ నిలిపివేయడంతో, దానిని పునరుద్ధరించాలని కోరుతూ శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతిపత్రం అందజేశారు. అనుమతులతో పాటు సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నా.. రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం పట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి శ్రీశైలం గౌడ్ వివరించారు. ఈ సమస్యపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌కి ఆదేశాలు జారీ చేశారు. యథాతథంగా రిజిస్ట్రేషన్లు అయ్యేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, అప్పారావు, వెంకట రమణ య్యా ఓబుల్ రెడ్డి, సత్యం, హర్షారెడ్డి, రాజేష్, రాజీవ్ పాల్గొన్నారు.

కార్మికుడికి నష్టపరిహారం ఇప్పించిన రవిసింగ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్ లో, భవన నిర్మాణ ఓనర్ జమీన్ దగ్గర గత కొన్ని నెలల నుంచి పనులు చేస్తున్న.. మనీ అనే కార్మికుడు రావలసిన ఒక్క నెల వేతనం రాలేదు. ఓనర్ జమీన్ వేతనం ఇవ్వ కుండా మనీ మేస్త్రి కార్మికుడిని చాలా దురుసుగా మాట్లా డి బెదిరించి పంపించేవాడు. భవన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక.. వాళ్లకు తెలిసిన సన్నిహితుల ద్వా రా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు న్యాయం చేస్తాడని.. తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం దగ్గరికి వెళ్లి.. భవన నిర్మాణ కార్మికునికి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగింది. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణ ఓనర్ జమీన్‌తో మాట్లాడి మనీకి రావాల్సిన ఒక్క నెల వేతనం మొత్తం ఇప్పించడం జరిగింది. మనీ మేస్త్రి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న తనను ఒక దేవుడిలా మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో 125 - గాజులరామరం డివిజన్‌కి చెందిన రఫత్ ఉన్నిసా బేగం, 126 - జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తీకి చెందిన వెంకట దీక్షిత, కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన పి.దేవేందర్ యాదవ్‌ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని.. స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రఫాత్ ఉన్నిసా బేగం రూ.1,00,000, వెంకట దీక్షిత రూ.40,000దేవేందర్ యాదవ్, రూ.2,00,000లకు ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసానిస్తుందన్నారు.

బీజేపీ మతతత్వ విధానాలపై పోరాడాలి..

- ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం,
- సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శిగా ఎం. శంకర్ ఎన్నిక



నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్రంలో మతతత్వ బీజేపీ విధానాలపై పోరాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్గ్యారంటీలను అమలుకై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్మించాలని కూకట్‌పల్లి సీపీఐ(ఎం) మండల రెండవ మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల రెండవ మహాసభలు శ్రీ శ్రీనగర్ ఎంవి.భాస్కరరావు భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం, కార్య వర్గ సభ్యులు సిహెచ్ కృష్ణారావు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బీఎస్ సుదర్శన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మొదటగా సీపీఐ(ఎం)హైదర్ నగర్ శాఖ సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు రాజారావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాసభను ప్రారంభిచి.. వారు మాట్లాడుతూ అంతర్జాతీయంగా ప్రపంచ దేశాల్లో సంక్షోభాల కాలం నడుస్తున్నదని, వాటి నుంచి బయట పడడానికి సామ్రాజవాద దేశాలు ముఖ్యంగా అమెరికా సామ్రాజ వాద దేశం రష్యా, ఉక్రేన్‌కు మధ్య ఇజ్రాయిల్, పాలస్తీనా మధ్య గత రెండు సంవత్సరాలుగా యుద్ధం జరుగుతుందన్నారు. దీనివల్ల ఆయా దేశాల్లో ప్రజలు వేలాది మంది మరణించారని తెలిపారు. ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాలపై ప్రభావం పడుతుందని నిత్యాసరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ 400 సీట్లతో అధికారంలోకి వస్తానన్న గంభీరంతో ఎన్నికల్లో చావు తప్పి కన్నులొట్ట పోయినట్టు 240 సీట్లు వచ్చాయని.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మద్ధతుతో అలాగే బీహారులో నితీష్ కుమార్ మద్దతుతో మతతత్వ బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతత్వ విధానాల్ని కొనసాగిస్తుందన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ప్రజలు బీజేపీని తిరస్కరించారని అన్నారు. అలాగే భవిష్యత్తులో బీజేపీని పెరగనియ్యకుండా దాన్ని విధానాలపై నిరంతరం పోరాడాలని పార్టీ సభ్యులందరూ ఉక్కు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకై ప్రజలను సమీకరించి ఉద్యమాలు, పోరాటాలు చేయడానికి సిద్ధం కావాలన్నారు. కూకట్‌పల్లి మండలంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భవనాన్ని నిర్మించాలని తెలిపారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని, ఉచిత విద్యుత్తు, అలాగే గ్యాస్ సబ్సిడీ అందరికీ అమలు చేయాలని పేర్కొన్నారు. తదనంతరం సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల నూతన కమిటీని కార్యదర్శిగా ఎం.శంకర్ ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా వి శివప్రసాద్, కె.కృష్ణా నాయక్, ఎల్. డి. ప్రసాద్, ఎ. రంగారెడ్డి, పి. శ్రీకాంత్, పి.ధర్మారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం. నరసింహ, ఎం.సునీత, అనురాధ, జె.శివ రంజిత్, జి.వీరయ్య, సత్తయ్య, ఎం.రాములు, బి.శ్రీను, భాగ్యలక్ష్మి, జై.బాలరాజ్, బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు.

ఐఏఆర్ఈ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మహిధర్ రెడ్డికి డాక్టరేట్



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్‌లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న వీరం మహిధర్ రెడ్డికి డాక్టరేట్ వరించింది. విశ్వేశ్వ రయ్య టెక్నోలాజికల్ యూనివర్సిటీ, బెల్గామ్ నుంచి ఇటీవల మెకానికల్ ఇంజినీరింగ్‌లో డాక్టరేట్‌ను సాధించారు. ఈ డాక్టరేట్‌ను ఫిబ్రవరి నెలలో విశ్వవిద్యాలయం గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా అందించను న్నారు. అంకిత భావం నైపుణ్యానికి మంచి ఉదాహరణగా చెప్పుకునే మహిధర్ రెడ్డి, సబ్‌మెర్జిడ్ ఆర్క్ వెల్డింగ్‌లో ప్రాసెస్ పారా మీటర్ ప్రయోగాత్మకతలో పరిశోధన సాగించడానికి పరిశ్రమించిన ఆదర్శప్రాయుడని చెప్పావచ్చు. తమ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ డాక్టరేట్ సాధించిన టువంటి మహీధర్ రెడ్డిని అభినదిస్తూ.. జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని తోటి ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఫాకల్టీ యాజమాన్యం ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం గాజులరామారం డివిజన్ పరిధి రాంకీ నుంచి జయశంకర్ నగర్ వరకు జరుగుతున్న భూగర్భ డ్రయినేజీ పనులను ఆయా కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో డ్రయినేజీ, మంచినీటి పైప్ లైన్‌లు అక్కడక్కడ పగిలిపోవడంతో వర్షపునీరు, మురుగునీరుస్తంభించి.. ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. ఏ సమస్య ఉన్న తనకు తెలిపితే దగ్గరుండి చేయించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ నగర్ కాలనీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శ్రీ కీర్తి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో.. ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. వైద్య శిబిరాన్ని సందర్శించి.. స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బిపి, షుగర్ వంటి అన్ని జనరల్ పరీక్షలు ఉచితంగా నిరవహిస్తూ.. ఉచితంగా మందులు కూడా అందిస్తున్న కీర్తి హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తెలిపారు. వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాండు గౌడ్, శివరాజ్ గౌడ్, సిహెచ్. భాస్కర్, ప్రభాకర్, సదానంద్ గౌడ్, మల్లేష్, మహేష్, రమాదేవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వీజేఐటీ టెడెక్స్ మొదటి సమావేశం

- వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరు
- వృత్తి నైపుణ్యం, పరిశోధనాత్మకతపై చర్చా గోష్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

"పవర్ ఆఫ్ పెర్సిస్టెన్స్" అనే ఆలోచనతో విద్యా జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అటానమస్ తన మొదటి టెడెక్స్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విభిన్న రంగాలకు చెందిన నిపుణులు, ఆవిష్కరణ కర్తలు పాల్గొని వారి అనుభవాలను పంచుకున్నారు. సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ, ది సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ డైరెక్టర్ నిఖిల్ దేశాయ్, పర్వతారోహకురాలు హస్వి మురికి, మిస్ ఇండియా ఆంధ్రప్రదేశ్-2022 లిఖిత యలమంచి, తదితరులు ప్రసంగించారు. వారి చర్చలు పరిశోధనాత్మక కఠినత, న్యాయం, వ్యక్తిగత, వృత్తిపరమైన నైపుణ్యం, మూస పద్ధతులను విచ్ఛిన్నం చేయడానికి శిఖరాలను జయించడం, స్వతంత్రంగా నిర్వహించిన ఈవెంట్‌గా టెడెక్స్ వీజేఐటీ ఆలోచనలను పంచుకోవడానికి ఒక వేదికగా పని చేసింది. సాయి కీర్తన కూరపాటి ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆకాష్ మల్లారెడ్డి సహ-నిర్వహణలో టెడెఎక్స్ వీజేఐటీ వ్యాప్తి చెందడానికి విలువైన ఆలోచనలను జరుపుకోవడం ద్వారా టెడ్ స్ఫూర్తికి ఉదాహరణగా నిలిచింది. వీజేఐటీ చైర్మెన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిబాబారెడ్డి, డీన్ డాక్టర్ ఎ.పద్మజ, అకడమిక్ కో-ఆర్డినేటర్ శ్రీలత, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటాచలం వారి అమూల్యమైన సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, అన్ని డిపార్ట్‌మెంట్ల హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఫుడ్ కోర్ట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే





నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి దయార్ గూడ దగ్గర ఫుడ్ కోర్ట్‌ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రారంభించారు. నాణ్యమైన పదార్థాలు అందిస్తూ.. వినియోగదారుల మన్ననలు పొందలన్నారు. వ్యాపార అభివృద్ధిలో ముందుకు సాగాలని తెలిపారు.

బీఆర్ఎస్ హయంలో హైదరాబాద్ మహ నగరాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దాం..

కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్, కేటీఆర్ హైదరాబాద్ మహా నగరాన్ని ప్రపంచంలోనే ప్రత్యేకమైన నగరంగా తీర్చిదిద్దారని తెలిపిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో బాలాజీనగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్‌లు చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని.. హైదరాబాద్ మహా నగరాన్ని ప్రపంచంలోనే ప్రత్యేకమైన నగరంగా తీర్చిదిద్దా రని తెలిపారు. గత పదినెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, నగరంలోని అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా వెచ్చించలేని స్థితికి జీహెచ్ఎంసీ, జలమండలి విభాగాలు చేరాయని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మళ్ళీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందటం ఖాయమన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలు అందరూ తమదైన కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ వెంకటేష్ చౌదరి, నాయకులు, మహిళా మణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతి విద్యాలయ స్కూల్‌లో ఎడ్యుకేషన్ ఎక్స్ పో





నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ భారతి విద్యాలయ పాఠశాలలో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్స్ పో ఆకర్షణీయంగా జరిగింది. శనివారం పాఠశాల ప్రాంగణంలో ఎల్ కెజి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు, వివిధ రకాల నమూనాలు, ప్రాజెక్ట్ తయారు చేసి తీసుకొని వచ్చారు. పిల్లలు తెచ్చిన నమూనాలను పాఠశాల చైర్మెన్ ఇంద్రసేన రెడ్డి, హెడ్మాస్టార్, ఉపాధ్యాయురాళ్లతో కలిసి సందర్శించారు. విద్యార్థులు వారు తెచ్చిన ఇన్నోవేటివ్‌ల గురించి చక్కగా వివరించారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఉన్న ప్రతిభకు పదునుపెట్టడానికి ఇలాంటి ప్రదర్శనలు తోడ్పడుతాయని, పిల్లలు తెచ్చిన ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-ఓయూ

విద్యాశాఖ కమిషనర్ ఆకునూరి మురళిని స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం కలిసి స్పోర్ట్స్ సమస్యలపై, డీఎస్సీలో 1600 పీఈటీ అండ్ పిడీ పోస్టులు భర్తీ చేయాలని, జేఎల్ నోటిఫికేషన్‌లో కొత్తవారికి అవకాశం ఇచ్చి త్వరగా పోస్టులు భర్తీ చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజ్ గౌడ్, వెలిజాల నాగరాజు చాకలి, లెనిన్ యాదవ్ కోటేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఓయూ వీసీ నియామకం పట్ల హర్షం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ వీసీ ప్రొ.కుమార్‌ను టీపీసీసీ రాష్ట్ర నాయకులు దరువు ఎల్లన్న, దుర్గం భాస్కర్, ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓయూలో నాణ్యమైన విద్యను అందరికి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా విద్య విధి విధా నాలు ఉండాలని, అంతేకాకుండా విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచే విధంగా విద్య ఉండాలని సూచించారు. అందుకు విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యను పరిశ్రమలకు అనుసంధానం చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అందుకు ప్రభుత్వం నియమించిన ఓయూ వీసీతో విద్యలో సమూల మార్పులు, ఉపాధి అవకాశాలు చోటుచేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజరాజు జోషి, ప్రశాంత్, గోపాల్, అరుణ్, దేవేందర్, ఆంజనేయులు, శోభన్, శ్రీనివాస్, ప్రవీణ్, సంతోష్, పాల్గొన్నారు.

కులగణనపై అఖిలపక్ష కులసంఘాలతో చర్చించాలి



- ప్రశ్నావళిని బహిర్గతం చేయాలి
- కులగణనపై పబ్లిక్ హియరింగ్‌లో అభిప్రాయాలు, సూచనలు చేసిన అఖిలపక్ష కులసంఘాల ప్రతినిధులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇంటింటి సమగ్ర కులసర్వేకు సంబంధించిన ప్రశ్నావళిలో ఉండే అంశాలను బహిర్గతం చేసి అఖిలపక్ష కులసంఘాలతో చర్చించి సమగ్ర వివరాల సేకరణకు ప్రభుత్వం ముందుకు రావాలని కులసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్, తెలంగాణ బి.సి. ఉద్యోగుల ఫెడరేషన్‌లు సంయుక్తంగా కులగణనపై పబ్లిక్ హియరింగ్ కార్యక్రమాన్ని చేపట్టాయి. పబ్లిక్ హియరింగ్ జ్యూరీ ప్యానెల్‌గా జస్టిస్ వి.చంద్రకుమార్, బి.సి. కమిషన్ పూర్వ చైర్మెన్‌గా డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ పూర్వ ప్రొఫెసర్ బి.ఎల్. విశ్వేశ్వరరావులు వ్యవహరించారు.

కార్యక్రమానికి ప్రధాన సమన్వయ కర్తలుగా ప్రొఫెసర్ మురళీ మనోహర్, దేవుల సమ్మయ్యలు వ్యవహరించగా పబ్లిక్ హియరింగ్‌లో పెద్దఎత్తున బి.సి, ఎస్.సి,ఎస్.టి తదితర కులసంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్ని తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. పలు నిర్మాణాత్మక సూచనలను చేశారు. రాష్ట్రంలో కులసర్వే నిర్వహించడానికన్నా ముందే సమగ్రంగా అన్ని పక్షాలతో రాష్ట్రప్రభుత్వం చర్చలు, సమావేశాలు నిర్వహించాలన్నారు.బీహార్‌లో అక్కడి ప్రభుత్వం రాత్రింబవళ్లు కష్టపడి సమగ్ర కులసర్వే నిర్వహించిందని అయితే పలు నిర్దిష్ట విధానాలను అవలంభించక పోవడం వలన పాట్నా హైకోర్టు అక్కడి రిజర్వేషన్‌ల పెంపు చట్టాన్ని కొట్టివేసిందని పలువురు సాధికారికంగా వివరించారు. అలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని పద్ధతులను సమగ్రంగా ఆచరణలో పెట్టడం అవసరమని పలువురు సామాజికవేత్తలు, న్యాయ నిపుణులు సూచించారు. ఎన్యుమరేటర్స్‌గా ఎవరిని ఎంపిక చేస్తారో ఎన్యుమరేటర్స్‌కు శిక్షణ, వారు పాటించాల్సిన గ్రిడ్ రూపకల్పనలో అవలంభించాల్సిన పద్ధతుల మీద కూడా పబ్లిక్ హియరింగ్‌లో పలువురు సోదాహరణంగా అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బీహార్‌లో అక్కడి రాష్ట్రప్రభుత్వ శాఖ అయిన జి.ఎ.డి. ద్వారా కులసర్వేను నిర్వహించడం వలన పలు విమర్శలు,న్యాయపరమ్మైన ఇబ్బందులు,ఆ రాష్ట్రప్రభుత్వం ఎదుర్కొందని నేటి పబ్లిక్ హియరింగ్‌లో పలువురు న్యాయవాదులు ఆ వివరాలను సమావేశంలో చర్చించారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన కులసర్వే కమిషన్‌ను నియమించాలని, అందుకు అందుబాటులో ఉన్న కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ చట్టం-1952 ద్వారా సాధ్యమవుతుందన్నారు. బి.సి, కమిషన్ చట్టంలో సర్వే చేయడానికి వీలుగా పలు సవరణలను తీసుకొచ్చి, బి.సి కమిషన్‌ను కూడా ఇలాంటి కార్యక్రమాలలో పూర్తిగా ఉపయోగించుకోవచ్చునని పలువురు అభిప్రాయాలను వ్యక్తంచేశారు. అన్ని అభిప్రాయాలను పబ్లిక్ జ్యూరీప్యానెల్ వెంటనే ఒక నివేదిక రూపకల్పన చేసి, ప్రభుత్వానికి అందజేయనున్నట్టు సభకు అధ్యక్షత వహించిన దేవళ్ల సమ్మయ్య, సమన్వయకర్త కె.మురళీ మనోహర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు సుదర్శన్‌రావు,బాగయ్య,డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, సతీష్ కొట్టె, వినోద్ కుర్వ, డా.వేణుయాదవ్,డా.తుల్జారాం సింగ్,డా.విజయ్‌కుమార్, కె.పి. మురళీకృష్ణ, వితోబా,నరహరి, నిమ్మల వీరన్న, సి.హెచ్.ఉపేంద్ర, విజయేందర్‌సాగర్, పిల్లి రాజమౌళి, కొన్నె శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు అరెస్ట్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒంటరి మహిళ మెడలో మంగళసూత్రం తెంచుకుని వెళ్లిన వ్యక్తిని పోలీసులు 24 గంటల్లో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సార్ నగర్ ఏసీపీ వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం ఎస్సార్ నగర్ పరిధిలో నివసిస్తున్న అలంకూరి కృష్ణకుమారి ఈనెల 24న సాయంత్రం బయటికి వెళ్లి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి యాక్టివా స్కూటర్ పై వచ్చి మూడు తులాల మంగళసూత్రం గొలుసును తెంపుకొని వెళ్లాడు. ఆ సమయంలో మహిళకు మెడ పై గాయాలై కింద పడిపోయింది. వెంటనే తేరుకుని తన భర్త, కోడలితో కలిసి ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు, ఎస్సార్ నగర్ డిటెక్టివ్ పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించి దొంగతనం చేసిన వ్యక్తి బ్లాక్ షర్ట్ ధరించి టోపీ పెట్టుకుని యాక్టివా పై వెళ్లినట్టు గుర్తించారు అతనిని అమీర్పేటలోని గురుద్వారా వద్ద అరెస్టు చేశారు. నిందితుడు గుడిమెట్ల గోపీనాథ్ అని, అతను బోరబండ హబీబ్ ఫాతిమా నగర్ లో నివసిస్తూ గతంలో జియో కంపెనీలో ఫైబర్ టెక్నీషియన్‌గా పనిచేసినట్టు తెలిసింది. నిందితుడి వద్ద నుంచి మంగళసూత్రం, యాక్టివా మోటార్ సైకిల్, ఫోన్ రికవరీ చేసి అతన్ని శనివారం రిమాండ్‌కు తరలించారు. 24 గంటల్లో దొంగను అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్, ఎస్ఆర్ నగర్ డిటెక్టివ్ పోలీసులను ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డీఐ ఎం గోపాల్ అభినందించారు.

అంధుల పాఠశాలకు కంప్యూటర్ల వితరణ



నవతెలంగాణ- సిటీ బ్యూరో

దారుల్ షిఫాలోని అంధుల ప్రాథమిక పాఠశాలకు శనివారం కొల్లిన్స్ ఎరోస్పేస్ అనే సంస్థ వారు పాఠశాల విద్యార్థులకు రెండు కంప్యూటర్లను అందించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ రఘు, అసిస్టెంట్ మేనేజర్ సుష్మ మాట్లాడుతూ విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకొని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండడి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జావిద్, రవీందర్ రెడ్డి, అంజాద్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఓటరు అవగాహన
ప్రచార అవార్డుకు నామినేషన్ల ఆహ్వానం

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడంపై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్‌ల నుండి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్‌ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేయనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను డిసెంబర్ 10,2024 లోగా తమ సిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ-110001 చిరునామాకు పంపాలని పేర్కొన్నారు. ఈమెయిల్‌లో media-division@eci.gov.in కు పంపవచ్చుని, హిందీ లేదా ఇంగ్లీష్‌లో పంపించాలన్నారు. ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు, మరియు పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఫుల్ సైజ్ ఫోటో కాపీ/ న్యూస్ పేపర్ ప్రింట్ కాపీ/ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు. ఎంట్రీకి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈమెయిల్ ,తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు.

బంధాలకు గుర్తింపు 'మెన్ ఫర్ ఉమెన్'



- ప్రముఖ నటుడు శ్రీకాంత్
- రొమ్ము క్యాన్సర్ నివారణలో స్త్రీలకు మద్దతు ఇవ్వడానికి స్టార్ క్యాన్సర్ సెంటర్ కార్యక్రమం

నవతెలంగాణ - బంజారాహిల్స్

స్టార్ క్యాన్సర్ సెంటర్ స్త్రీలకు మద్దతు ఇవ్వడానికి రొమ్ము క్యాన్సర్ నివారణలో పురుషులు చురుకైన పాత్రని ప్రోత్సహించడానికి రూపొందించిన 'మెన్ ఫర్ ఉమెన్' అనే ప్రత్యేక కార్యక్రమం బంధాలకు నిజమైన గుర్తింపుగా నిలుస్తుందని పముఖ నటుడు శ్రీకాంత్ అన్నారు. రోగి త్వరగా కోలుకోవడానికి ఈ విధమైన సహకారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

స్టార్ హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపిచంద్ మన్నెం, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ గుడిపాటిలు మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ ఒక జీవితాన్ని మాత్రమే ప్రభావితం చేయదనీ ఇది కుటుంబంలోని ప్రతి ఒక్కరి హృదయాలను లోతుగా తాకుతుందన్నారు. మహిళలు తల్లి పోషణాత్మక స్ఫూర్తిని,సోదరి సున్నితమైన శ్రద్ధను భార్య భక్తిగల మద్దతును కూడగట్టేందుకు బలమైన మూల స్తంభాలుగా మారుతారన్నారు. ప్రియమైనవారి పక్కన నడుస్తూ, ప్రతి సవాళ్లను వారితో కలిసి ఎదుర్కొంటారన్నారు. దేశంలోని మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అత్యంత సాధారణంగా గుర్తించబడుతున్న క్యాన్సర్ అన్నారు. దేశంలో 2022 సంవత్సరంలోనే 216,108 రొమ్ము క్యాన్సర్ కేసులు నమోదయ్యాయని.. సంవత్సరానికి 2.3 మిలియన్ల మంది మహిళలు రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారని తెలిపారు. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 670,000 మంది మరణిస్తున్నారనీ భారతదేశంలో ప్రధానంగా యువతలో, యువ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ సంభవం రాబోయే సంవత్సరాల్లో గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారన్నారు. ఈ ప్రమాదాన్ని మార్చడానికి ఏకైక మార్గం ముందస్తుగా గుర్తించడం అని.. దీని గురించి అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమానికి సీఈఓ, డాక్టర్ రాహుల్ మేడక్కర్, సి ఓ ఓ,వాకా భాస్కర్ రెడ్డి,సీనియర్ కన్సల్టెంట్ అండ్ హెడ్సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ విపిన్ గోయల్,సీనియర్ కన్సల్టెంట్ అండ్ హెడ్మెడికల్ ఆంకాలజీ డాక్టర్ సాయినాథ్ భేతానభోట్ల,సీనియర్ కన్సల్టెంట్ అండ్ హెడ్క్లినికల్ హెమటాలజీ డాక్టర్ ఏ ఎం వి ఆర్,నరేంద్ర, అండ్ బీఎంటి తమ సహాయ సహకారాలు ఏ విధంగా ఉంటాయో వివరించారు.

సీనియర్ కన్సల్టెంట్ అండ్ హెడ్సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ విపిన్ గోయల్ మాట్లాడుతూ.. "రొమ్ము క్యాన్సర్ ఒంటరిగా పోరాడే యుద్ధం కాదు ఇది కుటుంబాలు, సమాజాలు మనం పంచుకునే బంధాలను లోతుగా ప్రభావితం చేస్తుందన్నారు.తొలి దశ గుర్తింపు చాలా ముఖ్యమైనప్పటికీ, అది ప్రయాణంలో ఒక భాగం మాత్రమే మరొకటి రోగి చుట్టూ ప్రేమ మద్దతు ఉండటం మన లక్ష్యం కేవలం వ్యాధిని చికిత్స చేయడమే కాదు, కుటుంబం మొత్తంగా మద్దతు ఇవ్వడం ద్వారా రోగి మానసికంగా ధృఢంగా ఉంటూ ధైర్యంగా కోలుకోగలుగుతాడని తొలి దశ గుర్తింపు బలమైన మద్దతుతో,మనం క్యాన్సర్ పోరాటంలో భయం నుండి ఆశకు మార్చగలమని ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తాం" అని తెలిపారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



- అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అభివద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ నూతన ఎగ్జికిటీవ్ ఇంజనీర్ పేర్రాజు నేతత్వంలోని ఇంజినీరింగ్ అధికారుల బందం శనివారం సాయంత్రం సితాఫలమండీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేతో సమావేశ మైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళికి అన్ని స్మశాన వాటికలలో ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని, రానున్న ఆల్ సోల్స్ డే ను పురస్కరించుకొని క్రిస్టియన్ స్మశాన వాటికలలో సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. లాలాపేట, అడ్డగుట్ట మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణ పనులతో పాటు వార్డు కార్యాలయం ఏర్పాటు పనులను పూర్తి చేయాలని, రోడ్ల తవ్వకాలను చేపట్టిన ప్రదేశాల్లో కొత్త రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సూచించారు. డీఈ ఈ స్వర్ణ లత, అధికారులు పాల్గొన్నారు.



బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, ఈ వివాహాలు బాలికల జీవితాలపై తీవ్రమైన దుష్ప్రభావాలు చూపుతాయని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు ఆమె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అమ్మాయిల జీవితాలు నాశనమవడమేగాక సమాజంపై ఆ ప్రభావం ఉంటుందని తెలిపారు. బాల్య వివాహం చేసుకున్న వారే కాకుండా, అలాంటి వివాహాలకు మద్దతు తెలిపిన వారు, పాల్గొన్నవారు శిక్షార్హులవుతారని చెప్పారు. బాల్య వివాహంతో పేదరికం, ప్రసూతి మరణాలు, శిశు మరణాలు పెరుగుతాయని, అలాగే కుటుంబాల్లో నిరక్షరాస్యత, హింస మరింత పెరుగుతున్నాయని తెలిపారు. బాల్య వివాహాల్లో పాల్గొన్న తల్లిదండ్రులు, బంధువులు కూడా చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని, ఈ వివాహాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేయర్ అన్నారు.



వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్

నవతెలంగాణ - బంజారా హిల్స్

వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన ఆహారాన్ని రెస్టారెంట్ల నిర్వాహకులు అందించి నమ్మకాన్ని పొందాలని ఫిషరిష్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ అన్నారు. శనివారం సోమాజిగూడ రాజ్‌భవన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శుభం గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రెస్టారెంట్లలో తినాలంటే చాలా మంది భయపడే పరిస్థితులు నెలకొంటున్నాయని చెప్పారు. రెస్టారెంట్ల నిర్వాహకులు శుచి, శుభ్రతతో పాటు నాణ్యతకు పెద్ద పీట వేస్తే మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రెస్టారెంట్లపై కూడా నిరంతర నిఘా పెడుతున్నదని, అందులో భాగంగానే నిత్యం తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రసాద్, చిన్మయి పాది, కాంగ్రెస్ సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు నారికేళ్ళ నరేష్, అరుణ్‌కుమార్, తరుణ్, సుభాష్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-బేగంపేట్

రామ్ గోపాల్ పేట్ డివిజన్‌లోని కలాసిగూడ జీహెచ్ఎంసీ కమ్యూనిటి హాల్‌లో శనివారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కిమ్స్ ఫౌండేషన్ రిసెర్చ్ సెంటర్, జనహిత సేవా ట్రస్ట్, మక్తాల ఫౌండేషన్, శివ శక్తీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, గైనకాలజి, పెడియాట్రిక్స్ విభాగాల వైద్యులు 202 మందికి బీపీ, షుగర్ లను పరీక్షించి, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని మందులను అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ద్వారా 90 మంది మహిళలకు హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి మాత్రలను అందజేశారు. శ్రీ భాస్కరా ఐ అండ్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో నేత్ర, దంత పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ ఫిజియోథెరపిస్టు ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోకాలు, నడుము నొప్పి ఉన్నవారికి ఎక్సర్సైజ్ లను చూపించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్ గౌడ్ నిర్వాహకులను అభినందించారు. పేద ప్రజలు ఉండే బస్తీల్లో ఉచిత వైద్య సేవలు ఎంతో అవసరమన్నారు. అనంతరం మక్తాల ఫౌండేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు జలందర్ గౌడ్ మట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. చిన్న ఆరోగ్య సమస్య ఉన్నప్పుడే వైద్యులను సంప్రదించడం ద్వారా చికిత్స పొందవచ్చునని సూచించారు. ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు నర్సింహమూర్తి, నంద కుమార్, శివశక్తి ఫౌండేషన్ ప్రతినిధి కల్యాణ్ కుమార్, మాజీ కార్పొరేటర్ అత్తల్లి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ రాంగోపాల్ పేట్ డివిజన్ జనరల్ సెక్రటరీ వి.అంజ నేయులు, విజయ్, మక్తాల ఫౌండేషన్ సభ్యులు సుబ్రమణ్యం, వేంకటచారి, యం. శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటును మత రాజకీయాల కేంద్రంగా మారుస్తున్నారు

- ఆ శక్తులపై ఉమ్మడిగా పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ - బంజారా హిల్స్

పార్లమెంటును మత రాజకీయాల కేంద్రంగా మారుస్తున్న శక్తులపై ఉమ్మడిగా పోరాడుదామని వక్తలు పిలుపునిచ్చారు. సీపీఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన 'హైదరాబాద్ ఇమేజ్‌ను దెబ్బతీసే మతోన్మాద రాజకీయ కుట్రలపై ప్రజలను చైతన్య పరచుదాం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విశ్లేషకులతో కలసి టీఎస్‌పీఎస్‌సీ మాజీ చైర్మెన్,రాజకీయ,సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడారు. మత రాజకీయాలు ఎట్ల జనాలను ప్రభావితం చేస్తాయో ఆ మత శక్తుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నాదో ఆనాడు భగత్ సింగ్ అద్భుతంగా రాజకీయ వ్యాసాలు రాశారని గుర్తు చేశారు. 100 సంవత్సరాల తర్వాత కూడా ఇవ్వాళ ఈ దేశంలో మత రాజకీయాలు ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూ అసలు సమస్యలను పక్కదారి పట్టించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సిన పార్లమెంటును నేడు మతోన్మాద శక్తులు మతవిద్వేషాలకు కేంద్రంగా మల్చుకొని ప్రజల మధ్య విభజన తీసుకొస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని తెలిపారు. పౌరసత్వం, వివాహం, విడాకులు, వంటి విషయాలలో ప్రభుత్వాలు ప్రజల అసహనానికి గురైతున్నారన్నారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు మతతత్వ శక్తులు నిరంతరం ఘర్షణ సష్టించడం వల్ల జరిగిన అల్లరిలో అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఆ రోజుల్లో వామపక్ష ప్రజాస్వామిక శక్తులు మైత్రి సంఘాలు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని పెంపొందించడంలో క్రియాశీలకమైన పాత్ర పోషించాయని గుర్తు చేశారు. నేడు తెలంగాణ రాజకీయాలను తమ వైపు తిప్పుకొని అధికారంలోకి రావాలనుకుంటున్న మతోన్మాద శక్తుల కుట్రలను పసిగట్టి వాటిని ఎదుర్కోవడానికి కమ్యూనిస్టు పార్టీలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నరసింహా మాట్లాడుతూ ఎంఐఎం, బీజేపీలు కలిసి మతతత్వ రాజకీయాలు చేస్తూ సామాన్య ప్రజలను బలి చేస్తున్నాయని అన్నారు. ఈ రెండు పార్టీలు తమ వ్యాపారాలు అభివద్ధి చేసుకుంటూ రాజకీయ ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్నారన్నారు. వీరికి ఏ రకమైన నష్టం లేదు కానీ సామాన్య ప్రజలు వీరి మత్తుతత్వ ఉద్రేక ప్రసంగాలకు లోనై తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో జరిగిన మత ఘర్షణల వల్ల అనేకమంది జైలుకు వెళ్లారని, రౌడీ షీటర్లుగా వారి పై కేసులు నమోదయ్యాయన్నారు. వీరికి ప్రభుత్వం నుంచి ఎటువంటి రుణాలు పొందే పరిస్థితి ఉండదు... చాలామంది ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు. చివరికి జీవితంలో పెండ్లీలు కూడా చేసుకోలేని దుర్భర పరిస్థితికి గురయ్యారన్నారు. ప్రజలు ఈ రెండు రాజకీయ పార్టీల పట్ల మెలకువతో ఉండాలని సూచించారు. బీజేపీ నార్త్ ఇండియాలో కోల్పోయిన ఎంపీ సీట్లను సౌత్ ఇండియాలో పొందడానికి అనేక కుట్రలకు పాల్పడుతున్నదని తెలిపారు.

ప్రజలు మౌలిక సమస్యల కోసం పోరాటాలు చేస్తుంటే వాటి నుంచి పక్కదారి పట్టించడం కోసం కొన్ని మత శక్తులు రాజకీయాలు చేస్తున్నాయని తెలిపారు. అలాగే నగరం చుట్టూ పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా కొత్త కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేయటం ద్వారా స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే అవకాశం లేకుండా చేస్తున్నారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవికుమార్, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి , స్వచ్ఛంద సేవా సంస్థల తెలంగాణ కన్వీనర్ డాక్టర్ ఆలేటి ఆటం, సామాజిక కార్యకర్త కనిజ్ ఫాతిమా,కోవ సంస్థ నాయకులు మజార్, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ ఇక్కట్లు కలిగిస్తున్నారని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 లో ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారపు తోపుడుబండ్లను జీహెచ్ఎంసీ సర్కిల్ 18, టౌన్ ప్లానింగ్ అధికారులు ట్రాఫిక్ పోలీసుల సహకారంతో తొలగించారు.
నవతెలంగాణ - బంజారాహిల్స్

కంటోన్మెంట్‌లో
అందని ద్రాక్షగా ఆరు గ్యారెంటీలు..!

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గారెంటీలు ప్రస్తుతం కంటోన్మెంట్ అందని ద్రాక్షగా మారాయని స్థానిక ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఏ ఒక్క పథకం కూడా ఇక్కడ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ కనీసం ఉచిత మంచినీరు కూడా అమలు కావడం లేదని కంటోన్మెంట్ ప్రజలు చెబుతున్నారు. హామీలపై గెలిచిన ఎమ్మెల్యే.. పథకాలు అమలుపై నిర్లక్ష్యంగా ఉంటున్నారని ప్రజలు అంటున్నారు. ఒక షాదీ ముబారక్ .. కల్యాణ లక్ష్మీ తప్ప ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇతర పథకాలు అమలు కావటం లేదంటూ స్థానికులుగా గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యంగా ఇక్కడ పెద్ద మురికివాడలైన అన్నా నగర్, ఇందిరమ్మ నగర్, రసూల్‌పురాలో కూడా కనీసం జీరో కరెంట్ బిల్లు కూడా అమలు కావడం లేదన్నారు. అలాగే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత మంచి నీటి పథకం కూడా ఇక్కడ అమలు కావడం లేదని, వద్ధులకు పెన్షన్లు ఇంకా అనేక గ్యారంటీలు అర్హులైన వారికి అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరుచుకుపడుతున్నారు. ఇదిలా ఉంటే ఇటీవలనే నిర్వహించిన డిజిటల్ సర్వే నియోజకవర్గంలో తూతూ మంత్రంగానే జరుగుతోందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు ఇప్పటికీ అనేక బస్తీలలోకి వెళ్లకపోడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. ఏదేమైనా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందంటూ పలు రాజకీయ నాయకులు, ప్రతిపక్ష పార్టీల వారు విమర్శిస్తున్నారు.

11

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
ఆదివారం | అక్టోబర్ 27, 2024 | www.navatelangana.com

రోగులకు ఔషధ మొక్కలు పంపిణీ

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.



ఈ నెల 29న 9వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ , భారత ప్రభుత్వం అక్టోబర్ 21 నుంచి 29 వరకు వరకు పలు కార్యక్రమలు చేపట్టవాల్సిందిగా ఆదేశించింది. ఈ మేరకు ఎర్రగడ్డలోని ఆయుర్వేద వైద్య కళాశాలలో ఆయుర్వేద వైద్యులు శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆస్పత్రిలో ద్రవ్యగున విభాగానికి చెందిన అధ్యాపకసలు, పీజీ వైద్య విద్యార్థులు, సందర్శకులకు, రోగులకు ఆయుర్వేద ఔషధ మొక్కల గురించి వివరించి ఉచితంగా వాటిని పంపిణీ చేశారు. అలాగే గహవైద్యంలో భాగంగా సుగంధ ద్రవ్యాల ఔషధ గుణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. సీహెచ్ రమాదేవి , వైస్ ప్రిన్సిపాల్ డా. పీ. యశోద , ఆసుపత్రి సూపింటెండెంట్ డా మమత ,ఆర్ఎంఓ డా రామ్ బాయి , ద్రవ్యగుణ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ (ఐ/సీ) డా జి స్వరూప రాణి , డా బాబు రావు, డా నరసింహ, డా విశ్వనాథ్ పాల్గొని ఘనంగా నిర్వహించారు .

ఒకే గొడుగు కింద మహిళలకు అన్ని రకాల చికిత్సలు..

- పెట్లబుర్జ్ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజినీ

నవతెలంగాణ - ధూల్ పేట్



మహిళల ప్రసవానికే కాదు ఒకే గొడుగు కింద అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని పెట్లబుర్జ్ ఆధునిక ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజినీ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. మహిళలకు ఆరోగ్య శ్రీ కింద అన్ని రకాల క్యాన్సర్, బీపీ, షుగర్, బ్లీడింగ్(మెనోపాస్), ముట్టు అగి పోవడం, పీసీఓడీ వంటి అన్ని రకాల వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తు న్నామన్నారు. ప్రత్యేకంగా పిల్లలు పుట్టడం లేదని ప్రయివేటు ఆసుపత్రి లక్ష్యాల్లో ఖర్చు చేస్తున్న మహిళలకు ప్రభుత్వ ఆస్పత్రిలో అధునాతన ఐవీఎఫ్ (సంతాన సాఫల్య) చికిత్సలు ప్రారంభమవుతాయని తెలిపారు. బ్లడ్ బ్యాంక్, మిల్క్ బ్యాంక్, చిల్డ్రన్స్ కేర్, టిఫ్ఫా స్కాన్ వంటి అన్ని రకాల సేవలు అందిస్తున్నామన్నారు. ఆసుపత్రి కి వచ్చిన మహిళలకు అన్ని రకాల చికిత్సలు పొందవచ్చని సూచించారు.



ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నవతెలంగాణ-ఓయూ

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా టీజీసీఓఎస్టీ సౌజన్యంతో రెండు రోజుల జాతీయ సదస్సును శనివారం ఓయూ గణిత విభాగంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదటి రోజు గణిత శాస్త్ర విభాగ అధిపతి ప్రొ. కష్టా రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. రెండో రోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ గోవర్ధన్ (రిటైర్డ్) శ్రీనివాస్ రామానుజన్ గణితంలో అందించిన సేవలను కొనియాడుతూ, ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో గణిత విద్యార్థుల పాత్రను వివరిస్తూ విద్యార్థులను మోటివేట్ చేశారు. తదనంతరం క్విజ్, వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తతీయ బహుమతులను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీరయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు కిషన్, సురేందర్ రెడ్డి, ధన లక్ష్మి , హరిసింగ్ నాయక్, నాగరాజు, రామేశ్వర్ , వెంక టలక్ష్మి, కిరణ్, ఫణీంద్ర, శ్రీనివాస్, చిత్ర , రామకృష్ణ రెడ్డి రీసెర్చ్ స్కాలర్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.



చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల 2024 పోస్టర్‌ను హైదరాబాద్ జిల్లా విద్యాధికారి రోహిణి చేతులు మీదుగా శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.... విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంచడానికి జన విజ్ఞాన వేదిక నిరంతరం కృషి చేస్తుందని అభినందించారు . చెకుముకి సైన్స్ టెస్ట్ ల ద్వారా విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికితీస్తున్నారని కొనియాడారు. చెకుముకు సైన్స్ సంబరాలు 32 ఏండ్లుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది నిర్వహించే చెకుముకి సంబరాల్లో విద్యార్థులంతా పాల్గొనాలని సూచించారు . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి తగు సహాయ సహకారాలు అందించాల్సిందిగా విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను కోరారు.

బాల-బాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసమై.. నవంబర్ 7న పాఠశాల స్థాయి, నవంబర్ 21న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిల్లో సైన్స్ టెస్ట్ (సంబురాలు) నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 14,15,16 తేదిల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా, సోషల్ మీడియా సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్పీ లింగ స్వామి, జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి ఎం .రవీంద్రబాబు, నగర నాయకులు చంద్రశేఖర రావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్‌ను కలిసిన టీజేఎస్ నాయకులు



నవతెలంగాణ-అల్వాల్

తెలంగాణ ప్రభుత్వ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్‌గా ఎన్నికైన ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంను ఆయన స్వగృహంలో మేడ్చల్ మల్కాజిరి జిల్లా టీజేఎస్ పార్టీ నాయకులు ఏర్పుల దయాకర్, టీజేఎస్ ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి శ్రీనివాస్, దయాకర్ గౌడ్, బ్రాహ్మణపల్లి సుధాకర్‌లు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఇటిక్యాల పురుషోత్తం గతంలో నిజాం కాలేజ్‌లో డిపార్టుమెంట్ ఆఫ్ ఎకనామిక్స్ హెచ్‌ఓడిగా పని చేశారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కీసర

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఘట్కేసర్ మండలం ఇస్మాయిల్ ఖాన్ గూడకు చెందిన వి.గుమ్మడి (48) తన స్నేహితులతో పాటుగా రాంపల్లి దయారాలోని జూబ్లీ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఉన్న జఫ్ఫార్ ఖాన్ గూడ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. చేపలు పడుతూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు. మృతదేహన్ని పోస్టుమార్టం కోసం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు వి. గుమ్మడి (ఫైల్)

డాక్టర్ ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శన



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఎస్ రావు విజ్ఞాన ఉత్సవాల్లో భాగంగా సౌత్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్‌ను శనివారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమంలో భాగంగా ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్ రావు ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఎంతోమ కృషి చేశారని తెలిపారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు సమాజంలోని రుగ్మతలకు ఎదురొడ్డి నిలబడ్డారని చెప్పారు. అలాగే విద్యను అభ్యసించి దేశానికి ఎంతో సేవ చేశారని తెలిపారు. మహా మనిషి డాక్టర్ ఏఎస్‌రావు డాక్యుమెంట్ ఫిలిం ప్రదర్శించడంతో ఆయన సేవలు అందరికీ తెలుస్తున్నాయని చెప్పారు. ఏఎస్‌రావు బయోపిక్‌లోని పలు సంఘటనలు ఎన్నో తమ గుండెలను హత్తుకున్నాయని హాజరైన ప్రతినిధులు చెప్పారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాట్లాడుతూ.. ఈ సినిమా ఇక్కడ ప్రదర్శించడం ఎంతో బాగుందని అన్నారు. డాక్టర్ ఏఎస్‌రావుతో నేను కూడా కొన్ని విషయాల్లో సంప్రదించానని గుర్తు చేసుకున్నారు. ఈ డివిజన్‌కు డాక్టర్ ఏఎస్ రావు డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి కృషి చేశానన్నారు. వారు చేసిన సేవలు కృషి దేశానికే గర్వకారణం అని చెప్పారు. ఈ సినిమాకు ఉత్తమ బయోపిక్ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అని చెప్పారు. అనంతరం సీతారామ మూర్తి తదితరులు ప్రసంగించారు. శ్రీమన్నారాయణ వందన సమర్పణ చేశారు. అందరూ డాక్టర్ ఏఎస్ రావుకు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు హాజరయ్యారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు నగర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చీకటి మామిడి దగ్గర గొల్లగూడెంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎన్ఎఫ్‌సీ చీఫ్ ఎక్సూటివ్ కోమల్ కపూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామీణ పేదలకు వైద్య సేవలు అందించటం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో ఈసీఐఎల్ కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్ అనిల్ బృందం కండ్ల పరీక్షలు, దమ్మాయిగూడ పద్మసాయి డెంటల్ క్లినిక్ డాక్టర్ దినేష్ బృందం దంతాల పరీక్షలు, నాగార్జున నగర్ సన్‌సీడ్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ అన్వేష్ బృందం బీపీ, షుగర్‌తో పాటు జనరల్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ప్రోగ్రాంలో క్లబ్ అధ్యక్షురాలు ఎం. శ్రీదేవి, కార్యదర్శి చనమోలు వరప్రసాద్, మోహన్, నవీన్, మణితో పాటు ఎంఎఫ్‌సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తేజావత్, రూప్‌చంద్, మహేందర్, బాలభీమ్, వసంతరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

జనవిజ్ఞాన వేదిక కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్ సంబరాలు-2024 గోడపత్రికను కాప్రా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బాపురెడ్డి కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెకుముకి సైన్ సంబరాలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయని చెప్పారు. ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంచుతాయని తెలిపారు. ఇప్పటివరకు ఇలాంటి సైన్స్ సంబరాలలో పాల్గొన్న అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయి పదవుల్లో ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి పిట్టల నాగరాజు మాట్లాడుతూ.. బాల-బాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం నవంబర్ 7న పాఠశాల స్థాయి, నవంబర్ 21న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిల్లో సైన్స్ టెస్ట్ నిర్వహించనునట్టు తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 14,15,16 తేదిల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులతో పాటు కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మారుతీ రావు, సుభద్ర, రాధిక, ప్రభాకర్ పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



- ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం యువత ముందుండి కృషి చేయాలని ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాన్ని నిర్మూలిద్దాం..యువతను కాపాడుకుందాం అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్థాల మూలంగా యువత భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. అందరం కలిసి యువతను కాపాడుకుందామని సూచించారు. కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, గ్రేటర్ హైద్రాబాద్ కార్యదర్శి బి.ఎస్ కృష్ణ, ఉపాధ్యక్షులు కొల్లూర్ భీమేష్, మహేష్, ఉప్పల్ పి.వై.ఎల్ నాయకులు నవీన్, వీరన్న, సురేందర్, రవి, సిద్ధూ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కురుమ సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లోని బీరప్పస్వామి కల్యాణ మండపం ప్రాంగణంలో ఉప్పల్ కురుమ సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు కురుమ సంఘం రాష్ట్ర నాయకులు గొరిగే మల్లేష్ కురుమ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కురుమ యువత కమిటీ, కురుమ మహిళా కమిటీ, కురుమ ఉద్యోగ కమిటీ, పంచాయతీ కమిటీలను ఎన్నుకోనున్నట్టు పేర్కొన్నారు. సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వాహకులుగా గొరిగే కృష్ణ కురుమ, ఎన్నికల అధికారి ప్రొఫెసర్ రామాంజనేయులు కురుమ, డాక్టర్ కంకల్ల ఎలెందర్ కురుమ వ్యవహరిస్తారని తెలిపారు.

సర్కార్ బడులు గాడిన పడేనా..?

- అందుబాటులోకి ఎఫ్ఎసీ ఎంఈవోలు
- కొత్త టీచర్లు సైతం ఇటీవలే విధుల్లోకి..
- పకడ్బందీ పర్యవేక్షణపై సర్కారు ఫోకస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్కారు బడుల బలోపేతం కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించింది. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీ ప్రక్రియతో పాటు తాజాగా డీఎస్సీ నియామకాలు సైతం చేపట్టింది. ఇటీవల మండలానికో ఎఫ్ఎసీఎం ఎంఈవోను నియమించింది. ఇది వరకు ఒక్కో ఎంఈవోకు మూడు, నాలుగు మండలాల ఇన్‌చార్జి బాధ్యతలు ఉండటంతో పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగలేదు. ప్రస్తుతం జిల్లాలో ఇద్దరు రెగ్యులర్ ఎంఈవోలు ఉండగా, మిగతా 13 మండలాలకు ఆయా మండలాల్లోని సీనియర్ హెచ్‌ఎంలకు ఎంఈవో బాధ్యతలను అప్పగిం చారు. వీరు వారానికి మూడు పాఠశాలలు తప్పనిసరిగా విజిట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తనిఖీలు



చేపడితే బడులు బాగుపడే అవకాశాలు లేకపోలేదు.

దుమ్మా పంతుళ్లకు చెక్ పడేనా..?

పేద విద్యార్థులు చదివేది సర్కారు బడుల్లోనే. అయితే కొంత మంది గురువులు సమయపాలన పాటించకపోవడం, ఇష్టారీతిన వ్యవహరించడంతో విద్యార్థుల చదువులకు నష్టం వాటిల్లుతుంది. మరికొందరు ఉపాధ్యాయులు సక్రమంగా బడి బాట పట్టడం లేదు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకరిద్దరు ఉపాధ్యాయులు ఉంటే బడికి హాజరుకాకపోయినా రిజిస్టర్ అటెండెన్స్ వేసుకుంటున్నట్టు సమాచారం. ఇది వరకు జిల్లాలో ఇద్దరు రెగ్యులర్ ఎంఈవోలతోపాటు మరో ఇద్దరు ఇన్‌చార్జి ఎంఈవోలు మాత్రమే పని చేసేవారు. ఒక్కో ఎంఈవోకు మూడేసి మండలాల చొప్పున బాధ్యతలు ఉండటంతో వారు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టలేదు. ఇది దుమ్మా పంతుళ్లకు కలిసి వచ్చింది. ప్రస్తుతం మండలానికో ఎంఈవో అందుబాటులోకి రావడం, పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలనే ఉన్నతాధికారుల ఆదేశాలు పరిస్థితిని మెరుగుపరిచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

మూలనపడ్డ బయోమెట్రిక్..!

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇదివరకు బయోమెట్రిక్ యంత్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేసింది. ఉదయం, సాయంత్రం వేళల్లో వీటి ద్వారా హాజరు వేయడంతో చాలా మంది సమయపాలన పాటించారు. దాదాపు గతేడాది నుంచి ఈ మిషన్లు మూలన పడ్డాయి. వాటి నిర్వహణ చేపట్టే సంస్థ గడువు ముగియడంతో పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రస్తుతం విద్యార్థులకు ఫేస్ రికగ్నైజ్ సిస్టమ్ ద్వారా హాజరు తీసుకుంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం బయోమెట్రిక్ కానీ, ఇతర ఏ యాప్ ద్వారా హాజరు వేయడం లేదు. దీంతో పలువురు ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు ఉన్న విధంగా టీచర్లకు సైతం ఎస్ఆర్ఎస్ అమలు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

విధుల్లో చేరిన కొత్త ఉపాధ్యాయులు

ఇటీవల డీఎస్సీ-2024 ద్వారా జిల్లాలో 82 టీచర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. దీంతో ఉపాధ్యాయ ఖాళీల కొరత కొంత మేర తీరింది. ఈ కొత్త ఉపాధ్యాయులు ఇటీవలే విధుల్లో చేరారు. ఇక పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందనుంది.

జర్నలిస్టులు ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

జర్నలిస్టులు ఐక్యతతో మెలిగి తమ హక్కులు సాధించుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం శనివారం అణుపురం కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ఉప్పల్, కాప్రాలో ప్రెస్ క్లబ్‌లకు సొంత భవనాలకు నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే- ఐజేయూరాష్ట్ర అధ్యక్షుడు కే.విరహత్ అలీ మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజ హితాన్ని కాంక్షిస్తూ సామాజిక స్పృహతో పనిచేస్తేనే ప్రజల విశ్వాసం, ఆదరాభిమానాలు పొందుతారని తెలిపారు. జర్నలిస్టుల



విలువలను దిగజార్చే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, జే.ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు మెరుగు చంద్ర మోహన్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీ రెడ్డి, గుండరపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రత్యేక నిధులు తెచ్చి డివిజన్‌ను అభివృద్ధి చేస్తా



- కార్పొరేటర్ కూతాడి సాయి కుమార్
- డ్రయినేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ - జవహర్‌నగర్

ప్రత్యేక నిధులు తీసుకువచ్చి డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి పనులను చేపడుతానని కార్పొరేటర్ కూతాడి సాయి కుమార్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 20వ డివిజన్‌లో జై హనుమాన్ కాలనీ వరకు కాలనీవాసుల సొంత నిధులతో చేపట్టిన డ్రయినేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ వాసులు చేపడుతున్న పనులకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ భూమ విజయపాల్, కాలనీ అధ్యక్షులు తలారి నర్సింహులు, భూమ కరుణాకర్, నాగేందర్, నీలావతి, రాజు, గుడ్ల నాగేష్, ఎండీ మౌళి, బర్మావాస్, ఎల్లేష్, యాదగిరి, సాయిబాబా, రాజిరెడ్డి, ఎండి అబ్దుల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మచ్చ బొల్లారంలో భారీ చోరీ..కేసు నమోదు



నవతెలంగాణ-అల్వాల్

పుట్టిన రోజు వేడుకలకు రాజమండ్రికి వెళ్లి తిరిగి వచ్చే సరికి ఇంట్లోని బంగారు, వెండి ఆభరణాలు దోచుకెళ్లిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రేమ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న శివరాం ప్రసాద్ అనే వ్యక్తి పుట్టినరోజు వేడుకల కోసం కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రికి వెళ్లి తిరిగి వచ్చేలోపు తన ఇంట్లోని 15 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. ఇదే విషయంపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

ధర్మ సేవా స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ల సమావేశం

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పారిశ్రామిక వాడలో గల న్యూక్లియానిస్ కంపెనీలో ధర్మ సేవా స్వచ్ఛంద సంస్థ చైర్మెన్ జక్కుల నిశాంత్ రెడ్డి అధ్యక్షతన సంస్థ కో ఆర్డనేటర్ల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ప్రహారి క్లబ్‌కు మద్దతుగా ధర్మసేవా సచ్ఛంద సంస్థ పని చేస్తుందన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ధీర సాధికారత పేరుతో యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా యోగా, ధ్యానం, ఆటలు, వ్యాయామాలు సహజ జీవనశైలి, దేశభక్తి వంటి అనేక రకాల అవగాహనా కార్యక్రమాలను ఎప్పటి నుంచో నిర్వహిస్తున్నామనితెలిపారు. చర్లపల్లి పరిశ్రమిక వాడలో త్వరలో అవగాహనా సదస్సులు నిర్వహించ బోతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థలోని వివిధ విభాగాల కన్వీనర్లు అనీల్ రెడ్డి, ఉమా గుప్తా, మనోహర్, నరేష్, సునీల్, నవీన్, సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.

క్రాకర్స్ అమ్మేవారు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : శామీర్‌పేట ఎస్‌హెచ్ఓ శ్రీనాథ్



- క్రాకర్స్ షాప్ నిర్వాహకులతో సమావేశం

నవతెలంగాణ-శామిర్‌పేట

క్రాకర్స్ అమ్మేవారు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శామిర్ పేట ఎస్‌హెచ్‌ఓ శ్రీనాథ్ సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా శనివారం టపాసుల దుకాణ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రాకర్ షాప్ వద్ద ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా నీటిని, ఇసుకను, అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. టపాకాయలు అమ్మే సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-కీసర

మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీలోని 6,16,20 వార్డులల్లో రాజసుక్ సాగర్, గౌరీ ఎంక్లేవే, గోపికృష్ణ కాలనీ, వికాస్ నగర్ కాలనీలో సీఎం ఆదేశాల మేరకు జిల్లా మంత్రి దూదిల్ల శ్రీధర్ బాబు చొరవతో రూ.38లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ,వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలా..? మున్సిపాలిటీలా..?

- అయోమయంలో ప్రజానీకం
- బీఆర్ఎస్ నాయకలు తాళ్ల జగదీష్ గౌడ్



నవతెలంగాణ-శామిర్‌పేట

తమ గ్రామాలను పంచాయితీలుగా కొనసాగిస్తారా.. లేక మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేస్తారో తెలియని అయోమయంలో మూడుచింతపల్లి, శామీర్‌పేట్ మండలాల ప్రజలు ఉన్నారని బీఆర్ఎస్ నాయకులు తాళ్ల జగదీష్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. మూడుచింతలపల్లి మండలంలోని 13 గ్రామాలు, శామిర్ పేట మండలంలోని 7గ్రామాల ప్రజానీకం తమ గ్రామాలు గ్రామపంచాయతీలుగానే కొనసాగుతాయా.. లేక మూడుచింతలపల్లి మండలాన్ని ఒక మున్సిపాలిటీ, శామిర్‌పేట మండలంలోని 7గ్రామాలను కలిపి ఒక మున్సిపాలిటీగా చేస్తారా తెలియని అయోమయంలో ప్రజానీకం ఉన్నారని తెలిపారు. దీంతో గ్రామాల్లో రాజకీయ అనిచ్చితి ఏర్పడిందన్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి ఎనిమిది నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేక అధికారులను నియమించి పాలన సాగిస్తుందన్నారు. రాజకీయ నాయకులు, అధికారులు నలుగురు కలిసిన చోట గ్రామ పంచాయతీలా.. మున్సిపాలిటీలా..అని చర్చించుకుంటున్నారని తెలిపారు. ఇక కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్‌లు పెట్టి ఒకరు మున్సిపాలిటీలు చేస్తారని, మరొకరు గ్రామపంచాయతీలుగానే ఉంటాయ ని ఆందోళన చెందొద్దని తలోమాట చెబుతున్నారన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం తాత్సారం చేయడం మంచిదికాదని, దీంతో అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. రెండు మండలాల్లోని గ్రామాలను గ్రామ పంచాయతీలుగా కొనసాగిస్తారో.. లేక మున్సిపాలిటీలు చేస్తారో ప్రకటన విడుదల చేయాలని కోరారు.

ఘనంగా కోటేశ్వరి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా (హెచ్‌ఆర్‌ఓఏఐ) గ్రేటర్ హైదరాబాద్ సెక్రటరీ కోటేశ్వరి జన్మదినోత్సవం సందర్భంగా శనివారం హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా మల్కాజిగిరి లీగల్ సెల్ అధ్యక్షురాలు దుర్గా ఆధ్వర్యంలో కోటేశ్వరిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గా మాట్లాడుతూ.. కోటేశ్వరి జీవితంలో ఉన్న స్థాయికి ఎదిగి, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ అడ్వైజర్ కమిటీ మెంబర్ పి. ఆశ, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు కృష్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల మహా ధర్నాను విజయంవంతం చేయాలి



- బీఆర్టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్

నవతెలంగాణ-మేడ్చల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ డిమాండ్ చేశారు. నవంబర్ 5వ తేదీన నగరంలోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నా వాల్ పోస్టర్‌ను శనివారం ఆటో డ్రైవర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టిన రేవంత్ సర్కార్ ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బ తీసిందని వాపోయారు. కుటుంబాలను పోషించలేక ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్టీయూ అధ్యక్షులు పరమేష్, నాయకులు వినోద్, రాజు గౌడ్, ఎల్లయ్య, మిరుదొడ్డి శ్రీనివాస్, శంకర్, నర్సింహా, కుమార్, నర్సింహా, కృష్ణ, సుధాకర్, ఆంజనేయులు, సుక్క యాదయ్య, బాబు, శ్యామ్, తిరుమల్, హరిబాబు, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విజేత టెక్నో స్కూల్ విద్యార్థులు



- అభినందించిన స్కూల్ యాజమాన్యం

నవతెలంగాణ-శామిర్‌పేట

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామ పరిధిలోని విజేత టెక్నో స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల చైర్మెన్ రామ్ రెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 25న వికారాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో అండర్-17 బాలుర విభాగంలో వై. జస్వంత్, అంకుష్ రెడ్డి, అండర్ -14 బాల బాలికల విభాగంలో అక్షిత, శ్రావణి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 28,29,30తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్, విద్యార్థులను అభినందించారు.

ఇలా శుభ్రం చేద్దాం...

మన ఆహ్లాదం, ఆరోగ్యం వంటింటి శుభ్రత తోనే సాధ్యం. ఇంట్లో వస్తువులు వివిధ రకాల పాత్రలు ఎప్పటికప్పుడు కడిగి మురికి చేరకుండా చూసుకోవాలి. దీనికి మార్కెట్లో లభ్యమయ్యే సబ్బులు, పౌడర్లతోపాటు కొన్ని చిట్కాలు కూడా అవసరం.

- టీకప్పులు, చిన్న జాడీలు, సున్నితమైన గాజు, పింగాణీ వస్తువులను శుభ్రపరిచేప్పుడు సింకు అడుగున ఒక పాత బట్టని అమర్చుకో వడం మరవద్దు. ఎ
- క్రాకరీ ఇంటి అందాన్ని మరింత ఇనుపడింపజేస్తాయనడంలో సందేహం లేదు. మరి అవి మరింత కాంతిని సంతరించుకోవాలంటే మామూలుగా కడిగిన వస్తువులను ఒకసారి ఉప్పు కలిపిన మంచినీటిలో ముంచి తీయాలి.
- రాగి వస్తువులు కొత్తవాటిలా మెరవాలంటే వాటిని కడిగేప్పుడు క్లీనింగ్ పౌడర్‌కు కాస్త సిట్రిక్ యాసిడ్ జత చేయాలి.
- బౌల్స్, జ్యూస్ జార్స్ లాంటి గ్లాసు వస్తువులను ఉప్పు కలిపిన నీటితో రుద్ది కడగాలి.
- జిగురు (గమ్)తో అంటించిన స్టిక్కర్లు, తుప్పు మరకలు లాంటివి తొలగించడానికి వాటిని కిరోసిన్‌లో కాసేపు నానపెట్టి ఆ తరువాత శుభ్రపరచుకోవాలి.
- టీ కప్పు లోపల అడుగు భాగం, స్పూను, గరిటల వంపులు - సులభంగా శుభ్రపరచలేని ఇలాంటి వాటిలో మరకలు పడకుండా ముందుగానే జాగ్రత్తగా మెలగడం అవసరం. అవి తొలగించడానికి క్లీనింగ్ సోప్‌తోపాటు గోరువెచ్చని నీటిని ఉపయోగించాలి. ■

ఎన్నో చెప్పాలి తల్లీ..

ప్రతి కుటుంబంలో పిల్లలు ఉంటారు. పిల్లలు బాగుండాలని, మంచి పేరు తెచ్చుకోవాలని, సంఘంలో గౌరవంగా బతకాలని ప్రతి తల్లిదండ్రులూ కోరుకుంటారు. అయితే నేటి ఆధునిక జీవితంలో పిల్లలతో గడపటానికి తల్లిదండ్రుల దగ్గర సమయం లేదు. దానితో పిల్లలకు చాలా విషయాల పట్ల అవగాహన ఉండటం లేదు. పిల్లలకు మొదటి గురువు తల్లే కనుక, తల్లి తన బిడ్డలకు ఎటువంటి విషయాలు చెప్తుంది అనే దానిపై ఓ తల్లిగా తపన పడుతూ నా బిడ్డకు ఉత్తరాలు రాస్తూ అవగాహన కల్పించాలని భావించాను. ప్రతి అమ్మాయికీ ఇది ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో 'అమ్మ లేఖ'కు మానవి పేజీ ద్వారా శ్రీకారం చుట్టారు.

అమ్మ లేఖ

ప్రియమైన నేను గీతికకు
అమ్మ రాయునది:

ఎలా ఉన్నావ్? ఉద్యోగం ఎలా ఉంది? చూస్తూ ఉండగానే ఎంత పెద్ద దానివి అయిపోయావు. 'అప్పుడే ఉద్యోగం చేస్తోందా? నిన్న, మొన్నటి వరకు నా చేతుల్లో పెరిగిన చిట్టితల్లి' అనిపిస్తుంది. నా బంగారు తల్లీ... ఇప్పుడు ఒంటరిగా లోకంలో బతకడానికి ముందడుగు వేశావు. నీకు తెలియని రాష్ట్రంలో, ఎవరూ తెలియని చోటికి ఉద్యోగం కోసం నాకు ధైర్యం చెప్పి మరీ ముందుకు వెళ్లావు. అందుకు నిన్ను అభినందిస్తున్నాను. ఇది ఎంతో సాహసం, మానసిక స్థైర్యం ఉన్నవారికి మాత్రమే సాధ్యం. నీలో అది నిండుగా ఉన్నందుకు ఓ తల్లిగా గర్వపడుతున్నాను.

నువ్వు మొన్నటి వరకు మా దగ్గర పెరిగిన దానివి. అంటే తల్లిదండ్రుల చాటు బిడ్డవి. ఒక్కసారిగా మమ్మల్ని వదిలి చదువు కోసం, ప్రాజెక్టుల కోసం ఇతర రాష్ట్రాలలో ఉంటూ భాషరాని చోట నిన్ను నువ్వు తీర్చిదిద్దుకుంటున్నావు. అమ్మ నాన్నల కష్టాన్ని అర్థం చేసుకుని చదువు పైనే దృష్టి పెట్టి ఒక మంచి విద్యార్థినివిగా పేరుతెచ్చుకున్నావు. మాకు చాలా సంతోషాన్ని అందించావు. ఇప్పుడు నువ్వు ఉద్యోగస్తురాలివి అయ్యావు. కనుక లోకం పోకడ కూడా తెలుసుకోవాలి కాబట్టి నీకు ఎన్నో విషయాలు చెప్పాలి. నీవల్ల సమాజానికి కూడా ఎంతో కొంత మేలు జరగాలని నా ఆకాంక్ష. నీతో పంచుకోవ డానికి అనేక విశేషాలు ఉన్నాయి ఒక్కొక్కటి చెప్తాను. నేను నీకోసం రాసే ప్రతి విషయం నీ ఎదుగుదలకి పునాది కావాలని కోరుకుంటూ...

మీ అమ్మ

- పాలపర్తి సంధ్యారాణి

అమ్మాయికి విలువైన సూచనలు



ఈ రోజుల్లో పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉంటోంది. ఇలాంటి సమయంలో పిల్లలకు తల్లిదండ్రుల విలువైన సూచనలు చాలా అవసరం. ముఖ్యంగా అమ్మాయిల పూర్తి స్థాయి అభివృద్ధికి తల్లిదండ్రుల గైడెన్స్ కీలకం. పిల్లలు తమ తప్పులు, అనుభవాల నుంచి నేర్చుకుంటారు. ఇదే సమయంలో ముఖ్యమైన జీవిత పాఠాలు తల్లిదండ్రుల నుంచే తెలుసుకుంటారు. అందుకే అమ్మాయిలకు యుక్త వయసు వచ్చినప్పటి నుంచే తల్లిదండ్రులు కొన్ని విషయాలు అర్థమయ్యేలా చెప్పాలి. భవిష్యత్తు గురించి అవగాహన కల్పించాలి. టీనేజీకి వచ్చిన అమ్మాయిలకు ఇంట్లో పెద్దవాళ్లు ముఖ్యంగా మెన్‌స్ట్రువల్ హెల్త్, సెక్సువల్ ఇంటిమసీ, హెల్తీ బౌండరీస్ క్రియేట్ చేయడం.. వంటి విషయాలు అర్థమయ్యేలా చెప్పాలి. వారి జీవితాలను ప్రభావితం చేయడంలో తల్లిదండ్రులే కీలక పాత్ర పోషించాలి. నిపుణుల సూచనల ప్రకారం.. టీనేజ్ కుమార్తెలకు తల్లిదండ్రులు నేర్పాల్సిన విలువైన జీవిత పాఠాలు ఏవో తెలుసుకుందాం.

ఆడపిల్లలు ఓ వయసుకు వచ్చాక శారీరక మార్పులు జరుగుతాయి. అందుకే పునరుత్పత్తి ఆరోగ్యం, సెక్సువల్ ఇంటిమసీ గురించి వారికి అవగాహన కల్పించడం అవసరం. సెక్స్ గురించి మాట్లాడటానికి మన దేశంలో తల్లిదండ్రులు ఇబ్బంది పడతారు. మీకు కష్టంగా ఉన్నప్పటికీ నిపుణుల సలహాలు తీసుకుని మీ అమ్మాయికి అన్ని విషయాలు అర్థమయ్యేలా చెప్పడం చాలా ముఖ్యం. అన్‌ప్రొటెక్టెడ్ సెక్స్, ఎర్లీ ఏజ్ సెక్స్ రిస్కుల గురించి వాస్తవాలు వివరించాలి.

మెన్‌స్ట్రువల్ హెల్త్

పీరియడ్స్ మహిళ జీవితంలో ఓ భాగం. స్త్రీగా ఎదుగుతున్నప్పుడు, శరీరం బిడ్డను కనే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని మీ అమ్మాయికి చెప్పాలి. 4-5 రోజులు ప్రతి నెలా పీరియడ్స్ రావడం, రక్తస్రావం వంటివన్నీ వివరించాలి. ఆమెకు ప్రతి అడుగులో గైడెన్స్ చేయడానికి మీరున్నారనే భరోసా ఇవ్వండి.

శరీరంతో ఆరోగ్యకరమైన సంబంధం

శరీరంలో, శరీర భాగాల్లో ఏవైనా లోపాలు ఉంటే వారిపై సమాజం ఎలాంటి వివక్ష చూపుతుందో అందరికీ తెలుసు. అందానికి ప్రజలు ఎంత ప్రాధాన్యం ఇస్తారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకే మీ అమ్మాయి తనను తాను ప్రేమించుకోవడం, తన శరీరాన్ని దాని లోపాలతో సహా అంగీకరించడం నేర్పండి. ఎవ్వరూ పర్ఫెక్ట్ కాదని గుర్తు చేయండి. కాలక్రమేణా ఎదగడానికి, మెరుగుపడటానికి ఆమెను ప్రోత్సహించండి. కానీ ఇతరులను సంతోష పెట్టడానికి ఆమెలోని మంచిని ఎప్పుడూ మార్చవద్దు. ప్రతి బాడీ టైప్ బ్యూటిఫుల్‌గా ఉంటుంది. తమపై పాజిటివ్ వ్యూ డెవలప్ చేసుకోవడం అలవాటు చేయండి.

స్నేహాలు

ప్రపంచంలోని కోట్లాది మంది వ్యక్తుల్లో, మంచి స్నేహితులను ఎంచుకోవడం చాలా కష్టం. మీరు ఎంచుకున్న స్నేహితులు మీకు ముఖ్యం. వారే మీ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తారు. అందుకే తల్లిదండ్రులు తమ ఆడపిల్లలు హెల్తీ ఫ్రెండ్‌షిప్ కలిగి ఉండాలే ప్రోత్సహించాలి. నిజమైన స్నేహాలు ఎలా ఉంటాయో చూపించాలి. స్నేహితులను ఇంటికి ఆహ్వానించి వారిపై అవగాహన పెంచుకోవాలి.

ప్రాక్టికల్‌గా ఉండటం

ఇతరులను సంతోషపెట్టడానికి మిమ్మల్ని మీరు ఎప్పటికీ మార్చుకోకూడదు. జెండర్‌తో సంబంధం లేకుండా అందరూ ఇది గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా అమ్మాయిలు ప్రాక్టికల్‌గా ఆలోచించేలా మోటివేట్ చేయాలి. లవ్, రిలేషన్‌షిప్స్ గురించి ఆలోచించడానికి మెచ్యూరిటీ రావాలని తెలియజేయాలి.

వెనకాడవద్దు

సాధారణంగా ఏ లోటు లేకుండా పిల్లల్ని జాగ్రత్తగా పెంచాలని తల్లి ఆరాటపడుతుంది. కూతురుకి సంబంధించిన అన్ని విషయాలనూ దగ్గరుండి మరీ చూస్తుంది. కానీ లైంగిక జ్ఞానాన్ని అందివ్వడానికి ఎందుకో వెనకాడుతోంది. ఈ విషయంలో బిడ్డకు కనీస అవగాహన కల్పించకపోవడం రేపటి సమాజాన్ని కలవరపెడుతోంది. యుక్త వయసులో లైంగిక పరిజ్ఞానం లేక ఎందరో అమ్మాయిలు నయవంచకుల చేతుల్లో మోసపోతున్నారు. దీనంతటికీ కారణం తల్లితో అంతగా మాట్లాడే చనువు లేకపోవడం. సెక్స్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో తెలియకపోవడం. ఎందుకంటే మీరు బతికున్నంత వరకు కంటికి రెప్పలా చూసుకుంటారు. కానీ ఏదైనా అనుకోని సంఘటన జరిగితే.. ఆ ప్రభావం వారిపై జీవితాంతం ఉంటుందనే విషయాన్ని మరచిపోకూడదు. ■

ఇవి కూడా చెప్పండి

- పరిచయస్తులు, బంధువుల ఒడిలో కూర్చోవద్దని హెచ్చరించండి.
- మీ కూతురే కదా అని.. తన ఎదుట మీరు బట్టలు మార్చుకోవడం వంటివి చేయొద్దు.
- 'ఇతను నిన్ను పెళ్లి చేసుకుంటాడు. నీ భర్త అవుతాడు' అని చెప్పి భవిష్యత్తులో జరిగే అనర్థాలకు కారణం కావొద్దు.
- బయట పిల్లలతో ఆడుకునేటపుడు ఏమేం ఆటలు ఆడుతున్నారో గమనించండి.
- ఎవరితోనైనా అసౌకర్యంగా అనిపిస్తోందని చెప్పినపుడు వారితో వెళ్లు, కూర్చో, మాట్లాడు అని బలవంతపెట్టకండి.



- గలగల మాట్లాడే అమ్మాయి ఒక్కసారిగా మౌనం వహిస్తే కారణం ఏంటో అడిగి తెలుసుకోండి.
- సెక్స్ అంటే సరైన అవగాహన కల్పించండి. లేదంటే సమాజం దాని గురించి తప్పుగా చెబుతుంది.
- సెల్‌ఫోన్, కంప్యూటర్ లాంటి సాంకేతికత పరికరాలను ఉపయోగించే ముందు అందులో పేరెంట్ కంట్రోల్ మోడ్ ఉండేలా చూసుకోండి.
- మూడేండ్ల వయసు నుంచే శరీర శుభ్రతపై అవగాహన ఏర్పరచండి. వేరొకరితో చనువుగా ఉండే ముందు ఆలోచించమని చెప్పండి.
- హాని కలిగించే వస్తువులను, కుటుంబీకులను పిల్లల నుంచి దూరంగా పెట్టండి.
- సమూహాల మధ్య నిలబడాల్సి వస్తే ఎలా జాగ్రత్తపడాలో తెలపండి.
- ఎవరి మీదనైనా మీ పిల్లలు ఫిర్యాదు చేస్తే ఆ విషయాన్ని విస్మరించకండి.
- ఏదైనా సమస్యను ధైర్యంగా ఎదుర్కొనేలా వారికి విలువలు నేర్పండి.

వికలాంగులకు సామాజిక భద్రతేది?

(మొదటిపేజీ తరువాయి)

వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేస్తున్నారనీ, దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని భర్తీ చేయటానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగ ఉద్యోగులకు ప్రమోషన్లలో కేంద్రం రిజర్వేషన్లు అమలు చేయటం లేదన్నారు. ప్రభుత్వ సహాయాన్ని పొందుతున్న ప్రయివేట్ సంస్థల్లో 5శాతం ఉద్యోగాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సకలాంగుల క్రీడాకారులకిస్తున్న ప్రాధాన్యత వికలాంగ క్రీడాకారులకు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకల్యాలకు సర్టిఫికెట్లు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. వైకల్య ధృవీకరణ పత్రం పొందేందుకు 2016 ఆర్‌పీడీ చట్టానికి సవరణలు చేయాలనీ, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల విద్యా అభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక, గ్రామీణ పరిశోధనా సంస్థ 2014 నివేదిక ప్రకారం 44 శాతం మంది పిల్లలు అభ్యాసన కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. హెల్త్ వరల్డ్ నివేదిక ప్రకారం 78శాతం మంది పిల్లలు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. వికలాంగుల విద్యా పర్యవేక్షణ కోసం ప్రత్యేక నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లెప్రసీ వ్యాధి నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ మానసిక ఆరోగ్య సర్వే 2015-16 రిపోర్ట్ ప్రకారం 10.6శాతం మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారనీ, 70శాతం మందికి వైద్యం అందుబాటులో లేదని అన్నారు. రైల్వేని ప్రయివేట్ పరం చేయటానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదనీ, వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో వికలాంగులకు జాబ్ కార్డులు ఇచ్చి, 200రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం అమలు వల్ల వికలాంగులు చదువులకు దూరమవుతారని చెప్పారు. వికలాంగులకు వారి పిల్లలకు 25శాతం సీట్లను ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక పథకాలు అమలు చేయాలన్నారు. హక్కుల సాధన కోసం దేశ వ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తాం..
ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య

వికలాంగుల సంక్షేమ శాఖ బలోపేతానికి రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్య తెలిపారు. వికలాంగుల సంక్షేమ శాఖలో సమస్యలు పేరుకుపోతు న్నాయని వాపోయారు. 33 జిల్లాల్లో ఇన్‌చార్జి అధికారులతో ఆ శాఖ నడుస్తోందనీ, దీంతో వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చిందనీ, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖలో అవసరమైన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో వికలాంగుల పరికరాలు తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల న్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమలు చేస్తామని తెలిపారు. మహాసభకు అధ్యక్ష వర్గంగా కె వెంకట్, సాయమ్మ, భుజంగరెడ్డి, ప్రకాశ్, సత్యనారాయణ వ్యవహరించారు.

జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదించింది. అయితే, కౌన్సిల్ చైర్‌పర్సన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజన్ ప్రకాశ్ దేశాయ్ నుంచి ఈ విషయంలో భిన్నాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ.. నివేదికకు సమర్థన లభించటం గమనార్హం. ఈ నివేదిక కేంద్రానికి ప్రధానంగా మూడు ప్రతిపాదనలను చేసింది. అందులో మొదటిది.. దేశంలో జర్నలిస్టుల రక్షణ, భద్రత కోసం జాతీయ చట్టాన్ని ప్రకటించటం. అలాగే, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్ట్‌కు మరిన్ని అధికారాలు కలిగించాలనీ, ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాతో వ్యవహరించే విధానంపై పోలీసులకు అవగాహన కల్పించటం, చట్టాన్ని అమలు పరిచే సంస్థల ప్రవర్తన నిబంధనలను క్రోడీకరించాలని నివేదిక పేర్కొన్నది.

ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడి

టెహరాన్ : హిజ్బుల్లా చీఫ్ నస్రల్లాను హత్య చేసిందన్న ఆగ్రహంతో ఈ నెల 1న ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాదాపు 200 క్షిపణలతో దాడి చేసింది. దానికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ శనివారం టెహరాన్‌పై దాడులకు పాల్పడింది. ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారు జామునుండే వరుస దాడులకు దిగింది. దాదాపు 20లక్ష్యాలపై దాడులకు పాల్పడింది. ఈ దాడులకు దాదాపు వంద విమానాలను బరిలోకి దింపింది. తమ వైమానిక రక్షణ వ్యవస్థలు ఆ దాడులన్నింటినీ విజయవంతంగా తిప్పికొట్టాయని ఇరాన్ పేర్కొంది. ఈ దాడుల్లో ఇద్దరు సైనికులు మరణించారని, కొన్ని ప్రాంతాల్లో పరిమిత నష్టం జరిగిందని పేర్కొంది. శుక్రవారమంతా జరిగిన పరిణామాలను అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు ఎప్పటికప్పుడు తెలియజేశామని ఇజ్రాయిల్ అధికారి ఒకరు తెలిపారు. శనివారం నాటి ఆపరేషన్ గురించి జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివాన్‌కు కూడా తెలియజేశామన్నారు. కాగా, ఇరాన్‌పై దాడిని సౌదీ అరేబియా, ఇరాక్‌లతో సహా పలు ముస్లిం దేశాలు తీవ్రంగా ఖండించాయి. పలువురు ప్రపంచ నేతలు ఈ దాడిని ఖండిస్తూ, ఇజ్రాయిల్ సంయమనంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయిల్‌పై క్షిపణులను ప్రయోగించడానికి ఇరాన్ ఉపయోగించిన స్థావరాలనే లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ విమానాలు దాడులకు దిగాయని ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. చమురు స్థావరాలపై దాడి జరిగిందా? లేదా? అనేది వెంటనే తెలియరాలేదు. మరోవైపు ఇజ్రాయిల్ చర్యలపై స్పందించే విషయంలో తాము తొందరపడబోమని ఇరాన్ ఎంపీ అహ్మద్ ఆజమ్ వ్యాఖ్యానించారు. అలాగే వెనుకాడబోమని కూడా స్పష్టం చేశారు. 'మమ్మల్ని మేం రక్షించుకునే హక్కు మాకు వుంది. అందుకు తగినట్లే స్పందిస్తాం.' అని ఆయన పేర్కొన్నారు.

ఇరాన్ పోలీసు కాన్వాయ్‌పై దాడి
10మంది పోలీసు అధికారుల మృతి

రెస్టివ్ ఆగ్నేయ ఇరాన్‌లో శనివారం పోలీసు కాన్వాయ్‌పై జరిగిన దాడిలో 10మంది అధికారులు మరణించారని స్థానిక మీడియా తెలిపింది. ఇరాన్ రాజధాని టెహరాన్‌కు 1200 కిలోమీటర్ల దూరంలో గోహర్ కుహ్‌లో ఈ దాడి జరిగిందని పేర్కొంది. కొంతమంది దుండగులు ఈ దాడికి పాల్పడ్డారని ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇర్నా వార్తా సంస్థ వెల్లడించింది. అంతకుమించి వివరాలు పేర్కొనలే దు. ఈ దాడికి సంబంధించి అనుమానితులెవరినీ గుర్తించలేదు. ఏ గ్రూపు కూడా ఈ దాడికి తమదే బాధ్యత అని ప్రకటించలేదు. ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో ఈ దాడి కూడా చోటు చేసుకోవడం గమనార్హం.

అక్రమ వలసలపై వేటు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. 2024 ఆర్థిక సంవత్సరంలో 1,60,000మందిని వెనక్కి పంపించారు. 145కి పైగా దేశాలకు 495 పైగా అంతర్జాతీయ విమానాల్లో వీరిని పంపారు. ఇందులో భారత్ కూడా వుంది. అక్రమ వలసలను తగ్గించేందుకు అమెరికా అనుసరించే మార్గాల్లో ఇదొకటి. గతేడాది కాలంలో కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్తాన్, చైనా, భారత్‌లతో సహా పలు దేశాలకు ఇలా తరలింపులు జరిగాయి.

మా స్వేచ్ఛను హరించే జీవోను రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

బాట పట్టారు. వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఆందోళన చేశారు. ఇబ్రహీంపట్నంలో కుటుంబ సభ్యులతో కలిసి కానిస్టేబుళ్లు రాస్తారోకో చేశారు. పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించే యత్నం చేయగా తోపులాట జరిగింది. ఈ క్రమంలో పలువురిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.బెటాలియన్‌లో పని చేసే కానిస్టేబుళ్ల స్వేచ్ఛను హరించే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా పరిధిలోని 12వ బెటాలియన్ కానిస్టేబుళ్లు పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో నిరసన తెలిపారు. పోలీస్ అమరవీరుల వారసులను పురస్కరించుకొని నిర్వహించాల్సిన బైక్ ర్యాలీని రద్దుచేసి బెటాలియన్ లోపల నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నల్లగొండ ఎస్పీ శరత్ చంద్రపవర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బెటాలియన్ ఉద్యోగం అంటే మానసిక ప్రశాంతత కోల్పోతున్నామని, ఒకరోజు తప్పించి ఒక రోజు విధులు నిర్వహించే విధంగా నిబంధనలు తేవాలని, ఎస్పీకి అటాచ్ చేయాలని కానిస్టేబుళ్లు కోరారు. కుటుంబాలకు, తమ పిల్లలకు సమయం ఇచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెటాలియన్ కానిస్టేబుల్స్ సమస్యలను సావధానంగా విన్న ఎస్పీ డీజీపీ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.వరంగల్ జిల్లాలోని మామునూరు ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ కార్యాలయం ముందు కానిస్టేబుళ్లు బైటాయించి ధర్నా చేశారు. ఇటీవల కుటుంబ సభ్యులు ఆందోళన చేసిన సంగతి విదితమే. శనివారం కానిస్టేబుళ్లు ప్రత్యక్షంగా ఆందోళనలకు దిగారు.

ఉద్యోగులకు అండగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి)

పాటు యావత్తు మంత్రివర్గం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని అన్నారు. ఉద్యోగుల సమస్యలను మంత్రివర్గంలో చర్చిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పెండింగ్ బిల్లులన్నీ రెండు వారాల్లోపు ఆ సమస్యను పరిష్కరిస్తామనీ, దాన్ని మొదటి ప్రాధాన్యతగా తీసుకుంటామని వివరించారు. ఉద్యోగ జేఏసీ ఇచ్చిన 53 డిమాండ్లపై దీపావళి తర్వాత మంత్రివర్గ ఉపసంఘం శాఖల వారీగా సంఘాలతో సమావేశాలను నిర్వహిస్తుందని అన్నారు. ఆర్థికపరమైనవి, ఆర్థికేతర అంశాలను విభజించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కులగణన విషయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి సహకరించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రజలు, రైతులు, మహిళలతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఆర్థికేతర విషయాలపై వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఐదు డీఏల బకాయిలు నగదు రూపంలో చెల్లించాలి : ఉద్యోగ జేఏసీ

శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిని నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించాలనీ, 2023, జులై ఒకటి నుంచి నగదు ఇవ్వాలని సూచించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం, ఉద్యోగులు సమాన వాటాతో ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని తెలిపారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని పేర్కొన్నారు. 317 జీవోలోని లోపాలను సవరించాలనీ, బాధిత ఉద్యోగుల అన్ని ఫిర్యాదులనూ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో క్యాడర్ స్ట్రెంథ్‌ను మంజూరు చేయాలని కోరారు. హెచ్‌వోడీ ఉద్యోగులకు సచివాలయంలో 12.5 శాతం కోటాను సర్దుబాటు చేయాలని తెలిపారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ నేతలు ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, కటకం రమేష్, పోచయ్య, కృష్ణయాదవ్, దేవరకొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

దూది రైతు దు:ఖం

(మొదటిపేజీ తరువాయి)

రూరల్ మండలం కొనుగోలు కేంద్రంలో 9 మంది రైతులకు చెందిన కేవలం 269 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొన్నారు. మిగిలిన కేంద్రాల్లో ఎక్కడా ఒక్క క్వింటా కూడా అమ్మిన దాఖలాలు లేవు. వర్షాల కారణంగా పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. సీసీఐ 8-12 శాతం తేమ ఉంటేనే కొనుగోలు చేస్తుంది. 8శాతం తేమ ఉంటే రూ.7,501, 9 శాతం ఉంటే క్వింటాల్‌కు రూ.75 తక్కువగా, 10శాతం ఉంటే రూ.150, 11శాతం ఉంటే రూ.225, 12 శాతం ఉంటే రూ.300 తక్కువగా రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. అయితే 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే మాత్రం ఆ పత్తిని సీసీఐ కొనుగోలు చేయదు. కానీ అధిక మొత్తం పత్తిలో 20-30 శాతం తేమ ఉండటంతో సీసీఐకి విక్రయించకుండా ప్రయివేటుగా అమ్ముకుంటున్నారు. పత్తి రైతు ఖాతాల సమాచార నిమిత్తం సీసీఐ 'కాటన్ అల్లై' యాప్‌ను తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. తేమశాతం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సరైన రేటు రాదని భావించి స్థానికంగానే అమ్ముకుంటున్నామని రైతులు చెబుతున్నారు. అత్యవసరం లేని రైతులు కొందరు ఆరబెట్టి ఇంట్లోనే నిల్వ చేసుకుంటున్నారు. నవంబర్ 15 తర్వాత సీసీఐ కొనుగోళ్లు ఊపందుకోవచ్చని మార్కెటింగ్‌శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

వర్షానికి పత్తి నేలకారింది

వనవాసం రామయ్య, రైతు, గుండెపూడి

ఎడతెరపి లేని వర్షాలకు పత్తి నేలకారింది. ఎకరానికి రూ.20వేల పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే మూడు, నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. పెట్టిన పెట్టుబడులు కూడా వస్తాయో లేదోనని భయంగా ఉంది.

ఉమ్మడి ఆదిలాబాద్‌లో...

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మార్కెట్‌కు తొలి పత్తిని తీసుకొచ్చిన రైతులకు కనీసం ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కూడా లభించడం లేదు. 8 నుంచి 12శాతం లోపు తేమ ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తామని సీసీఐ నిబంధనలు విధించింది. కానీ తొలి పత్తి కావడం.. ఇటీవల వర్షాలు కురవడం.. సహజంగానే వాతావరణంలో తేమ ఉండటంతో ఈ ప్రభావం మార్కెట్‌కు తీసుకొచ్చిన పత్తిలో కనిపిస్తోంది. మార్కెట్‌లో కొనుగోళ్లు ప్రారంభమైన శనివారం మొత్తం 11వేల 101 క్వింటాళ్ల పత్తి కొనుగోళ్లు జరిగాయి. ఇందులో సీసీఐ 838 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసింది. మిగతా 10262క్వింటాళ్లను ప్రయివేటు వ్యాపారులు కొనుగోలు చేశారు. మరోవైపు ప్రయివేటు వ్యాపారులు క్వింటాల్‌కు కేవలం రూ.7150 మాత్రమే నిర్ణయించారు. అయినా.. తేమ పేరిట ధరలో భారీగా కోత విధిస్తుండటంతో తీవ్ర నష్టం వాటిల్లుతోంది. తొలిరోజున రైతుల ఆందోళన కారణంగా తేమతో సంబంధం లేకుండా (గుడుగోన) పద్ధతిలో క్వింటాల్‌కు రూ.6840చొప్పున కొనుగోలు చేశారు.

- ఆదిలాబాద్ గ్రామీణ మండలం చాందా(టి) గ్రామానికి చెందిన రైతు దుమాల అశోక్ 10.61క్వింటాళ్ల పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7521 ఉండగా తేమతో సంబంధం లేకుండా వ్యాపారులకు క్వింటాల్‌కు రూ.6840చొప్పున విక్రయించారు. రైతు అమ్మిన మొత్తం పత్తికి రూ.72,572 ధర వచ్చింది. కానీ వాస్తవంగా ప్రభుత్వ మద్దతు ధరతో విక్రయిస్తే రూ.78,960 రావాల్సి ఉంటుంది. ఈ లెక్కన సదరు రైతు రూ.6300వరకు నష్టపోవాల్సి వచ్చింది. వీటికి అదనంగా వాహనం అద్దె మరో రూ.4వేలు చెల్లించాల్సి ఉంటుంది.



ధర రాకపోవడంతో చాలా నష్టం
పసుల లచ్చన్న, రైతు, జందాపూర్

మార్కెట్‌లో రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కూడా లభించకపోవడం బాధాకరం. 18క్వింటాళ్ల పత్తిని విక్రయించాను. మద్దతు ధర లభించకపోవడంతో సుమారు రూ.11వేల వరకు నష్టపోవాల్సి వచ్చింది. తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేయడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

ఆధునిక క్రికెట్‌లో స్పిన్‌ను బాగా ఆడే జట్టుగా టీమ్ ఇండియాకు పేరుంది. భారత ఆటగాళ్లు సైతం నెట్ సెషన్లలో పెద్దగా స్పిన్‌పై సాధన చేసేందుకు పెద్దగా ఇష్టపడేవారు కాదు. కానీ ప్రాక్టీస్ సెషన్లలోనూ పేస్‌ను జాగ్రత్తగా ఎదుర్కొనేవారు. స్పిన్ ఆడటంలో భారత ఆటగాళ్లను మాస్టర్స్‌గా పరిగణించేవారు. గణాంకాలు సైతం అందుకు అద్దం పట్టేవి. ఫలితంగా, సొంతగడ్డపై భారత్‌ను ఓడించటం ఆసీస్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, కివీస్ వంటి మేటీ జట్లకు సైతం అసాధ్యంగా మారింది.

భారత ఆటగాళ్లు స్పిన్ మాస్టర్స్‌మనే భ్రమల నుంచి బయటకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. 2021 నుంచి భారత క్రికెటర్లు తిరిగే బంతిని ఆడేందుకు తికమక పడుతున్నారు. భారత పిచ్‌లపై మన స్పిన్నర్లు, ప్రత్యర్థి స్పిన్నర్లపై పైచేయి సాధించగా.. మన బ్యాటర్లపై ప్రత్యర్థి జట్ల బ్యాటర్లు పైచేయి సాధించటం కొంపముంచింది. ఫలితంగా సొంతగడ్డ కంచుకోట బీటలువారింది.

తిరిగే బంతికి విలవిల!

శ్రీనివాస్‌దాస్ మంతటి

2017 పుణె టెస్టు. భారత్‌పై ఆస్ట్రేలియా 333 పరుగుల తేడాతో గెలుపు. 2021 చెన్నై టెస్టు. 227 పరుగుల తేడాతో ఆతిథ్య భారత్‌పై ఇంగ్లాండ్ విజయం. 2024 హైదరాబాద్ టెస్టు. భారత జట్టుపై 28 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ పైచేయి. ఈ జాబితాలోకి మరో టెస్టు మ్యాచ్ చేరింది. 2024 పుణె టెస్టులో భారత్‌ను న్యూజిలాండ్ తిప్పేసింది. ప్రత్యర్థి కోసం టీమ్ ఇండియా బిగించిన ఉచ్చులో తానే చిక్కుకుని విలవిల్లాడింది. ఈ నాలుగు టెస్టుల్లోనూ టీమ్ ఇండియా ఓటమికి కారణం ఒకటే.. స్పిన్‌ను ఆడేందుకు భారత బ్యాటర్లు ఇబ్బందిపడటం. స్వదేశీ కంచుకోటలో వరుసగా 18 టెస్టు సిరీస్ విజయాలు సాధించిన భారత్.. స్పిన్ ఆడలేక కంచుకోటతో పాటు చారిత్రక రికార్డును సైతం కోల్పోయింది.

టర్న్‌కు బ్యాటర్ల తికమక

ప్రపంచ క్రికెట్‌లో స్పిన్‌కు పుట్టినిల్లు భారత్. స్పిన్ మాయజాలంతో ప్రత్యర్థిని ముప్పుతిప్పలు పెట్టడంతో పాటు ప్రత్యర్థి స్పిన్నర్లను ఊచకోత కోయటం టీమ్ ఇండియా ప్రత్యేకత. తీవ్రతలో కాస్త హెచ్చుతగ్గులు ఏర్పడినా.. 2020 వరకు టీమ్ ఇండియా ఈ రికార్డును నిలుపుకుంది. కానీ ఆ తర్వాత కథ మారింది. భారత క్రికెటర్లు స్పిన్ ఆడేందుకు ఆపసోపాలు పడటం మొదలెట్టారు. 2021 నుంచి గణాంకాలు మరీ దారుణంగా ఉన్నాయి. 2016-2020, 2021 నుంచి గణాంకాల్లో స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తుంది. 2016-2020 సమయంలో స్పిన్ భారత బ్యాటర్ల సగటు 63.36గా ఉండగా.. 2021 నుంచి 40.6కి పడిపోయింది. బ్యాటింగ్ సగటు ఏకంగా సుమారు 22.76 శాతం దిగజారటం ప్రస్తుత దుస్థితి కారణమైంది. 2016-2020లో పేస్‌పై బ్యాటింగ్ సగటు 47.36 కాగా.. 2021 నుంచి అది 36.7గా నమోదైంది.

అందరిదీ అదే వ్యథ

స్పిన్‌ను ఎదుర్కొవటంలో భారత బ్యాటర్లు అందరూ ఇబ్బందులు

స్పిన్‌కు టీమ్ ఇండియా దాసోహం
2021 నుంచీ టర్న్ పిచ్‌లపై ఇదే వ్యథ



పడుతున్నారు. 2021 నుంచి యువ క్రికెటర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ మినహా జట్టులోని బ్యాటర్లు అందరూ స్పిన్‌పై తేలిపోతున్నారు. 2021 నుంచి స్వదేశంలో స్పిన్‌పై గణాంకాలు చూస్తే యశస్వి 13 ఇన్నింగ్స్‌ల్లో 89.2 సగటు, రిషబ్ పంత్ 15 ఇన్నింగ్స్‌ల్లో 66 శాతం సగటు, శుభ్‌మన్ గిల్ 22 ఇన్నింగ్స్‌ల్లో 49.10 బ్యాటింగ్ సగటు సాధించారు. కానీ కీలక బ్యాటర్లు సగటు 40కి చేరువలో సైతం లేకపోవటం గమనార్హం. విరాట్ కోహ్లి 22 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 19 సార్లు స్పిన్నర్లకు వికెట్ కోల్పోయాడు, 30.20 సగటు మాత్రమే సాధించాడు. రోహిత్ శర్మ 25 ఇన్నింగ్స్‌ల్లో 19 సార్లు స్పిన్‌కు వికెట్ కోల్పోయి 36 సగటు సాధించాడు. స్పిన్ ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్ (44.80), రవీంద్ర జడేజా (37.90) మెరుగైన సగటు కలిగి ఉన్నారు. కెఎల్ రాహుల్ సైతం 8 ఇన్నింగ్స్‌ల్లో ఏడుసార్లు టర్న్‌కు దాసోహం అయ్యాడు. 28 సగటు మాత్రమే నమోదు చేశాడు.

మార్పులు జరగాల్సిందే

న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో వాషింగ్టన్ సుందర్ లేడు. పుణె టెస్టులో పిచ్ ఆఫ్ స్పిన్నర్లకు, వాషింగ్టన్ శైలికి అనుగుణంగా ఉంటుందని అతడిని సెలక్టర్లు ఎంపిక చేశారు. నేరుగా తుది జట్టులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. పిచ్ స్వభాగం, జట్టు వ్యూహాలకు అనుగుణంగా బౌలింగ్ లైనప్‌లో మార్పులు చేసినట్టే.. బ్యాటింగ్ విభాగంలోనూ మార్పులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. స్పిన్‌పై పిచ్‌పై ఆడుతున్నప్పుడు టర్న్‌పై బాగా ఆడే బ్యాటర్లను ఎంచుకోవాలి. స్టార్ క్రికెటర్ల పేర్లతో తుది జట్టు నింపాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. స్పిన్‌ను అద్భుతంగా ఆడగలిగే బ్యాటర్లు దేశవాళీ క్రికెట్‌లో దండిగా ఉన్నారు. అభిమన్యు ఈశ్వరన్, బాబ అపరాజిత్ వంటి ప్రతిభావంతులైన బ్యాటర్లు ఇటువంటి పిచ్‌పై మ్యాచ్‌ను మలుపుతిప్పే ఇన్నింగ్స్‌లు ఆడగలరు. జట్టు ప్రణాళికలకు అనుగుణంగా ఉపయుక్తమైన క్రికెటర్ల సేవలను వినియోగం చేసుకోకుంటే అంతిమంగా భారత క్రికెట్‌కే నష్టం.

దేశవాళీ తప్పనిసరి!

భారత క్రికెట్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్‌కు పూర్తిగా దూరం అవుతున్నారు. ఫలితంగా, సొంతగడ్డ పరిస్థితుల్లో ప్రత్యర్థి కంటే దారుణంగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జాతీయ జట్టులో ఇప్పుడు వైట్‌బాల్, రెడ్‌బాల్‌కు ప్రత్యేకంగా జట్లు ఉన్నాయి. విరాట్ కోహ్లి ఇటీవల స్పిన్నర్లపై దారుణంగా ఆడుతున్నాడు. ఐపీఎల్‌లోనూ ఈ బలహీనత ఎక్కువగా కనిపిస్తుంది. మన పిచ్‌లపై సాధన, మ్యాచ్ ప్రాక్టీస్ లేకుంటే ప్రత్యర్థి ముంగిట తలవంచక తప్పటం లేదు. ప్రస్తుత జట్టులో యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ మినహా ఎవరూ రాణించటం లేదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తరం నుంచి జట్టు రూపాంతరం చెందుతున్న దశ ఇది. టెస్టు జట్టు ప్రణాళికల్లో ఉన్న ఆటగాళ్లు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్‌లో ఒకట్రెండు మ్యాచులైనా ఆడేలా బీసీసీఐ నిబంధనలు తీసుకురావాలి. అప్పుడే స్పిన్‌పై మన బ్యాటర్లు సైతం అద్భుతంగా ఆడగలరు.

> ఆధునిక క్రికెట్‌లో భారత బ్యాటర్లు స్పిన్‌ను సమర్థవంతంగా ఆడతారనే పేరుంది. వాస్తవంలో అది నిజం కాదు. ఆ రోజులు పోయాయ్. స్పిన్‌పై ఇతర జట్ల మాదిరిగానే భారత్ సైతం ఇబ్బందులు పడుతోంది. స్పిన్ ఫోబియాకు టీమ్ ఇండియా మినహాయింపు కాదు. ఇది చేదు వాస్తవం, అంగీకరించక తప్పదు.
> - సైమన్ డల్, న్యూజిలాండ్ మాజీ క్రికెటర్



కివీస్ కొత్త చరిత్ర

359 పరుగుల ఛేదనలో భారత్ 245 ఆలౌట్

- చారిత్రక టెస్టు సిరీస్ ఆ జట్టు సొంతం
- రెండో టెస్టులో భారత్ పరాజయం

శ్రీలంక చేతిలో టెస్టు సిరీస్ ఓటమి. ఉత్తమ బ్యాటర్ కేన్ విలియమ్సన్ సేవలు దూరం, కెప్టెన్ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. ఈ పరిస్థితుల్లో సొంతగడ్డపై వరుసగా 18 సిరీస్‌ల్లో ఓటమెరుగని టీమ్ ఇండియాతో సమరం. సహజంగానే న్యూజిలాండ్‌పై కొండంత ఒత్తిడి కనిపించింది.

న్యూజిలాండ్ క్రికెట్ బేసిక్స్‌ను పాటించింది. బలమైన భారత్‌పై ఒక్కో అడుగే వేస్తూ ఆధిపత్యం చూపించింది. బెంగళూర్‌లో పేస్ స్పిన్‌ను విజయంతో 36 ఏండ్లలో భారత్‌లో తొలి టెస్టు విజయం సాధించగా.. పుణెలో స్పిన్ పిచ్‌పై విజయంతో భారత గడ్డపై చారిత్రక తొలి టెస్టు సిరీస్ విజయాన్ని సొంతం చేసుకుంది.

రెండో టెస్టులో భారత్ 113 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. 359 పరుగుల ఛేదనలో భారత్ 245 పరుగులకే కుప్పకూలింది. భారత్‌తో మూడు మ్యాచుల టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ 2-0తో తిరుగులేని ఆధిక్యం సాధించింది. 12 ఏండ్ల తర్వాత భారత్ స్వదేశంలో ఓ టెస్టు సిరీస్‌లో పరాజయం చవిచూసింది. వరుసగా 18 సిరీస్‌ల విజయ పరంపరకు పుణెలో బ్రేక్ పడింది.

నవతెలంగాణ-పుణె

న్యూజిలాండ్ సాధించింది. భారత్‌ను భారత్‌లో ఓడించింది. పుణె టెస్టులో టీమ్ ఇండియాను అన్ని విభాగాల్లోనూ వెనక్కి నెట్టిన న్యూజిలాండ్ 113 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించింది. గత 12 ఏండ్లలో భారత్‌కు స్వదేశంలో ఇది తొలి సిరీస్ ఓటమి కాగా.. న్యూజిలాండ్‌కు భారత గడ్డపై ఇదే తొట్టతొలి టెస్టు సిరీస్ విజయం కావటం విశేషం. 359 పరుగుల ఛేదనలో యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ (77, 65 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపు అర్థ సెంచరీతో చెలరేగినా.. సహచర బ్యాటర్ల నుంచి సహకారం దక్కలేదు. రవీంద్ర జడేజా (42, 84 బంతుల్లో 2 ఫోర్లు), వాషింగ్టన్ సుందర్ (21, 47 బంతుల్లో 2 ఫోర్లు), అశ్విన్ (18, 34 బంతుల్లో 2 ఫోర్లు) సహా శుభ్‌మన్ గిల్ (23, 31 బంతుల్లో 4 ఫోర్లు) భారత్‌కు గౌరవప్రద ఓటమికి అందించగలిగారు. కెప్టెన్ రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లి (17), రిషబ్ పంత్ (0), సర్ఫరాజ్ ఖాన్ (9) తేలిపోయారు. కివీస్ స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ (6/104) ఆరు వికెట్ల మాయజాలంతో భారత్ 245 పరుగులకే కుప్పకూలింది.

అంతకుముందు, టామ్ లేథమ్ (86), గ్లెన్ ఫిలిప్స్ (48), టామ్ బ్లండెల్ (41) మెరవటంతో న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 255 పరుగులు చేసింది. భారత స్పిన్నర్ వాషింగ్టన్ నాలుగు వికెట్లు కూల్చాడు. 13 వికెట్లతో మాయజాలం చేసిన మిచెల్ శాంట్నర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. 3 మ్యాచుల టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ 2-0తో ఎదురులేని ఆధిక్యం సాధించింది. భారత్, న్యూజిలాండ్ మూడో టెస్టు నవంబర్ 1 నుంచి ముంబయిలో ఆరంభం కానుంది.



జైస్వాల్ ఆశలు రేపినా

359 పరుగుల లక్ష్యం. నాల్గో ఇన్నింగ్స్‌లో కష్టసాధ్యమైన టార్గెట్. కివీస్ స్పిన్నర్ల ఎదురుదాడి కాచుకుని భారత్ లక్ష్యం దిశగా సాగటం కష్టమే అనిపించింది. కానీ యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (77) భారత్ శిబిరంలో ఆశలు రేపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (8) మరోసారి విఫలమైనా.. శుభ్‌మన్ గిల్ (23, 31 బంతుల్లో 4 ఫోర్లు) కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఓ వైపు మిచెల్ శాంట్నర్ మాయ చేసినా.. మరో ఎండ్ నుంచి పరుగుల వేట సాగించాడు. జైస్వాల్ ధనాధన్‌కు గిల్ పోరాటం తోడవటంతో లంచ్ విరామ సమయానికి భారత్ 12 ఓవర్లలోనే 81 పరుగులు చేసింది. 6.75 రన్‌రేట్‌తో ఛేదనను పట్టాలెక్కించిన యశస్వి న్యూజిలాండ్ వెనుకడుగు వేసేలా చేశాడు. కానీ లంచ్ విరామం తర్వాత సీన్ మారిపోయింది. 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 41 బంతుల్లోనే జైస్వాల్ అర్థ సెంచరీ సాధించాడు. కానీ శుభ్‌మన్ గిల్ మరో ఎండ్‌లో వికెట్ల పతనాన్ని ఆపలేకపోయాడు. శాంట్నర్ ఉచ్చులో పడిన గిల్ పెవిలియన్‌కు చేరుకున్నాడు. రిషబ్ పంత్ (0) అనవసర పరుగు కోసం వెళ్లి వికెట్ పారేసుకోగా.. విరాట్ కోహ్లి (17) దారుణంగా విఫలమయ్యాడు. యశస్వి జైస్వాల్ క్రీజులో ఉండగా 127/2తో బలంగా కనిపించిన భారత్.. అతడి పతనంతో చేతులెత్తేసింది. లోయర్ ఆర్డర్‌లో వాషింగ్టన్ సుందర్ (21), రవీంద్ర జడేజా (42), రవిచంద్రన్ అశ్విన్ (18) మెరిసినా.. భారత్‌ను ఓటమి నుంచి తప్పించలేకపోయారు. ఓ ఎండ్‌లో నిరాకంటంగా మాయ చేసిన మిచెల్ శాంట్నర్ ఆరు వికెట్లతో భారత్‌ను ఆలౌట్ చేశాడు. అజాజ్ పటేల్ 2, గ్లెన్ ఫిలిప్స్ ఓ వికెట్ ఖాతాలో వేసుకున్నారు. 60.2 ఓవర్లలో 245 పరుగులకు భారత్ కథ ముగిసింది.

ఆ ఇద్దరు మెరువగా

ఓవర్‌నైట్ స్కోరు 198/5తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన న్యూజిలాండ్ మరో 57 పరుగులు జోడించింది. టామ్ బ్లండెల్ (41, 83 బంతుల్లో 3 ఫోర్లు) త్వరగా అవుటైనా.. గ్లెన్ ఫిలిప్స్ (48 నాటౌట్) అజేయ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. టెయిలెండర్లు త్వరగా నిష్క్రమించినా ఓ ఎండ్ నుంచి విలువైన పరుగులు పిండుకున్నాడు. దీంతో న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 69.4 ఓవర్లలో 255 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో 103 పరుగుల ఆధిక్యంతో కలుపుకుని భారతకు 359 పరుగుల రికార్డు లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ (4/55), రవీంద్ర జడేజా (3/72), అశ్విన్ (2/97) వికెట్లు పడగొట్టారు.

స్కోరు వివరాలు :

న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ : 259/10

భారత్ తొలి ఇన్నింగ్స్ : 156/10

న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్ : 255/10

భారత్ రెండో ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (సి) డార్లీ (బి) శాంట్నర్ 77, రోహిత్ శర్మ (సి) యంగ్ (బి) శాంట్నర్ 8, శుభ్‌మన్ గిల్ (సి) డార్లీ (బి) శాంట్నర్ 23, విరాట్ కోహ్లి (ఎల్బీ) శాంట్నర్ 17, రిషబ్ పంత్ (రనౌట్) 0, వాషింగ్టన్ సుందర్ (సి) యంగ్ (బి) ఫిలిప్స్ 21, సర్ఫరాజ్ ఖాన్ (బి) శాంట్నర్ 9, రవీంద్ర జడేజా (సి) సౌథీ (బి)అజాజ్ 42, ఆకాశ్ దీప్ (సి) రచిన్ (బి) అజాజ్ 1, జశ్‌ప్రీత్ బుమ్రా నాటౌట్ 10, ఎక్స్‌ట్రాలు : 19, **మొత్తం :** (60.2 ఓవర్లలో ఆలౌట్) 245.

వికెట్ల పతనం : 1-34, 2-96, 3-127, 4-127, 5-147, 6-165, 7-167, 8-206, 9-229, 10-245.

బౌలింగ్ : సౌథీ 2-0-15-0, ఓరౌర్క్ 1-0-5-0, శాంట్నర్ 29-2-104-6, అజాజ్ 12.2-0-43-2, ఫిలిప్స్ 16-0-60-1.

నవచిత్రం

సారంగో సారంగా...



ప్రియదర్శి, రూపా కొడువాయుర్

పాటంటే ఎలా ఉండాలి?, ఆకాశంలో మబ్బులా కనపడాలి. చూస్తుంటే గుండె ఉప్పొంగి పోతుండాలి. ఇక్కడ ఆకాశం వేరు, మబ్బు వేరు కాదు. అలాగే కథ వేరు, పాట వేరు కాదు. కథలో పాట ఓ అంతర్భాగంలా ఉండాలి. పాత్రల తాలూకు, సన్నివేశం తాలూకు అంతరంగాన్ని పాట ఒడిసిపట్టగలగాలి. అలాంటిదే మా 'సారంగపాణి జాతకం' చిత్రంలోని 'సారంగో సారంగా' పాట అని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి అన్నారు.

శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూపా కొడువాయుర్ జంటగా నటించారు. 'జెంటిల్మన్', 'సమ్మోహనం' తరువాత శ్రీదేవి మూవీస్ - మోహనకృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రమిది. డిసెంబర్ 20న ఈ చిత్రం విడుదల కానుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతోంది. ఇందులో మొదటి పాట 'సారంగో సారంగా'ని ఆదిత్య మ్యూజిక్ ద్వారా సోషల్ మీడియాలో శనివారం విడుదల చేశారు. విడుదలైన కాసేపట్లోనే వీక్షకులని, శ్రోతల్ని అమితంగా ఆకట్టుకోవడంతో నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు.

దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ, 'ఈ సినిమాలో కథానాయకుడు ప్రియదర్శి పేరు సారంగపాణి. అతని ప్రేమకథ నేపథ్యంలో వచ్చే పాట ఇది. ఈ పాట అర్మాన్ మాలిక్ గళంలో, రామజోగయ్య శాస్త్రి పద చాతుర్యం కొత్త పుంతలు తొక్కినట్టుగా అనిపిస్తుంది. వివేక్ సాగర్ హాయైన స్వరాలతో ఈ పాటని తీర్చిదిద్దారు. ఇక సినిమాలో సరికొత్త ప్రియదర్శిని చూడబోతున్నారు' అని చెప్పారు.

పవర్‌ఫుల్ కంటెంట్‌తో ఓ అందాల రాక్షసి



విహాన్ని హెగ్డే, షెరాజ్ మెహదీ, కృతివర్మ

దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ ఇటు తెలుగు, అటు తమిళ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నారు.

'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో ఆయన హీరోగా, దర్శకుడిగా మరోసారి తెలుగు ప్రేక్షకుల రాబోతున్నారు. ఇందులో విహాన్ని హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా, తేజిందర్ కౌర్ సహ నిర్మాతగా షేర్ సమర్పణలో ఈ చిత్రం రాబోతోంది. త్వరలోనే ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్, హీరో, మ్యూజిక్ డైరెక్టర్ షెరాజ్ మెహదీ మాట్లాడుతూ, ఈ సినిమాకు భాష్యశ్రీ కథ, మాటలు, పాటలు రాశారు. అలాగే స్క్రీన్ ప్లేలో కూడా సపోర్ట్ చేశారు. ఇది గ్లామర్ బేస్డ్ మూవీ కాదు. మంచి కంటెంట్ ఉన్న సినిమా. ఒకరకంగా ఇది ఉమెన్ ఓరియెంటెడ్ మూవీ. మహిళలకు సంబంధించిన అంశాలు ఉంటాయి. అమాయక మహిళలు కొందరి చేతిలో ఎలా మోసపోతున్నారు అనేది సినిమాలో చూపిస్తున్నాం. అలాగే మోసం చేసేవారికి శిక్ష కూడా ఉంటుందని చెబుతున్నాం. సుమన్, తమ్మారెడ్డి భరద్వాజ ఇంపార్టెంట్ రోల్స్‌లో నటించారు. సినిమా చాలా బాగా వచ్చింది. త్వరలోనే థియేటర్స్‌లో మిమ్మల్ని కలుస్తాం' అని అన్నారు.

సినిమా చాలా బాగా వచ్చింది. కంటెంట్ ఓరియెంటెడ్ మూవీ ఇది. గ్లామర్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా స్ట్రాంగ్ స్క్రిప్ట్ మీద వెళ్లాం' అని రైటర్ భాష్య శ్రీ చెప్పారు. ఈ చిత్రానికి కెమెరామెన్ : కావేటి ప్రవీణ్, ఎడిటర్: డివి ప్రభ.



11,500 థియేటర్లలో రిలీజ్

"పుష్ప-2 ది రూల్‌ను 11,500 స్క్రీన్స్‌ల్లో రిలీజ్ చేస్తూ బిగ్గెస్ట్ రిలీజ్ ఇండియన్ సినిమాగా సరికొత్త రికార్డ్‌కి చిత్ర బృందం రంగం సిద్ధం చేస్తోంది. అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం పుష్ప-2 . ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై నిర్మిస్తున్నారు.

రోజు రోజుకు ఈ చిత్రంపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి వచ్చిన అప్‌డేట్‌తో పాటు ప్రమోషనల్ కంటెంట్ కూడా ఇందుకు ప్రధాన కారణం. విడుదలైన టీజర్, రెండు పాటలు ఎంతటి సెన్సేషన్స్ సాధించాయో చెప్పాల్సిన అవసరం లేదు. డిసెంబరు 5న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ఇటీవల జరిగిన నేషనల్ ప్రెస్‌మీట్‌లో తెలియజేశారు నిర్మాతలు.

తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో సెన్సేషనల్ న్యూస్‌ను వెల్లడించారు మేకర్స్. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆరు భాషల్లో కలిపి 11,500 స్క్రీన్స్‌ల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఇండియాలో 6500 స్క్రీన్స్, ఓవర్సీస్‌లో 5000 స్క్రీన్స్‌లో గ్రాండ్ విడుదలకు ప్లాన్ చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

ఇంత భారీ స్థాయిలో థియేటర్లలో రిలీజ్ అవ్వడాన్ని బిగ్గెస్ట్ రిలీజ్ ఇండియన్ సినిమాగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు ఏ ఇండియన్ సినిమా కూడా ఇలాంటి ఘనత సాధించలేదని ఇండియన్ ఫిల్మ్ సర్కిల్స్ అంటున్నాయి. అలాగే కలెక్షన్ల పరంగా బాక్సీఫీస్ వద్ద ఎన్నో సంచలనాలు కూడా ఈ సినిమా సృష్టిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతుండటం ఆనందంగా ఉందని మేకర్స్ తెలిపారు. భారీ అంచనాలతో డిసెంబర్ 5న వస్తున్న ఈ చిత్రం అందరూ ఊహించిన దానికంటే మించి ఉంటుందనే దీమాని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు.

సర్‌ప్రైజ్ చేసే క్లైమాక్స్



నయన్‌సారిక, కిరణ్ అబ్బవరం, తన్వీరామ్

హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ 'క'. నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ తెరకెక్కించిన ఈ సినిమా ఈ నెల 31న దీపావళి సందర్భంగా తెలుగులో రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు.

తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం ఈ సినిమా ట్రైలర్‌ను మీడియాకు ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, 'ట్రైలర్ మీ అందరికీ బాగా నచ్చిందని భావిస్తున్నా. ఈ సినిమా కథను బీ, సీ సెంటర్స్ ఆడియెన్స్ కోసం రాసుకున్నాం. డిఫరెంట్ స్క్రీన్ ప్లేతో కథను కొత్తగా ప్రెజెంట్ చేశాం. 1970, 80 కాలాన్ని ప్రతిబింబించేలా, కృష్ణగిరి అనే ఊరు యూనిక్‌గా ఉండేలా, మధ్యాహ్నం చీకటి పడే ఎలిమెంట్ తీసుకున్నాం. సినిమా ప్రారంభం నుంచే 'క' ప్రపంచానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు' అని అన్నారు. "ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. దీపావళికి మా చిత్రానికి కాసుల వర్షం కురవాలని కోరుకుంటున్నా' అని డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి చెప్పారు.

కో ప్రొడ్యూసర్ చింతా వినీషా రెడ్డి మాట్లాడుతూ, 'ఒక మంచి మూవీ చేయాలనే ప్రయత్నంలో చాలా ఎఫర్ట్స్ పెట్టి పనిచేశాం. సినిమా అవుట్‌పుట్ మేమంతా సంతృప్తిపడేలా వచ్చింది' అని తెలిపారు.

> ఈ నెల 31న కేవలం తెలుగులో మాత్రమే సినిమాను రిలీజ్ చేస్తున్నాం. ఒకవారం తర్వాత కన్నడ, తమిళ, మలయాళంలో రిలీజ్ చేస్తాం. ఈ కథ విన్నప్పుడు ఇలాంటి ఒక మంచి కథ ప్రేక్షకులకు చూపించాలి అనిపించింది. క్లైమాక్స్ 20 నిమిషాలు హైలైట్ అవవ్వడమే కాదు సర్‌ప్రైజ్ చేస్తాయి. ఇదొక థ్రిల్లర్ మూవీ. గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో వెళ్తుంటుంది. ఈ సినిమాలో ఏదైనా ఎలిమెంట్ గతంలో స్క్రీన్ మీద చూశామని మీకు అనిపిస్తే నేను సినిమాలు చేయడం ఆపేస్తా.
> - హీరో కిరణ్ అబ్బవరం

పొట్టేల్‌కి అద్భుత స్పందన



యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్కూరి డైరెక్ట్ చేసిన చిత్రం 'పొట్టేల్'. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 25న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ విశేష ప్రేక్షకాదరణ పొందుతోంది.

ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో డైరెక్టర్ సాహిత్ మోత్కూరి మాట్లాడుతూ, 'సినిమాకి 80 శాతం రివ్యూలు పాజిటివ్‌గా వచ్చాయి. ఈ మధ్య కాలంలో ఇంత పాజిటివ్‌గా ఏ సినిమాకి రాలేదు. అందరూ హానెస్ట్ సినిమా అని చెబుతున్నారు. ప్రతి థియేటర్‌లో సినిమాకి స్టాండింగ్ ఒవేషన్ వస్తోంది. ఇంత గొప్పగా రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్‌కి థ్యాంక్స్. ఈ సినిమా చేసినందుకు చాలా ప్రౌడ్‌గా ఫీలౌతున్నాను' అని అన్నారు.

'సినిమా చూసిన అందరూ నేను కొత్త యాక్టర్‌లా కాకుండా అనుభవం ఉన్న నటుడిగా నటించానని చెప్పారు. ఇది చాలా పెద్ద కాంప్లిమెంట్. థియేటర్స్‌లో మాస్ క్లాస్ అనే తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. వర్డ్ ఆఫ్ మౌత్ చాలా స్ట్రాంగ్‌గా ఉంది' అని హీరో యువ చంద్ర కృష్ణ చెప్పారు. హీరోయిన్ అనన్య నాగళ్ల మాట్లాడుతూ, 'సినిమాకి ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ అద్భుతం. మేము ఊహించిన దాని కంటే చాలా గొప్పగా రెస్పాన్స్ వస్తుంది. ప్రీమియర్స్, ఫస్ట్ డేకి ఆడియన్స్ వచ్చి ఇంత సపోర్ట్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

ప్రొడ్యూసర్ సురేష్ మాట్లాడుతూ, 'ఒక మంచి సినిమా తీశాం. థియేటర్ రెస్పాన్స్ అదిరిపోయింది. ప్రతిచోట స్టాండింగ్ ఒవేషన్ ఇస్తున్నారు. తెలంగాణతో పాటు ఏపీలో పికప్ అవ్వడం సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

రాష్ట్రంలో పదేండ్లు అధికారం మాదే

చేసిన తప్పులకు కేటీఆర్‌ను పదేండ్లు జైలులో పెట్టాలి

- పార్టీ చేరికలను ఆపలేదు.. బ్రేక్ ఇచ్చాం
- కేటీఆర్‌తో ఇన్ అండ్ ఔట్ ఉన్నవాళ్లే మాతో టచ్‌లో ఉన్నారు
- 'మహా' ఎన్నికల తర్వాతే పీసీసీ కార్యవర్గ కమిటీలు
- మల్లికార్జున ఖర్గే,రాహుల్‌కూ ఆహ్వానం : ఢిల్లీలో మీడియాతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాబోయే పదేండ్లు రాష్ట్రంలో అధికారం తమదేనని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ, ప్రభుత్వాలు మంచి కో ఆర్డినేషన్‌తో ముందుకు వెళు తున్నాయని చెప్పారు. 2028లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే తమ లక్ష్యమన్నారు. అవే ఫైనల్స్ అని, ఇప్పుడు జరిగింది సెమీ ఫైనల్స్ మాత్రమే అని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మహేశ్ కుమార్ గౌడ్ శనివారం ఢిల్లీ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. ప్రస్తుతం చేరికలకు కాస్త బ్రేక్ వేశామని, త్వరలో బీఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని చెప్పారు. కేటీఆర్ తో ఇన్ అండ్ ఔట్‌గా ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ ఉన్నోళ్లను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని వాళ్లు చెప్పుకుంటున్నారు. అయినా బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు?. ప్రజలు, ప్రతిపక్ష హోదా ఇస్తే 9 నెలలుగా కేసీఆర్ కనబడడం లేదు. ఆయన ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. ఇలాంటప్పుడు ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు?' అని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని ఆయన చెప్పారు. 'ప్రభుత్వం ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసులు విచారణలో ఉన్నాయి. ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. దీనికి కేంద్ర చట్టాలు వర్తిస్తాయి.' అని స్పష్టం చేశారు. ఇక గడిచిన పదేండ్లలో కేటీఆర్ చేసిన తప్పులకు మూడేండ్ల జైలు శిక్ష సరిపోదని, ఆయన 10- 14 ఏండ్లు జైలులోనే ఉండాలని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కమీషన్ల కోసమే కేసీఆర్ కాళేశ్వరం కట్టారని, డిజైన్ మార్చి వ్యయం పెంచారని చెప్పారు. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలన్నారు. లేకుంటే అంత వ్యయం పెట్టి మరోచోట ప్రాజెక్ట్ కట్టాల్సిన అవసరం ఏం వచ్చింది? అని ప్రశ్నించారు. అలాగే ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగా యని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వానికి విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన లేదని కుండబద్దలు కొట్టారు.

'మహా'ఎన్నికల తర్వాతే కొత్త కమిటీలు

మహారాష్ట్ర ఎన్నికల తర్వాతే పీసీసీ నూతన కార్యవర్గ నియామకం ఉంటుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కమిటీల్లో డీపీసీసీలు, ఎమ్మెల్యేలతో పాటు సమర్థులకు స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ చేరికల నేపథ్యంలో చేరికలతో పాత, కొత్త నేతలను సమన్వయం చేసుకోవాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సన్నిహితుడి హత్యతో మనస్తాపానికి లోనయ్యార న్నారు. ఈ హత్యపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని సీఎం, తాను అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అయితే మంత్రివర్గ విస్తరణ అంశం ఏఐసీసీ, సీఎం పరిధిలో ఉంటుందన్నారు. తాను కేవలం పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నట్టు చెప్పుకొచ్చారు. పార్టీకి, ప్రభుత్వానికి అనుసంధానకర్తగా గాంధీ భవన్ ఉంటుందన్నారు.

మేం కేసీఆర్ లా మోసం చేయం

కాస్త వెనకా... ముందైనా ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు హామీలను తప్పక అమలు చేస్తామని... కేసీఆర్ మాదిరిగా తాము మోసం చేయమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని ఇస్తే కేసీఆర్ 8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోపారని ఫైర్ అయ్యారు. దీంతో బీఆర్ఎస్ హయాంలో ఉన్న ఆర్థిక వెసులుబాటు ప్రస్తుతం తమకు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు దాదాపు రూ. 18 వేల కోట్ల రాబడి ఉంటే రూ.11 వేల కోట్లు కేసీఆర్ తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతున్నామన్నారు. మిగిలిన డబ్బుతో ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా పథకాల అమలు ఎక్కడా ఆపడం లేదన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ చేసిన రుణమాఫీ కన్నా తాము చేసిన రుణమాఫీ ఎక్కువన్నారు. అందువల్ల కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు గమనించాలని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. తమ టెన్యూర్ ముగిసే లోపు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు.

భవిష్యత్ తరాల కోసమే హైడ్రా, మూసీ అభివృద్ధి

భవిష్యత్ తరాల కోసమే హైడ్రా, మూసీ అభివృద్ధి కార్యక్రమాలని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కానీ దుబాయ్, సింగపూర్, ఇతర దేశాల నుంచి సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను బీఆర్ఎస్ నడిపిస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తోందని ఫైర్ అయ్యారు. హైడ్రా, మూసీపై అనైతికంగా సోషల్ మీడియాలో పోస్టులతో మిస్ లీడ్ చేస్తుందన్నారు. 'హైడ్రా, మూసీని భవిష్యత్ కోసం తెచ్చినవే తప్ప.. ఎవరికో నష్టం చేయాలని కాదు. వాయనాడ్‌లో ప్రకృతి విధ్వంసం చూశాక... హైడ్రా, మూసీ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి వచ్చింది. మూసీ ప్రక్షాళన అంతా దశల వారీగానే. మొదటి ఫేస్‌లో ప్రక్షాళన.. తదుపరి బ్యూటిఫికేషన్. మూసీ వద్ద సర్వేలు జరుగుతున్నాయి. మూసీ బాధితులకు రూ. 2 లక్షల నష్టపరిహారం, వారి పిల్లలకు విద్య, బాధిత కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. దీంతో చాలా కుటుంబాలు స్వచ్ఛందంగా మూసీ పరివాహక ప్రాంతాన్ని ఖాళీ చేశాయి. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయి.' అని వివరించారు. ప్రజలకు అన్ని విషయాలను వివరించి... జీహెచ్ఎంసీ ఎన్నిలకు వెళ్తామని ఆయన అన్నారు. జీవో 29 తో గ్రూప్ 1 అభ్యర్థులకు ఎలాంటి అన్యాయం జరగదన్నారు. తప్పుడు ప్రచారంతో బీఆర్ఎస్, బీజేపీ నేతలు అభ్యర్థులను పక్కదారి పట్టించారని విమర్శించారు.

పొంగులేటి ఏ బాంబు పేలుస్తారో..

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేల్చబోయే బాంబు కోసం తాను ఎదురు చూస్తున్నట్టు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన అధికారులు, లీడర్లకు సంబంధించిన అంశంపై ఆయన మాట్లాడాబోతున్నారని అనుకుంటున్నట్టు తెలిపారు. అయితే... సీఎం, పీసీసీకి చెప్పకుండా మంత్రులు పేల్చబోయే బాంబులతో కాస్త ఇబ్బందికర పరిస్థితి ఉండదా? అని మీడియా మిత్రులు ప్రశ్నించగా... మంచి అయితే పార్టీకి, చెడైతే వ్యక్తిగతంగా చూడాలని అన్నారు. ఇటీవల మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ... ఎప్పటిదో పాత ఆడియో క్లిప్ లీక్‌తో మంత్రిని బీఆర్ఎస్ నేతలు వేధించారని చెప్పారు. ఆమెను ట్రోల్ చేసిన బాధలో, ఆక్రోశంతో మాట్లాడి ఉండ వచ్చన్నారు. అయితే సురేఖ వ్యక్తుల పేర్లు తీసుకొని మాట్లాడి ఉండకూడదని, అందుకు ఆమె విచారం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పారన్నారు. ఈ విషయం ముగిసిందని తెలిపారు. జీవన్ రెడ్డి నరనరాన కాంగ్రెస్ భావజాలమే ఉందని... జీవన్ రెడ్డి తన అనుచరుడి మర్డర్ తర్వాత ఆవేదనకు గురయ్యారని చెప్పారు. జీవన్ రెడ్డి ఒంటరి కాదని, తామంతా ఆయన వెంట ఉన్నామన్నారు. 13 సార్లు జీవన్ రెడ్డికి కాంగ్రెస్ బీ ఫాం ఇచ్చిందని గుర్తు చేశారు.

ఖర్గే, రాహుల్‌తో మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

ఏఐసీసీ అధ్యక్షులుగా మల్లికార్జున ఖర్గే బాధ్యతలు చేపట్టి రెండేండ్లు పూర్తైన సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజీవ్ మార్గ్‌లోని ఖర్గే నివాసంలో దాదాపు అరగంట పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పీసీసీగా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి నిర్వహించిన కార్యక్రమాలు, తన పర్ఫార్మెన్స్ రిపోర్ట్‌ను అందజేశారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, నూతన కమిటీల వివరాలను ఖర్గేకు వివరించారు. ఇదే టైంలో ఖర్గేకు శుభాకాంక్షలు తెలిపేందుకు అగ్రనేత రాహుల్ గాంధీ అక్కడి వచ్చారు. ఈ సందర్భంగా రాహుల్‌తోనూ మహేశ్ కుమార్ గౌడ్ కాసేపు చర్చించారు. బీసీ కుల గణనకు సంబంధించి తెలంగాణలో నిర్వహించ బోయే 'బీసీ గణన కన్వెన్షన్' కు రావాలని ఖర్గే, రాహుల్‌లను ఆహ్వానించారు. ఇదే విషయాన్ని చిట్ చాట్ లో మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. నవంబర్‌లో ఈ కన్వెన్షన్‌ను హైదరాబాద్ కాకుండా ... ఆదిలాబాద్, నిజామాబాద్, లేదా మరో జిల్లాలో నిర్వహించాలని యోచిస్తున్నట్టు చెప్పాలరు. అయితే జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికలు ఉన్నందున అగ్రనేతల స్పష్టత తర్వాత ఈ మీటింగ్ నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 9కి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో కొన్ని శుభవార్తలు ఉంటాయన్నారు.

నేటితో ముగియనున్న గ్రూప్-1 మెయిన్స్

- పేపర్-5కి 67.4 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఆదివారంతో ముగియనున్నాయి. ఈనెల 21 నుంచి ఈ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారం గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో భాగంగా పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రశాంతంగా జరిగిందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 31,403 మంది అభ్యర్థులకుగాను 21,181 (67.4 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారని వివరించారు. అయితే హైదరాబాద్ జిల్లా జి నారాయణమ్మ ఇంజినీరింగ్ కాలేజీ కేంద్రంలో ఓ మహిళ (హాల్‌టికెట్ నెంబర్ 240927384) చీటీలు తెచ్చినట్టు గుర్తించామని తెలిపారు. వెంటనే ఆ మహిళను పరీక్ష రాయనీయకుండా చేశామనీ, తదుపరి పరీక్షలు రాసేందుకు అవకాశం లేదని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ నిబంధనల ప్రకారం ఆమెపై మాల్‌ప్రాక్టీస్ కేసును నమోదు చేశామనీ, డిబార్ చేశామని పేర్కొన్నారు. ఆమెపై చర్యలు తీసుకుంటామని వివరించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో 46 పరీక్షా కేంద్రాల్లో ఆదివారం వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఈ ఏడాది ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను జూన్ తొమ్మిదిన నిర్వహించింది. ఈ పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 3.02 లక్షల మంది హాజరయ్యారు. హైకోర్టు ఆదేశాలతో కలిపి 31,403 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు ఎంపికయ్యారు.

అక్టోబర్ పది నుంచే కొత్త టీచర్లకు జీతాలు

- విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డీఎస్సీ-2024 ద్వారా నియామకమైన నూతన ఉపాధ్యాయులకు ఈనెల పదో తేదీ నుంచే వేతనాలను చెల్లించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల తొమ్మిదిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. వారు ఈనెల 10,11 తేదీల్లో డీఈవో కార్యాలయాల్లో రిపోర్టు చేశారని పేర్కొన్నారు. వారికి 16న కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలలను కేటాయిస్తూ పోస్టింగ్‌లు ఇచ్చామని వివరించారు. అయితే వారు విధుల్లో చేరిన ఈనెల పదో తేదీ నుంచే వేతనాలను మంజూరు చేయనున్నట్టు స్పష్టం చేశారు. డీఈవోలు, ఎంఈవోలు, క్లస్టర్ హెడ్మాస్టర్లు, హెడ్మాస్టర్లు ఈ ఆదేశాలను పాటించాలని ఆదేశించారు.

కనకరాజు మరణం పట్ల ఆదివాసీ గిరిజన సంఘం సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పద్మ శ్రీ అవార్డు గ్రహీత కనకరాజు మృతి ఆదివాసీ సమాజానికి తీరని లోటని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆయన మృతికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిడియం బాబూరావు, పూసం సచిన్ సంతాపాన్ని ప్రకటించారు.ఆదివాసీ సంస్కృతిని కాపాడేందుకు కనకరాజు విశేష కృషి చేశారని తెలిపారు. గిరి జనులకు వారు అందించిన సేవలు మరవలేనివని పేర్కొన్నారు. గుస్సాడి బృందంతో ప్రపంచ వేదికలపై ఆదివాసీ సంస్కృతి విశిష్టతను చాటారని తెలిపారు. ఆసిఫాబాద్ కుమరం భీం జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో పుట్టిన ఆయన ఆదివాసీ సమాజ పురాతన సంస్కృతి గుస్సాడిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప సాంస్కృతిక పరిరక్షకుడని తెలిపారు. ఆయన కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కానిస్టేబుళ్లు రోడ్డెక్కడానికి కారకుడు సీఎం

- మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి కారణంగానే చరిత్రలో మొదటిసారి న్యాయం కోసం కానిస్టేబుళ్లు రోడ్డెక్కే పరిస్థితి దాపురించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. హోంశాఖ నిర్వహించడంలో విఫలమైన రేవంత్ రెడ్డి కారణంగానే పోలీసు కుటుంబాలు బయటకొచ్చాయని మండిపట్టారు. ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఏక్ పోలీస్ వ్యవస్థపై సీఎం రేవంత్ మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 18రోజులకుగానూ నాలుగురోజులు కుటుంబంతో గడిపే పాత పద్ధతిని కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వాణీ దేవి పాల్గొన్నారు.

బీసీలకు కేంద్రం అన్యాయం

- ప్రధాని ఓబీసీ అయినా బీసీలకు ఒరిగిందేమి లేదు : బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలోని బీజేపీ సర్కార్ బీసీలకు అన్యాయం చేస్తోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అన్నారు. ఓబీసీ వర్గానికి చెందిన మోడీ ప్రధాని అయినా దేశంలోని బీసీలకు చేసింది ఏమిలేదన్నారు. శనివారం ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న బీసీల సమస్యలను పరిష్కరించాలని మహాధర్నా నిర్వహిం చారు. ఈ ధర్నాకు పలు రాజకీయ పార్టీల నేతలు, తెలంగాణ, ఏపీతో పాటు దేశ వ్యాప్తంగా బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జన గణనలో కులాల వారీ జనాభా గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ కేటాయించాలని కేంద్రానికి అల్టిమేటం జారీ చేశారు. దేశంలో 76 కోట్లకుపైగా ఉన్న బీసీలకు కేంద్ర బడ్జెట్‌లో కేవలం రూ. 2వేల కోట్ల కేటాయింపులు చేయడం దారుణ మన్నారు. ఈ నిధులతో బీసీలకు చాక్లెట్లు, బిస్కెట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేంద్రం మేల్కొని రూ. 2 లక్షల కోట్లు కేటాయించి బీసీల అభ్యున్నతికి ఖర్చు చేయాలన్నారు. చేతి వృత్తులు చేసే ప్రతి బీసీ కుటుంబానికి రూ.20 లక్షలు ఇచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు సహాయం అందించాలని కోరారు. లేదంటే బీసీల హక్కుల సాధనకు కేంద్రానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

మూసీ అభివృద్ధి భావితరాలకు అవసరం

- ప్రతి పక్షాల కుట్రలకు ప్రక్షాళన ఆగదు : టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మూసీ అభివృద్ధి భావితరాలకు ఎంతో అవసరమని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ చెప్పారు. ప్రతిపక్షాల కుట్రలకు మూసీ ప్రక్షాళన ఆగబోదని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మూసీ మురికి కంటే ప్రతి పక్షాల మురికి ఎక్కువగా ఉందని ఎద్దేవా చేశారు. వారి మనస్సులను శుభ్రం చేసి తీరుతామని చెప్పారు. మూసీకి ఉమ్మడి నల్లగొండకు ఎంతో అనుబంధముందని ఆవేదన వ్యక్తం చేశారు. మురికి నుంచి మూసీ శుద్ధి అయితే అక్కడి ప్రజల తలరాత మారుతుందని చెప్పారు. ఉమ్మడి జిల్లా మాజీ మంత్రి అయివుండి మూసీ ప్రక్షాళనను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఏనాడైన మూసీ పక్కన నివసించావా? అని ప్రశ్నించారు. బాధితులను ఈటల రెచ్చగొట్టడం విచారకరమన్నారు. బాధితుల భవిష్యత్తు, భరోసా ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల దుష్ప్రచారన్ని తిప్పి కొట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో తమ స్వార్థ ప్రయోజనాలకు అధికారులను ఉపయోగించు కున్నారని విమర్శించారు. మూసీ దుస్థితిపై పదేండ్లలో ఏనాడైన కేటీఆర్ పర్యటించారా? అని ప్రశ్నించారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతుందన్నారు. మూసీ ప్రక్షాళనకు అడ్డుపడే పార్టీలను ప్రజలు తరిమి కొట్టాలనీ, అందుకు యువత కదిలి రావాలని పిలుపునిచ్చారు.

లక్ష్మణరేఖ దాటినవారిపై వేటు తప్పనిసరి

టీజీఎస్పీ కానిస్టేబుళ్ల ఆందోళనపై డీజీపీ హెచ్చరిక

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో టీజీఎస్పీ కానిస్టేబుళ్లు జరుపుతున్న ఆందోళనపై రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ శనివారం తీవ్రంగా స్పందించారు. క్రమశిక్షణను ఉల్లంఘించినవారిపై చట్టపరమైన, పరిపాలనాపరమైన కఠిన చర్యలుంటాయని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని వివరించారు. "గత కొన్ని దశాబ్దాలుగా స్పెషల్ పోలీసు బెటాలియన్స్ కానిస్టేబుళ్ళు క్రమశిక్షణతో నడుచుకునేవారిగా వారికి పేరున్నది. అలాంటిది కొందరు ప్రభుత్వ వ్యతిరేక శక్తుల ప్రేరణ కారణంగా టీజీఎస్పీ కానిస్టేబుళ్ల పక్కదారి పట్టి లక్ష్మణరేఖను దాటుతున్నారు. ఈ విధంగా క్రమశిక్షణను ఉల్లంఘించినవారిపై పోలీసు మ్యాన్యువల్ ప్రకారం దానికి సంబంధించిన చట్టాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవటంలో వెనకాడం.



సెలవులకు సంబంధించి పాత విధానాన్నే అమలు చేస్తామని ఇప్పటికే హామీ ఇచ్చాం. అంతేగాక ఏవైనా సమస్యలుంటే ఆయా బెటాలియన్లలో కమాండెంట్ల నేతృత్వంలో జరిగే దర్బార్లలో పోలీసు ఉన్నతాధికారులకు తెలుపుకోవచ్చు. ఒకవేళ అక్కడ పరిష్కారం కాకపోతే బెటాలియన్ డీఐజీ, అదనపు డీజీలకు కూడా ఫిర్యాదు చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు. సెలవులు, సరెండర్ లీవ్‌లకు సంబంధించి ఇతర ప్రభుత్వ ఉద్యోగుల కంటే కూడా టీజీఎస్పీ కానిస్టేబుళ్లకు మంచి ప్రయోజనాలే ఉన్నాయి. అలాగే, ఇతర రాష్ట్రాల పోలీసులతో పోలిస్తే మనవాళ్ల జీతభత్యాలు ఎక్కువే.

పోలీసు శాఖలో చేరే సమయంలోనే టీజీఎస్పీ బెటాలియన్లలో రిక్రూట్ అయినవారికి వర్తించే క్రమశిక్షణ, ప్రభుత్వం కల్పించే ప్రయోజనాల గురించి పూర్తి వివరాలు తెలియజేయటం జరుగుతుంది. వాటిని అంగీకరించిన తర్వాత అభ్యర్థులు చేరుతారు. ఈ పరిస్థితుల్లో టీజీఎస్పీ సిబ్బంది ఆందోళన కార్యక్రమాలు చేపట్టటం సమంజసం కాదు. యూనిఫామ్ ధరించే టీజీఎస్పీ సిబ్బంది అత్యంత క్రమశిక్షణతో విధులను నిర్వహించాలి. సిబ్బంది పోలీసు శాఖకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించొద్దు. సమస్యలను సరైన పద్ధతిలో పరిశీలిస్తామని టీజీఎస్పీ పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తున్నాం. టీజీఎస్పీ సిబ్బంది యథావిధిగా వారి సాధారణ విధులను నిర్వహించాలి" అని డీజీపీ స్పష్టం చేశారు.

ప్రభుత్వం మాట మార్చడం సరికాదు

పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి : టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, పెండింగ్ డిఏలను విడుదల చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి మాట తప్పడం సమంజసం కాదని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) రాష్ట్ర అధ్యక్షులు ఎండి పసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఐదు డి ఏలు పెండింగ్‌లో ఉన్నాయనీ, ఈ ఐదు డీఏలు కలిపి 17.28 శాతం రావాల్సి ఉందని తెలిపారు. ఇందులో ఇప్పుడు ఒక డీఏ ఇస్తామనీ, 2025 మార్చిలో మరొక డీఏ ఇస్తామని ప్రకటించడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా 2023 జూలై 1 నుండి రావలసిన పీఆర్సీని ప్రకటించి అమలు చేయకుండా కాలయాపన చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగులకు న్యాయంగా రావలసిన అన్ని రకాల బిల్లులు నెలల తరబడి ఈ కుబేర్ లో మూలుగుతున్నాయని వాటిని వెంటనే ఉద్యోగుల ఖాతాలలో జమ చేయాలనీ, ఈ కుబేర్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా జీవో 317ను రద్దు చేయాలనీ, ఉద్యోగులు కోరుకున్న విదంగా బదిలీలు చేయాలనీ, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలనీ, కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ కార్య క్రమాలు అమలు చేస్తూ... ఉద్యోగుల సమస్యలకు వచ్చేసరికి రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేవని సాకు చూపి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. ఉద్యోగులు నెల నెల దాచుకున్న డబ్బులు అత్యవసరానికి ఉపయోగ పడతాయని అనుకుంటే అవి కూడా ఇవ్వకుండ పెండింగ్‌లో పెట్టే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని అంశాలపై స్పందించకపోతే రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కార్మిక, ప్రజాసంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింపజేయాలి

- పలు క్రైస్తవ సంఘాల డిమాండ్ : జస్టిస్ బాలకష్ణన్ కమిషన్‌తో ఆయా సంఘాల ప్రతినిధుల భేటీ



నవతెలంగాణ -హైదరాబాద్

దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లను వర్తింపజేయాలని పలు క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు జస్టిస్ బాలకష్ణన్ కమిషన్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్టు ఆయా సంఘాల ప్రతినిధులు శనివారం మీడియాకు వెల్లడించారు. సిక్కు, బౌద్ధ మతం కాకుండా ఇతర మతాల్లోకి మతమార్పిడి చేసుకున్న దళితులకు కూడా ఎస్సీ రిజర్వేషన్లు కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రెండేండ్ల క్రితం జస్టిస్ బాలకష్ణన్ కమిషన్‌ను నియమించింది. దేశంలో దళిత క్రైస్తవుల స్థితిగతులేమీ మారలేదని, వారు కూడా ఇతర ఎస్సీల వలే జీవనం సాగిస్తున్నారని జస్టిస్ బాలకష్ణన్ దృష్టికి తీసుకొచ్చినట్టు ఆల్ ఇండియా యునైటెడ్ క్రిస్టియన్ మూమెంట్ ఫర్ ఈక్వల్ రైట్స్ ప్రధాన కార్యదర్శి గోనె సాలమన్ చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్లు కల్పించే విషయంలో దళిత క్రైస్తవుల పట్ల వివక్ష చూపరాదని కోరినట్టు పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341(1)లోని మూడో ప్యారాను సవరించడం ద్వారా సిక్కు, బౌద్ధ మతంలోని ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించి, క్రైస్తవులను మాత్రం మినహాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలన్న కేసు సుప్రీంకోర్టులో విచారణలో ఉండగా కేంద్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టించేందుకు జస్టిస్ బాలకష్ణన్ కమిషన్‌ను నియమించిందని విమర్శించారు. కేంద్రం ఇప్పటికైనా దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించే విషయమై సుప్రీంకోర్టులో సానుకూలంగా అఫిడవిట్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు.

టైటాన్స్ హ్యాట్రిక్ ఓటమి

- 41-37తో దబంగ్ ఢిల్లీ కెసి గెలుపు
- ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11



హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్‌లో సీజన్ మారినా.. తెలుగు టైటాన్స్ కథ మారటం లేదు. ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో టైటాన్స్ హ్యాట్రిక్ పరాజయం చవిచూసింది. హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో శనివారం దబంగ్ ఢిల్లీ కెసితో జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 37-41తో ఓటమి చెందింది. దబంగ్ ఢిల్లీ కెసి ఆటగాళ్లలో నవీన్ కుమార్, ఆషు మాలిక్ 15 పాయింట్ల చొప్పున సూపర్ షో చేశారు. తెలుగు టైటాన్స్ తరఫున పవన్ సెహ్రావత్ 18 పాయింట్లతో చెలరేగినా ఫలితం దక్కలేదు. ఆశీస్ నర్వాల్ 9 పాయింట్లతో రాణించినా.. తెలుగు టైటాన్స్ 4 పాయింట్ల తేడాతో పరాజయం పాలైంది. పీకేఎల్ 11వ సీజన్లో మూడు మ్యాచుల్లో దబంగ్ ఢిల్లీ కెసికి రెండో విజయం కాగా.. తెలుగు టైటాన్స్‌కు నాలుగు మ్యాచుల్లో ముచ్చటగా మూడో ఓటమి.

వాటిని మూసెయ్యాలి

- ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్‌ను క్లోజ్ చేయాలి
- వాటి స్థానంలో ప్రజాస్వామ్య, ప్రజాస్ఫూర్తి గల సంస్థలు రావాలి : 200 సివిల్ సొసైటీ గ్రూపులు, వ్యక్తుల డిమాండ్

న్యూఢిల్లీ : ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)ల విషయంలో పౌర సంఘాలు, వ్యక్తులు తమ ఆందోళను వ్యక్తం చేశారు. మరింత ప్రజాస్వామ్య ప్రజాస్ఫూర్తి గల సంస్థలకు దారి సుగమం చేసేందుకకు ఆ రెండు సంస్థలను మూసివేయాలని డిమాండ్ చేశారు. సుస్థిరత, సమానత్వానికి ప్రాధాన్యతనిచ్చే కొత్త ప్రజాస్వామ్య, వికేంద్రీకరణ ఆర్థిక వ్యవస్థను రూపొందించాలని వారు పిలుపునిచ్చారు. దాదాపు 200 మంది తమ సంతకాలతో కూడిన ఒక ప్రకటనను విడుదల చేశారు. గత 80 ఏండ్లుగా ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌లు వలసవాద తర్కం, దోపిడీకి మూలాధారమైన అభివృద్ధి, ఆర్థికీకరణ నమూనాను ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేద దేశాల నుంచి అభివృద్ధి చెందిన దేశాలకు సంపదను నిరంతరం బదిలీ చేయటంలో ఈ సంస్థలు దోహదపడ్డాయని ఆరోపించారు. దేశాలను తీవ్ర అప్పుల ఊబిలో బంధించి.. వాటి సహజ వనరులపై సార్వభౌమాధికారాన్ని కోల్పోయేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ తీసుకొచ్చిన విధానాలను వీరు తప్పుబట్టారు. వీటి కారణంగా నీరు, విద్యుత్, విద్య, వైద్యం, రవాణాతో సహా అవసరమైన ప్రజావసర సేవల ప్రయివేటీకరణకు దారి తీసిందని పౌర సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు. వీటి స్థానంలో తగిన ప్రాధాన్యత కలిగి ఉండే కొత్త సంస్థల ఏర్పాటు అవసరమని పిలుపునిచ్చారు. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ 80వ వార్షికోత్సవం సందర్భంగా భారత పౌర సమాజం కొత్త ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థకు పిలుపునిచ్చింది.

కాంగ్రెస్ అభ్యర్థుల రెండో జాబితా విడుదల

- మహారాష్ట్ర ఎన్నికల్లో 23 మంది అభ్యర్థులకు చోటు

ముంబయి : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ పార్టీ శనివారం విడుదల చేసింది. ఈ జాబితాలో 23 మంది అభ్యర్థులకు చోటు లభించింది. అవినీతి కేసులో శిక్ష పడి, ఆ తర్వాత అనర్హతకు గురైన ఎమ్మెల్యే సునీల్ కేదార్ భార్య అనూజా ఖేదార్‌ను సావ్నర్ శాసనసభ స్థానం అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) భాగస్వామ్య పక్షాలైన శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్), కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటు కుదిరిన విషయం తెలిసిందే. దీని ప్రకారం ఈ మూడు పార్టీలు 85 స్థానాల చొప్పున పోటీ చేస్తాయి.

మళ్లీ మనకు 'నోబెల్' వెలుగులెప్పుడు?



పి.అరుణ్ కుమార్
9394749536

ఎన్నో శతాబ్దాల కిందటే ప్రపంచ విజ్ఞానానికి గణితం, ఖగోళ శాస్త్రం, ఆయుర్వేదం, రసాయన శాస్త్రాల్లో మన శాస్త్రవేత్తలు చేసిన కఆషి నేటి ఆధునిక సైన్స్‌కు పునాదిగా నిలిచాయి.ప్రస్తుతం 2024 సంవత్సరపు నోబెల్ బహుమతుల ప్రకటనల సందర్భంగా మనమంతా ఒక్కసారి మన ప్రతిభా పరిజ్ఞానపు ప్రయాణంలో నోబెల్ వెలుగుల గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం వచ్చింది. మనకు స్వాతంత్ర్యం రాకముందే బ్రిటీష్ వారి కింద బానిసత్వపు పాలన కాలంలోనే ఆసియా ఖండంలోనే సాహిత్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్, భౌతికశాస్త్రంలో సి.వి రామన్ వంటి మహానుభావులు తొలి నోబెల్ సాధించి భారతీయుల సత్తా ప్రపంచానికి తెలియజెప్పారు. నేడు జనాభాలోనే అగ్రస్థానంలో వుంటూ,ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సైతం ప్రభావితం చేస్తున్నామని గొప్పలు చెబుతున్నారు పాలకులు. కానీ, శతాబ్దాల నాగరికతను కలిగివున్న భారతదేశం నుంచి కేవలం మన పౌరసత్వంతో ఫిజిక్స్‌లో, సాహిత్యంలో 78 వసంతాల స్వాతంత్ర్య భారత్ నుంచి మనం నోబెల్ బహుమతి గెలవలేకపోయామంటే మనల్ని మనం ప్రశ్నించుకోవాల్సిన బిలియన్ డాలర్ల క్వశ్చన్.ప్రతిభకు అత్యుత్తమ కొలమానం నోబెల్ బహుమతి కానప్పటికీ, నోబెల్ కమిటీలపై ఎన్నో వివాదాస్పద వ్యాఖ్యలు వున్నప్పటికీ నోబెల్ బహుమతుల విలువను ప్రపంచం "విశ్వ విజేత స్థాయి"గానే చూస్తుందనడం మనం కాదనలేని సత్యం. గీతాంజలి వంటి అసాధారణ, అసామాన్యమైన రచనతో 1913లోనే నోబెల్ సాహిత్య బహుమతి గెలిచారు మన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్. మన జనగణమన గీతంతో పాటు బంగ్లాదేశ్ దేశపు జాతీయ గీతాన్ని ఠాగూర్ రచించారు.శాంతినికేతన్ స్థాపనతో నేటి ఆధునిక భారతీయ విద్యా విధానంలో కూడా వారి ఆలోచనలు మనకు మార్గదర్శనం చేస్తున్నాయి.ఆల్బర్ట్ ఐన్ స్టీన్, మహాత్మా గాంధీజీ వంటి విఖ్యాత ప్రముఖులతో సైతం ఎన్నో ఆధ్యాత్మిక, తాత్విక, పర్యావరణ,శాస్త్రీయ విశ్లేషణలను పంచుకున్నారు.వివేకానంద రచనల నుంచి ఠాగూర్ ప్రేరణ పొందారు.

"నా మతం సైన్స్.నేను దాన్నే ఆరాధిస్తాను.నిత్య సాధకులైన వారే నా వారసులు"అంటూ కేవలం 200 పరికరాల సాయంతో రామన్ ఎఫెక్ట్‌ను కనుగొని 1930లో మనకు ఫిజిక్స్ విభాగంలో నోబెల్ అందించారు.నోబెల్ బహుమతి తీసుకునే సందర్భంగా మన దేశపు జెండా లేనందుకు కన్నీటి పర్యంతమవుతూ, నిజాయితీతో కూడిన భావోద్వేగాల తన దేశభక్తిని ప్రదర్శించి నిజమైన భారతరత్నంగా భవిష్యత్తు తరాలకు ఆదర్శమయ్యారు. 1943లో తానే సొంతంగా బెంగళూరులో రామన్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ స్థాపించి మన దేశంలోనే విక్రమ్ సారాభాయ్, హోమీ జహంగీర్ బాబా, అబ్దుల్ కలాం వంటి మహామహులకు దిక్సూచిగా నిలిచారు.నేటి ఆధునిక ప్రపంచం సైతం ఇంకా "రామన్ ఎఫెక్ట్‌కు ఎఫెక్ట్ అవుతూనే వుంటూ ఎన్నో ప్రకృతి రహస్యాలను ఛేదిస్తుంది.సి.వి రామన్ బంధువు అయిన సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్ విఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త.భారతీయ-అమెరికన్‌గా నక్షత్రాల పరిణామంపై పరిశోధనలు చేసి చంద్రశేఖర్ లిమిట్ తో ఖ్యాతి గడించారు.బ్లాక్‌హోల్స్‌పై వీరి పరిశోధనల విషయాలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.వీరి కృషికి గుర్తింపుగా 1983లో విలియం ఎ.ఫౌలర్ తో కలిసి భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నారు.వీరిలాగే మదర్ థెరిస్సా, హరగోవింద్ ఖొరానా, అమర్త్యసేన్, వెంకట్రామన్ రామకృష్ణన్ వంటి వారు మన దేశ మూలాలు కలిగిన నోబెల్ విజేతలు. 2014లో మలాలా యూసఫ్ జాయ్‌తో కలిసి ప్రఖ్యాత భారతీయ బాలల హక్కుల ఉద్యమకారుడు కైలాస్ సత్యార్థి మన దేశ పౌరసత్వంతో నోబెల్ శాంతి బహుమతి గెలిచారు.గాంధీజీ నుంచి ప్రేరణ పొందిన వీరు "బచ్ పన్ బచావో ఆందోళన్" వంటి ఎన్నో కార్యక్రమాలతో బాలకార్మిక వ్యవస్థ పై,విద్యా వ్యవస్థపై ఎన్నో ఉద్యమాలు చేశారు.లక్షల మంది పిల్లల జీవితాలను మార్చారు.కొన్ని సందర్భాల్లో ఎన్నో విమర్శలు, భౌతిక దాడులు ఎదుర్కొన్నప్పటికీ "నువ్వు కాకపోతే ఇంకెవరు? ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ? అంటూ సమాజంలో మార్పు రావాలని అలుపెరగని ప్రయాణం చేస్తున్నారు.



గాంధీజీ, అరబిందో, మేఘనాథ్ సాహా,హోమీ జహంగీర్ బాబా, సత్యేంద్రనాథ్ బోస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మన దేశ ప్రముఖులు ఎన్నోసార్లు నోబెల్ బహుమతికి నామినేట్ అయినప్పటికీ ఆనాటి రాజకీయ, సామాజిక కారణాల చేత అవార్డులకు ఎంపిక కాలేదు.గాంధీజీని ఆదర్శంగా తీసుకొని ప్రపంచ వ్యాప్తంగా అహింసా మార్గంలో పోరాటం చేసిన ఎంతోమంది నోబెల్ శాంతి బహుమతికి ఎంపికయ్యారు.ఒబామా, మార్టిన్ లూథర్ కింగ్, దలైలామా, ఆంగ్‌సాన్ సూకీ వంటి నోబెల్ విజేతలకు గాంధీజీ నే రియల్ హీరో.చరిత్రను పరిశీలిస్తే 1948లో గాంధీజీ హత్యకు గురికాకుంటే ఆ ఏడాది గాంధీజీకి నోబెల్ దక్కేదేమో! గాంధీజీ నోబెల్ వివాదంపై 2006లో నోబెల్ కమిటీ "మన 106 సంవత్సరాల చరిత్రలో అతి పెద్ద లోపం" అంటూ స్పందించింది.

గాంధీజీ, అరబిందో, మేఘనాథ్ సాహా,హోమీ జహంగీర్ బాబా, సత్యేంద్రనాథ్ బోస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మన దేశ ప్రముఖులు ఎన్నోసార్లు నోబెల్ బహుమతికి నామినేట్ అయినప్పటికీ ఆనాటి రాజకీయ, సామాజిక కారణాల చేత అవార్డులకు ఎంపిక కాలేదు.గాంధీజీని ఆదర్శంగా తీసుకొని ప్రపంచ వ్యాప్తంగా అహింసా మార్గంలో పోరాటం చేసిన ఎంతోమంది నోబెల్ శాంతి బహుమతికి ఎంపికయ్యారు.ఒబామా, మార్టిన్ లూథర్ కింగ్, దలైలామా, ఆంగ్‌సాన్ సూకీ వంటి నోబెల్ విజేతలకు గాంధీజీ నే రియల్ హీరో.చరిత్రను పరిశీలిస్తే 1948లో గాంధీజీ హత్యకు గురికాకుంటే ఆ ఏడాది గాంధీజీకి నోబెల్ దక్కేదేమో! గాంధీజీ నోబెల్ వివాదంపై 2006లో నోబెల్ కమిటీ "మన 106 సంవత్సరాల చరిత్రలో అతి పెద్ద లోపం" అంటూ స్పందించింది.

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య భారతంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన పరిశోధనలు, ఫలితాలు ప్రపంచ స్థాయిలో లేకపోవడమే నోబెల్‌లో నేటి మన ప్రదర్శనకు ప్రధాన కారణం.అంతరిక్ష పరిశోధనల్లో మంగళయాన్, చంద్రయాన్ వంటి అద్భుత ప్రయోగాలతో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన మాట వాస్తవం.కానీ ఇంకా మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి కృషి చేయాలి.విశ్వవిద్యాలయాల్లోని ఉన్నత విద్యలో, పరిశోధనల్లో రాజకీయ జోక్యం వుండకూడదు.బడ్జెట్ పెంచాలి, యువతరాన్ని పరిశోధనల వైపు ప్రోత్సహించాలి.ఫెలో షిప్స్ అమౌంట్ పెంచాలి. నేటితరపు చదువులు మార్కులు,ఉద్యోగం,సంపాదన చుట్టే తిరుగుతున్నాయి.ఆ దృక్పథాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు మార్చుకొని, శాస్త్రవేత్తలకు సరైన గుర్తింపు మనదేశంలో ఇవ్వాలి.విదేశాలకు వెళ్లే శాస్త్రవేత్తల వలసలను ఆపాలి.ఉన్నత విద్యావంతులు రాజకీయాల్లోకి వచ్చి శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి నూతన చట్టాలతో ముందుకు సాగాలి..పాఠశాల స్థాయి విద్య నుంచే గొప్ప గొప్ప శాస్త్రవేత్తల జీవితాల గురించి,సమాజం నుంచి వాళ్లెదుర్కొంటున్న సమస్యల గురించి,గెలుపోటములకు సంబంధం లేని వారి ప్రయత్నాల పరంపర గురించి విద్యార్థులకు స్ఫూర్తివంతమైన విధానాలతో తెలియజెప్పాలి.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మనం అగ్రగామిగా వుండాల్సిన అవసరం కనిపిస్తోందని, యువత పెద్ద పెద్ద కలలుగనమని యావత్ భారతాన్ని ప్రభావితం చేసిన అబ్దుల్ కలాం జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్ళాలి.మన తరగతి గదుల్లో శ్రీనివాస రామానుజన్ వంటి అసాధారణ భారతరత్నాలు ఉదయించాలి.త్వరలోనే రవీంద్రనాథ్ ఠాగూర్, సివిరామన్ వంటి మహానుభావుల స్ఫూర్తితో మళ్లీ మనదేశం ప్రపంచానికి నోబెల్ వెలుగులతో అనంత విశ్వందాకా అన్వేషణ కొనసాగాలి. .జగదీశ్ చంద్రబోస్,సలీం అలీ,సి.యన్.ఆర్ రావు, కల్పనా చావ్లా, బిమ్లా బూటి వంటి మన శాస్త్రవేత్తలను నేటి తరాలకు గొప్ప హీరోలుగా పరిచయం చేస్తూ గౌరవించాలి. నవతరం వినూత్న ఆవిష్కరణలతో విదేశీ గడ్డలపై మన జాతీయ పతాకాన్ని ఎగిరేలా మన ప్రయాణం,మన ప్రయత్నం కొనసాగిద్దాం.

ఒకే దేశం-ఒకే ఎన్నిక, ఒకే అభివృద్ధి అని చెబుతున్నప్పటికీ వైవిధ్యమైన భారత్‌లో ఇది సాధ్యం కాదు. ఎన్నికల ఖర్చు తగ్గడం, సమర్థత పెరగడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని చేస్తున్న కేంద్రం చేస్తున్న వాదన తప్పు. ఎందుకంటే ఎవరి రాష్ట్రాల వనరులు, ఆర్థిక భారాలు, ఖర్చులు, లోటు, మిగులు ఇప్పుడు భరిస్తున్నదే కదా. కేంద్రం చేస్తున్న సాయం ఏమీ లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్దపీట వేస్తూ, మిగతా రాష్ట్రాలను పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఒకే దేశం-ఒకే ఎన్నిక : ప్రజాస్వామ్య స్ఫూర్తికి సవాల్!



సృజన దుర్గే

భారత ప్రజాస్వామ్యంలో ఒక దేశం-ఒకే ఎన్నిక అనే సిద్ధాంతం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఒకే సమయంలో సార్వత్రిక ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ, స్థానిక ఎన్నికలను నిర్వహించడం అంత సులభమేమీ కాదు. కేంద్ర పాలకులు చెప్పే మాటలు, భారత లౌకిక విధానానికి పూర్తి భిన్నం. వాళ్ల చెప్పే ఖర్చుల తగ్గింపు కన్నా ఎక్కువ సమస్యలు నెలకొనే అవకాశాలున్నాయి. ఇది వైవిధ్యంతో కూడిన ప్రజాస్వామ్యస్ఫూర్తికి ఒక సవాల్‌గా మారనుంది? భారతదేశం అనేక భాషలు, సంస్కృతులు, ప్రాంతాల సమాహారంతో కూడిన దేశం. వివిధ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేక రాజకీయ, సామాజిక సమస్యలున్నాయి. ఇవన్నీ ఆయా రాష్ట్రాల కోణంలోనే పరిశీలన చేయాల్సి ఉంటుంది. జమిలితో ప్రాంతీయ పార్టీలు, రాష్ట్ర స్థాయి సమస్యలను ముందుకు తెచ్చే అవకాశం క్షీణించవచ్చనేది విమర్శకుల భావన. దేశంలో 1952, 1957, 1962 , 1967 వరకు సార్వత్రిక ఎన్నికలు , రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకే సమయంలో నిర్వహించబడ్డాయి. కానీ, అప్పటి నుండి ప్రాంతీయ రాజకీయాల ప్రాముఖ్యత పెరిగింది. 1967 తర్వాత, వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాల రద్దు లేదా ఎమర్జెన్సీ వంటి పరిస్థితుల కారణంగా రాష్ట్రాల ఎన్నికలు వేరుగా నిర్వహించబడ్డాయి. మనది, భిన్నత్వంలో ఏకత్వం అని చెప్పబడే దేశం 'జమిలి'తో ఏకపక్షంగా రాజకీయాలు సాగే ప్రమాదాలు కనిపిస్తున్నాయి. అందువల్ల జమిలి ఎన్నిక అనేది మన రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు పూర్తి విరుద్ధం.

దేశంలో ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఈ ప్రాంతాల సమ స్యలు వేరే రాష్ట్రాల సమస్యలతో పోల్చలేము.వీటిని ఆయా రాష్ట్రాల పరిధిలోనే పరిష్కరించుకోవాలి. కేంద్రం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక వనరులను రాబట్టగలగాలి. అయితే ఇప్పుడున్న కేంద్రంలోని ఎన్డీయే రాష్ట్రాల హక్కుల్ని పూర్తిగా లాగేసుకుంది. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని ఇవ్వాల్సిన నిధుల్లోనూ కోతలు విధిస్తోంది. అందుకే జమిలి లాంటి విధానాలు రాష్ట్రాలకు మరింత నష్టాలు చేకూరుస్తాయనే భావన కూడా నిపుణులు వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఉంది. ఒకే సమయంలో భారీ సంఖ్యలో ఎన్నికలను నిర్వహించడం ఎంతవరకు సాధ్యమవుతుందనేది కూడా అనుమానమే.

ఒకే సమయంలో సుమారు మూడువేల నియోజకవర్గాలు ఎన్నికలలో పాల్గొంటే, ఎన్నికల సంఘంతో పాటు ప్రజలు సమస్యల్ని ఎదుర్కొనే అవకాశముంది. ఒకే ఎన్నికల సమయంలో పోలింగ్ నిర్వహణ, ఇవిఎంలు సరిపడా లభ్యం, సురక్షిత చర్యలు వంటి సవాళ్ల గురించి కూడా అనేక చర్చలు నడుస్తున్నాయి. ఇది సాధ్యం కాదేమోననే భావనే ఎక్కువగా ఉంది. అంతకన్నా మతసామరస్యత, లౌకికవాదం అన్నిటికంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రాధాన్యత పెరుగుతున్నది. జమిలిని తీసుకొస్తే సమాఖ్య వ్యవస్థ పెద్ద పరిణామాలను ఎదుర్కొనే అవకాశముంది. ఇది కేంద్రం, రాష్ట్రాల మధ్య అధికారాల సమతౌల్యానికి నష్టం జరగచ్చు. అందరికీ



ఒకే చట్టం, ఒకే విధానం అనేవి రాష్ట్రాల ఆత్మాభిమానాన్ని దెబ్బతీయవచ్చు.


ప్రజల విశ్లేషణ, సర్వేల ప్రకారం, 2019లో భారతదేశంలో సుమారు 90 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు, వీరిలో సుమారు 67శాతం మంది మాత్రమే పోలింగ్‌లో పాల్గొన్నారు. ప్రాంతీయ ఎన్నికల ప్రాధాన్యత ఉన్నప్పుడు ఈ భాగస్వామ్యం మరింత వివిధతను ప్రతిబింబిస్తుంది. ఒకే ఎన్నిక ఉంటే, ప్రజల ఆకర్షణ ప్రధాన నాయకత్వంపై మిగిలి, ప్రాంతీయ సమస్యలు దూరమయ్యే ప్రమాదముంది.

అంతిమంగా, జమిలి ఎన్నికలు అనేది వివిధ అభిప్రాయాల మధ్య ఒక సవాల్‌గా ఉందనే చెప్పాలి. ఒకే దేశం-ఒకే ఎన్నిక, ఒకే అభివృద్ధి అని చెబుతున్నప్పటికీ వైవిధ్యమైన భారత్‌లో ఇది సాధ్యం కాదు. ఎన్నికల ఖర్చు తగ్గడం, సమర్థత పెరగడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని చేస్తున్న కేంద్రం చేస్తున్న వాదన తప్పు. ఎందుకంటే ఎవరి రాష్ట్రాల వనరులు, ఆర్థిక భారాలు, ఖర్చులు, లోటు, మిగులు ఇప్పుడు భరిస్తున్నదే కదా. కేంద్రం చేస్తున్న సాయం ఏమీ లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్దపీట వేస్తూ, మిగతా రాష్ట్రాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. అందుకే భారత్ భిన్నమతాలు, విభిన్న భాషలు, భిన్న సంస్కృతుల కలయిక.లౌకికతత్వంతో కూడిన దేశం. జమిలి ఎన్నికలు మన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం!

బిజినెస్

క్రిప్టో కరెన్సీలతో ముప్పు

- ఆర్థిక వ్యవస్థలకు ప్రమాదం
- ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత వెల్లడి



న్యూఢిల్లీ : క్రిప్టో కరెన్సీలతో ఆర్థిక వ్యవస్థల స్థిరత్వానికి భారీ ముప్పు పొంచి ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ మరోమారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డిజిటల్ కరెన్సీలతో సెంట్రల్ బ్యాంక్ నగదు చలామణిపై నియంత్రణ కోల్పోయే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. పీటర్సన్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ అనే థింక్ ట్యాంక్ కార్యక్రమంలో గవర్నర్ శక్తికాంత మాట్లాడుతూ.. 'ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యం ప్రదర్శించే క్రిప్టో కరెన్సీలను అనుమతించవద్దు. క్రిప్టో కరెన్సీలతో ఆర్థిక సుస్థిరతకు ముప్పు. ద్రవ్య లభ్యత ప్రమాదం పొంచి ఉంటుంది. బ్యాంకింగ్ వ్యవస్థ కూడా ముప్పులో పడుతుంది. ఆర్థిక వ్యవస్థలో నగదు చెలామణిపై ఆర్‌బిఐ నియంత్రణ కోల్పోతుంది." అని శక్తికాంత అన్నారు. క్రిప్టోకరెన్సీల వల్ల కలిగే నష్టాల గురించి ప్రభుత్వాలు కూడా తెలుసుకుంటున్నాయని శక్తికాంత పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థపైన క్రిప్టోల ఆధిపత్యం ఉండకూడదన్నారు. ఈ కరెన్సీ వల్ల కలిగే నష్టాలను గురించి తెలుసుకోవాలన్నారు. ఈ సమస్య మీద అందరికి అవగాహన ఉండాలన్నారు. క్రిప్టోకరెన్సీల గురించి భారత దేశమే తొలి సారి ప్రశ్నించిందన్నారు.

"భారత్‌లో జరిగిన జీ20 సమావేశంలో క్రిప్టో అంశం మీద అవగాహన పెంపొందించడానికి ఒక ఒప్పందం జరిగింది. అప్పట్లో దీనిపైన తీవ్రమైన ఆందోళనలను వ్యక్తం చేసిన మొదటి సెంట్రల్ బ్యాంక్ ఆర్‌బీఐనే. ఈ విషయంలో ఇప్పటికే కొంత పురోగతి సాధించాము. దీనిపై ఇంకా పనిచేయాల్సి ఉంది. క్రిప్టోల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది." అని అన్నారు. క్రిప్టోతో కలిగే భారీ నష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యపై అంతర్జాతీయంగా అవగాహన పెరగాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లకు ఇది ప్రధాన ఆందోళనగా మారిందన్నారు.

బంగారం అమ్మకాలు తగ్గొచ్చు..

- అధిక ధరల ఎఫెక్ట్



న్యూఢిల్లీ : బంగారం ధరలు ఆకాశాన్ని అంటడంతో ఈ ఏడాది దీపావళి పండగ సీజన్‌లో అమ్మకాలు పడిపోవచ్చని బులియన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతేడాది ఇదే సమయంతో పోల్చితే 15-20 శాతం వరకు విక్రయాలు, డిమాండ్ క్షీణించవచ్చని ఆభరణాల వర్తకులు ఆందోళనలో ఉన్నారు. ప్రస్తుతం 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం రూ.80వేల ఎగువన పలుకుతోంది. దీంతో సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొంది. సాధారణంగా దీపావళి, ధన్‌తేరాస్ సమయంలో దేశంలో అనేక మంది బంగారం కొనుగోళ్లకు శుభప్రదంగా భావిస్తారు. వినియోగదారులను ఆకర్షించడానికి అనేక ఆభరణాల విక్రయ సంస్థలు విద్యుత్ కార్లు, ఐఫోన్లు, ప్రతీ కొనుగోలుపై బంగారం నాణేలు, వెండి నాణేలు తదితర ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. అయినప్పటికీ పెద్ద డిమాండ్ లేదని తెలుస్తోంది. "బంగారం ధర నిరంతరం పెరుగుతోంది. హెచ్చు ధరలు వినియోగదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ ధరతో బంగారం డిమాండ్ 15-20 శాతం మేర క్షీణించవచ్చు." అని సెన్‌కో గోల్డ్ అండ్ డైమాండ్ ఎండీ, సీఈఓ సువంకర్ సేన్ పేర్కొన్నారు.

వారసత్వ ఆస్తి హక్కుల్లో కుమార్తెలకు అన్యాయం

- సన్‌ఫీస్ట్ సర్వేలో వెల్లడి

హైదరాబాద్ : భారత్‌లో కుమారులతో సమానంగా కుమార్తెలు వారసత్వ ఆస్తి హక్కులో వాటాలను పొందలేకపోతున్నారని సన్‌ఫీస్ట్ సర్వేలో వెల్లడయ్యింది. కూతుళ్లు కూడా వారసత్వ ఆస్తిని పొందేందుకు సమాన హక్కులు ఉన్నప్పటికీ, వాస్తవానికి ఇది సత్య దూరంగానే ఉంటుందని వెల్లడయ్యింది. కేవలం ఏడు శాతం కుమార్తెలు మాత్రమే వీలునామా ద్వారా సమాన వారసత్వాన్ని పొందుతున్నారని తమ అధ్యయనంలో తేలిందని ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ ప్రతినిధి అలీ హారిస్షేర్ తెలిపారు. భారత్‌లో చాలా మంది కూతుళ్లు తమ వారసత్వ ఆస్తి దగ్గరకు వచ్చేసరికి తమ తల్లిదండ్రుల నుంచి అన్యాయమైన ప్రవర్తనను ఎదుర్కొంటున్నారన్నారు. 'విల్ ఆఫ్ చేంజ్' ప్రచారం ద్వారా కుమార్తెలకు సమాన వారసత్వ హక్కుల మార్పును తీసుకురావటానికితల్లులను ప్రేరేపించగలమని తాము విశ్వసిస్తున్నామన్నారు.

యెస్ బ్యాంక్ లాభాల్లో 147 శాతం వృద్ధి

ముంబయి : ప్రయివేటు రంగంలోని యెస్ బ్యాంక్ లాభాలు రెట్టింపు పైగా పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 147.8 శాతం వృద్ధితో రూ.566.59 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.228.64 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.7,980 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన క్యూ2లో 15.6 శాతం వృద్ధితో రికార్డ్ స్థాయిలో రూ.9225.45 కోట్లకు చేరింది. నికర అడ్వాన్సులు 12.4 శాతం వృద్ధితో రూ.2,35,117 కోట్లకు చేరగా.. డిపాజిట్లు 18.3 శాతం పెరిగి రూ.2,77,214 కోట్లుగా నమోద య్యాయి. నికర నిరర్థక ఆస్తులు 0.9 శాతం నుంచి 0.5 శాతానికి తగ్గాయి.

ఐసీఐసీఐ బ్యాంక్‌కు రూ.11,746 కోట్ల లాభాలు

ముంబయి : దేశంలోనే రెండో అతిపెద్ద ప్రయివేటు రంగ విత్త సంస్థ ఐసీఐసీఐ బ్యాంక్ 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 14.5 శాతం వృద్ధితో రూ.11,746 కోట్ల నికర లాభాలు ప్రకటిం చింది. వడ్డీయేతర ఆదాయం, ఫీజుల ఆదాయం, ట్రెజరీలో పెరుగుదల మెరుగైన లాభాలకు దారి తీశాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 10,261 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.34,920 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ2లో 16.8 శాతం లేదా రూ.5,616.99 కోట్లు పెరిగి రూ.40,537.38 కోట్లకు చేరింది. పెట్టుబడులపై ఆదాయం 18.38 శాతం వృద్ధితో రూ.8,311.33 కోట్లుగా నమోదయ్యింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.97 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే సమయం నాటికి 2.15 శాతం స్థూల నిరర్థక ఆస్తులు చోటు చేసుకున్నాయి. నికర ఎన్‌పీఏలు 0.43 శాతం నుంచి 0.42 శాతానికి తగ్గాయి.

పిజ్జా హట్‌తో ఐటిసి భాగస్వామ్యం

హైదరాబాద్: ఆహార పరిశ్రమలో దిగ్గజాలు, పిజ్జా హట్, ఐటీసీ కీలక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా పిజ్జా హట్ తమ మెనూలో అత్యధికంగా అమ్ముడవుతున్న సన్‌ఫీస్ట్ పానీయాలు డార్క్ ఫాంటసీ మిల్క్‌షేక్, మ్యాంగోస్మూతీని జోడించనున్నట్టు పేర్కొంది.

నాణ్యత ఆవిష్కరణలపై భాగస్వామ్య దృష్టితో, ఈ భాగస్వామ్యం అన్ని విభాగాలలో మారుతున్న వినియోగదారుల అభిరుచులకు తగినట్లుగా మెరుగైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఐటీసీ ఫుడ్స్ డైరీ అండ్ బెవరేజెస్ హెడ్ వివేక్ కూక్కల్, పిజ్జా హట్ డైరెక్టర్ రోహన్ పెవేకర్ తెలిపారు.

రోడ్ల నిర్మాణానికి అటవీ అనుమతుల ఆలస్యమేలా ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



రాష్ట్రప్రగతికి జీవనాడులైన రహదారుల నిర్మాణం అటవీ అనుమతుల్లేక ఆగిపోతే అది ప్రజల అభివద్ధికి, జీవన ప్రమాణాల పెంపునకు ఆటంకంగా మారుతుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం సచివాలయంలోని అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రోడ్ల నిర్మాణంలో అటవీ అనుమతుల విషయమై మంత్రులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించారు. అనుమతుల సాధనలో ఆలస్యంపై ఇద్దరు మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఐదేండ్లుగా ఏడు రోడ్డు ప్రాజెక్టు పనులు, నాలుగేండ్లుగా ఒక ప్రాజెక్టు, మూడేండ్లుగా 20 ప్రాజెక్టులు, గత ఏడాదిగా 31 ప్రాజెక్టులు అటవీ అనుమతులు లేక ఆగిపోయాయని గుర్తు చేశారు. ప్రజల దైనందిన జీవితాలను ప్రభావితం చేసే ఇలాంటి రహదారులు అటవీ అనుమతులు లేక ఆగిపోవడం బాధాకరమన్నారు. ఐదేండ్లుగా ఇన్ని అనుమతులు పెండింగ్‌లో ఉంటే ఇరు శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి రాష్ట్రప్రగతికి ప్రతిబంధకంగా మారడం దారుణమన్నారు. ఇక నుంచైనా మరింత కృషిచేసి అటవీ అనుమతులు సాధించాలని ఆదేశించారు. అటవీ అనుమతుల పర్యవేక్షణకు ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఎస్‌ఈ స్థాయి అధికారిని ప్రత్యేకంగా నియమిస్తామని మంత్రి కొండా సురేఖకు తెలిపారు. కేంద్రం నుంచి అనేక రోడ్లకు అనుమతులు సాధించినప్పటికీ అటవీ అనుమతులు లేక ఆగిపోవడం సరికాదన్నారు. కొత్త రోడ్ల మంజూరీ గురించి అడగడం ఇబ్బందిగా మారిందనీ, రాష్ట్రానికి మరిన్ని జాతీయ రహదారులను మంజూరీ చేయించాలంటే ముందు మంజూరైన రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ డీఎఫ్‌వోల స్థాయిలో ఉన్న 11 అటవీ అనుమతుల ఫైళ్ల ఆలస్యంపై అధికారులను ప్రశ్నించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ఫైళ్ల క్లియరెన్స్‌లో అనవసర ఆలస్యం పనికిరాదన్నారు. కేంద్రం నుంచి ఏ శాఖకు రానన్ని నిధులు ఆర్‌అండ్‌బీకి మంజూరు అవుతున్నాయంటే అది కేవలం కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృషే కారణమన్నారు. అటవీ అనుమతులను వేగంగా సాధించేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా పర్యవేక్షణాధికారులను నియమించాలని ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డోబ్రియాల్‌కు ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో రహదారుల అభివద్ధి జరుగుతుంటే అండగా నిలబడాల్సిందిపోయి, ఇలా చిన్న చిన్న సాంకేతిక కారణాలతో ఫైళ్లను జాప్యం చేయడం తగదన్నారు. అంతకు ముందు ఉప్పల్ ఎలివేటేడ్ కారిడార్‌పై జరిగిన సమీక్షలో డిసెంబర్ చివరికల్లా ఒక స్లాబ్‌ను పూర్తి చేయాలని ఆర్‌ఓ కృష్ణప్రసాద్, ఎస్‌ఈ ధర్మారెడ్డికి సూచించారు. వర్కింగ్ ఏజెన్సీ గాయత్రి సంస్థ యాజమాన్యం కూడా మంత్రి ఆదేశాలను పాటిస్తామని తెలిపింది. ఈ సమీక్షలో ఆర్‌అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, అటవీశాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, ఆర్‌అండ్‌బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, ప్రకృతి విపత్తుల నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి రెవెన్యూ హరీష్, పీసీసీఎఫ్ డోబ్రియాల్, ఈఎన్సీ, సీఈలతో పాటు ఇతర అటవీ, ఆర్‌అండ్‌బీ, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పాల్గొన్నారు.

'నా బిడ్డలకు అన్యాయం చేస్తున్నారు..: షర్మిల

అమరావతి :2019 ఎన్నికల్లో నా శక్తికి మించి పని చేశా. 3,200 కిలో మీటర్ల పాదయాత్ర, ఓదార్పు యాత్ర, బైబై బాబు అంటూ ప్రచారం చేశా. మీకు ఇన్ని చేస్తే ... ఇప్పుడు నా బిడ్డలకు అన్యాయం చేస్తున్నారు' అని పిసిసి అధ్యక్షురాలు షర్మిల అన్నారు. విజయవాడలోని గాంధీభవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు ఆమెకు మధ్య కొద్ది రోజులుగా ఆస్తుల వివాదం సాగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన చిన్నాన వై.వి సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ' నా బిడ్డలు కూడా మీ కళ్ల ముందే పెరిగారు. వారికి అన్యాయం చేయాలని మీకు ఎలా అనిపించింది' అని అన్నారు. 'అన్ని విషయాలు తెలిసి కూడా బాబాయి ఎందుకిలా మాట్లాడుతున్నారు? అని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ రోజు సుబ్బారెడ్డి, రేపు విజయసాయి వీళ్లంతా జగన్ చేతిలోనే మనుషులేనన్నారు. వాళ్ల దగ్గర ఇంకా నిజాయితీ ఉంటుదని భావించానని, ఆ భావన సరైంది కాదని తెలిసిందని, ఈ విషయం విజయమ్మకూ అర్థం కావాలన్నారు. జగన్ పాలనలో సుబ్బారెడ్డి పదవులు పొందారని, ఆ పదువులను అడ్డుపెట్టుకుని ఆయన, ఆయన కుమారుడు ఆర్థికంగా లాభపడ్డారని చెప్పారు. భారతి, సాక్షి సంస్థల్లో నలుగురు బిడ్డలకు సమాన వాటాలు ఉండాలని వైఎస్ఆర్ ఆకాంక్షించారని, ఇది నిజమన్నారు. ఈ విషయాన్ని నా బిడ్డల మీద ప్రమాణం చేసి చెబుతానని, ఇది వాస్తవం కాదని, జగన్, సుబ్బారెడ్డిలు వారి బిడ్డలపై ప్రమాణం చేయాలని కోరారు. తన నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డికి చెడ్డ పేరు తేవడం తనకు ఇష్టం లేదని, అందుకే ఐదేళ్లుగా ఎంఒయూ తర దగ్గర ఉన్నా బయట పెట్టలేదన్నారు. తనకు లాభం జరుగుతుందంటే తల్లిని కూడా జగన్ కోర్టుకీడుస్తారని చెప్పారు. గతంలో తన బెయిలు కోసం వైఎస్ఆర్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్పించింది జగనే అని చెప్పారు.

మాజీమంత్రి సోదరుడికి 15 రోజుల రిమాండ్

నవతెలంగాణ- అచ్చంపేట



జుహబూభ్‌ుగూ జ్లా కేంద్రర్లో ప్రభుత్వ భూమిక్కు తప్పుడు కాగితాలు సృష్టించి ప్లాట్లుగా విక్రయించారని ఆరోపణలు వీదుర్కొంటున్న జురాజీ జుంత్రి ప్రఉనాణుగడ్ ఖళదురుడు ప్రఉకాంత్‌గడ్‌కు కోర్టు రిజుాండ్ విధించింది. దీఃలీఃసులు ఆజేున్ని శ్రనాం చీచ్చుంపేట్ప్రైవ్వేట్ జుుందు పజుాఅ పరిచారు.ప్రైవ్వేట్ 15 రోజుల రిజుాండ్ విధించారు. దాంతో జుహబూభ్‌ుగూ జైలుకు తరలించారు.

అవమానం భరించలేక విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-చేర్యాల



(ఫైల్)

అవమానం భరించలేక ఓ విద్యార్థి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని శభాష్‌గూడెం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల పట్టణ కేంద్రంలోని వికాస్ గ్రామర్ హైస్కూల్‌లో గాడిపల్లి మనోజ్ 8వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం పరీక్ష సందర్భంగా సెల్‌ఫోన్‌లో చూస్తూ రాస్తున్నాడని గమనించి మనోజ్‌పై ప్రిన్సిపాల్ చేయిచేసుకున్నారు. దాంతోపాటు తండ్రిని స్కూల్‌కి పిలిపించారు. అదే విషయంపై తండ్రి కూడా తోటి విద్యార్థుల ముందే మందలించడంతో అవమానంగా భావించాడు. అనంతరం పాఠశాల నుంచి తన స్వగ్రామం శభాష్ గూడెం వచ్చి చెట్టుకు ఉరేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి.. మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.